

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA

TELUGU DAILY

నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :8341110143 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 190 | ఎడిటర్ : బి. వెంకటేశం | సోమవారం, అక్టోబర్, 14 , 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా కన్నుమూత



**హైదరాబాద్,అక్టోబర్ 13:**
ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా మృతిచెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఇటీవల హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చేరగా.. చికిత్స పొందుతూ శనివారం రాత్రి తుదిశ్వాస విడిచారు. మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలతో ఆయనను 2014లో పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. పదేళ్లపాటు నాగ్‌పూర్ జైలులోనే ఉన్న ఆయన ఈ ఏడాది మార్చిలో విడుదలయ్యారు. సాయిబాబాకు సెప్టెంబర్ 28వ తేదీన గాల్‌బ్లాడర్ ఆపరేషన్ జరుగగా.. ఈ ఆపరేషన్‌లో ఆయన గాల్‌బ్లాడర్ తొలగించి స్టంట్ వేసిన చోట చీము పట్టింది. దీంతో తీవ్రమైన పొత్తికడుపు నొప్పి, హైఫీవర్‌తో బాధపడ్డారు. డాక్టర్లు చీము తొలగించినప్పటికీ ఆయన తీవ్ర నొప్పితో బాధపడుతున్నారని వైద్యులు తెలిపారు. ఇక శనివారం ఆయన పరిస్థితి మరింత క్షీణించిందని, అంతర్గత రక్తస్రావంతోపాటు పొత్తికడుపులో వాపుతో ఆయన బాధపడ్డారని, బీపీ పడిపోయిందని డాక్టర్లు ఎంత ప్రయత్నించినా సాయిబాబా కోలుకోలేకపోయారని సమాచారం. మానవహక్కుల ఉద్యమకారుడు, రచయిత, విద్యావేత్తగా సాయిబాబా గుర్తింపు పొందారు. మావోయిస్టులతో సంబంధాలున్నాయన్న కేసులో అరెస్టయ్యి నాగ్‌పూర్ జైల్లో జీవితఖైదు అనుభవించిన విషయం తెలిసిందే.

## తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన

# అలయ్ బలయ్

### నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో అలయ్ బలయ్

### రాజకీయాలకు సంబంధం లేకుండా నిర్వహిస్తున్నారని సీఎం ప్రశంస



**హైదరాబాద్,అక్టోబర్ 13:**
ఒకప్పటి తెలంగాణ నేత, ప్రస్తుత హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి ఆధ్వర్యంలో అలయ్ బలయ్ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. కొడంగల్ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా ఈ కార్యక్రమానికి హాజరు కాగా.. ఆయనను సాంస్కృతిక బృందాలతో ఆహ్వానం పలికారు. బండారు దత్తాత్రేయ స్వయంగా ఆయనను సన్మానించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి అలయ్ బలయ్ కార్యక్రమం గురించి ప్రసంగించారు. ప్రత్యేక తెలంగాణ సాధన ఉద్యమంలో అలయ్ బలయ్ స్ఫూర్తినింపిందని, ఒకప్పుడు తెలంగాణలో రాజకీయ పార్టీల పరంగానే కార్యక్రమాలుండేవని, కానీ బండారు దత్తాత్రేయ ఆధ్వర్యంలో పార్టీలకతీతంగా అన్ని పార్టీలను ఒకే గొడుగుపైకి తీసుకొచ్చిన గొప్ప కార్యక్రమం అలయ్ బలయ్ అని అన్నారు. "ఆర్ఎస్ఎస్ నుంచి ఆర్ఎస్‌యూ, కాంగ్రెస్ నుంచి కమ్యూనిస్టుల వరకు అందరూ ఒక్కటై తెలంగాణ కోసం గళం వినిపించారు. అలయ్ బలయ్ అంటే బండారు దత్తాత్రేయ గుర్తుకువస్తారు. తెలంగాణ సంప్రదాయాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత. 19 ఏళ్లుగా దత్తాత్రేయ అలయ్ బలయ్ నిర్వహిస్తూ తెలంగాణ కళలను భావితరాలకు అందిస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో పొలిటికల్ జేఏసీ ఏర్పాటుకు అలయ్ బలయ్ స్ఫూర్తినిచ్చింది. జెండలను పక్కన పెట్టి తెలంగాణ కోసం అందరూ ఒక్కటయ్యేలా చేసింది." అని గుర్తు చేశారు. అలయ్ బలయ్ కార్యక్రమాన్ని బండారు దత్తాత్రేయ నుంచి ఆయన కుమార్తె బండారు విజయలక్ష్మి వారసత్వంగా తీసుకోవడం గొప్ప విషయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి సంప్రదాయం తప్ప, రాజకీయాలతో సంబంధం లేదని కొనియాడారు. దీన్ని నిలబెట్టుకోవాలన్సిన అవసరం ఉందన్నారు. కుల, మత, పార్టీలకతీతంగా అందరం ఈ కార్యక్రమంలో ప్రతి ఏటా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. సమైక్యత వారధుల నిర్మాణం ప్రతిఒక్కరి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. పండుగలకు ఆధ్యాత్మిక ప్రాధాన్యతతో పాటు సామాజిక ప్రాధాన్యత కూడా ఉందన్నారు. సమైక్యత అంటే అందరూ ఒకేమాట మీద నిలబడటమే కాదు.. ఇతరుల ఇష్టాలను సైతం గౌరవించటమని ఆయన పేర్కొన్నారు. సమాజంలో ఐక్యతా స్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి పార్టీలకతీతంగా నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. బీజేపీ ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్, రఘునందనరావు తదితరులు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, వీహెచ్, కేకేలు విచ్చేశారు. బీఆర్ఎస్ నుంచి తలసాని, శ్రీనివాసగౌడ్, స్వామి గౌడ్ వచ్చారు. ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాం, ఆర్ కృష్ణయ్యలు హాజరయ్యారు. అలాగే ఏపీ మంత్రి సత్యకుమార్ సైతం ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.







## సైలెన్స్‌కు బ్రేక్! ప్రజల్లోకి వెళ్లనున్న

# గులాబీ దళపతి?



**హైదరాబాద్,అక్టోబర్ 13:**
అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల ఓటమి తర్వాత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ రాజకీయాల్లో ప్రత్యక్షంగా యాక్టివ్‌గా లేక చాలా రోజులు అవుతోంది. రైతు రుణ మాఫీ విషయంలో గులాబీ దళపతి ప్రజల్లోకి వస్తారనే ప్రచారం జరిగింది. కానీ ఆయన మాత్రం ఇంటికే పరిమితమయ్యారు. తాజాగా మరోసారి గ్రాండ్‌గా రీ-ఎంట్రీ ఇస్తారని బీఆర్ఎస్ పార్టీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. త్వరలో ప్రజల్లోకి వస్తారని ప్రచారం సోషల్ మీడియాలో సైతం చర్చానీయాంశంగా మారింది. డిసెంబర్‌తో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో హామీలపై ప్రజల్లోకి వెళ్లే కేసీఆర్ యోచనలో ఉన్నట్లు సమాచారం. డిసెంబర్‌లో తదుపరి కార్యచరణ ప్రారంభించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ప్రజల సమస్యలు, హామీలపై ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లి ప్రభుత్వంపై పోరాడాలనే యోచనలో ఉన్న బీఆర్ఎస్ అధినేత ఉన్నట్టు తెలిసింది. ఈ క్రమంలోనే ఇన్ని రోజులు ప్రత్యక్షంగా తెలంగాణ రాజకీయాలపై యాక్టివ్‌గా లేని కేసీఆర్ సైలెన్స్‌కు బ్రేక్ ఇచ్చి ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ హామీలపై తమ వైఖరిని వెల్లడించనున్నారని సోషల్ మీడియాలో హాట్‌టాపిక్‌గా మారింది. ఇటీవల పలువురు కీలక నేతలు పార్టీ మారడంతో శ్రేణులు నిరుత్సాహంగా ఉన్నారని, దీంతో వారిలో జోష్ నింపేందుకు గులాబీ బాస్ ఎంట్రీ తప్పకుండా ఇస్తారనే చర్చ పొలిటికల్ సర్కిల్లో జరుగుతోంది.

## ఎన్‌సిపి నేత బాబా సిద్దిఖీ హత్య



**ముంబై,అక్టోబర్ 13:**
ఎన్సీపీ (అజిత్ పవార్ వర్గం) సీనియర్ నేత బాబా సిద్ధిఖీ (66)తుశనివారం సాయంత్రం ముంబై లోని బాంద్రాలో తన కుమారుడి కార్యాలయంలో ఉండగా తుపాకీ కాల్పులకు గురయ్యారు. ఆయన కుమారుడు కూడా రాజకీయాల్లో ఉన్నారు. వెంటనే సిద్ధిఖీని లీలావతి ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ అక్కడ మృతి చెందారు. ఈ హత్యకు సంబంధించి ఇద్దరిని పోలీస్‌లు అరెస్ట్ చేశారు. మాజీ మంత్రి అయిన సిద్ధిఖీ మహారాష్ట్ర రాజకీయాల్లో సీనియర్ నాయకుడుగా ఉంటున్నారు.

## 16న జమ్మూకశ్మీర్‌సీఎంగా ఒమర్ అబ్దుల్లా

# ప్రమాణ స్వీకారం..!

**శ్రీనగర్, అక్టోబర్ 13:**
జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రిగా నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా ప్రమాణ స్వీకారం చేసేందుకు ముహూర్తం ఖరారు అయినట్లు సమాచారం. అక్టోబర్ 16వ తేదీన ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా బాధ్యతలు చేపట్టనున్నారని సమాచారం. అయితే శుక్రవారం సీఎం అభ్యర్థి ఒమర్ అబ్దుల్లా విలేకర్లతో మాట్లాడుతూ.. గత ఆరేళ్లుగా రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన అమల్లో ఉందని గుర్తు చేశారు. దీనికి ముగింపు పలికేందుకు కేబినెట్ నోట్ తయారు చేయాల్సి ఉందన్నారు. ఈ నోట్‌ను రాష్ట్రపతి భవన్‌తోపాటు కేంద్ర హెూం మంత్రిత్వ శాఖకు సైతం పంపిస్తామన్నారు. అందుకు సంబంధించిన ప్రక్రియా సోమవారం పూర్తవుతుందని తెలిపారు. అనంతరం సీఎంగా బాధ్యతలు చేపట్టేందుకు చర్యలు చేపడతామన్నారు. అన్ని సవ్యంగా జరిగితే బుధవారం అంటే అక్టోబర్ 16వ తేదీన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతానని ఆయన తెలిపారు. మొత్తం 90 అసెంబ్లీ స్థానాలున్న జమ్మూ కశ్మీర్ అసెంబ్లీకి ఇటీవల మూడు విడతలుగా ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల ఫలితాలు అక్టోబర్ 8వ తేదీన వెలువడ్డాయి. ఈ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ కూటమిలో ఆ రాష్ట్ర ఓటరు పట్టం కట్టారు. నేషనల్ కాన్ఫరెన్స్ కూటమికి 42 స్థానాలు, కాంగ్రెస్ పార్టీకి 6 గెలుచుకున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఏర్పా టుకు తమను అనుమతించాలంటూ శుక్రవారం సాయంత్రం జమ్మూ కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను సీఎం అభ్యర్థి ఒమర్ అబ్దుల్లా భేటీ వెల్లడించారు. అలాగే తమతోపాటు సీపీఐ (ఎం), ఆప్, స్వతంత్ర్య అభ్యర్థులు సైతం తమ వెంట ఉన్నారని ఎల్జీకి ఒమర్ అబ్దుల్లా వివరించారు. 2009 నుంచి 2014 వరకు ఒమర్ అబ్దుల్లా జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రిగా పని చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించారు. ఇక 2019లో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేసింది. దీంతో దాదాపు దశాబ్దం అనంతరం ఆ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి.



## బంగాళాఖాతంలో

# అల్పపీడనం!



**హైదరాబాద్,అక్టోబర్ 13:**
బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కారణంగా అల్పపీడనం ఏర్పడే ఛాన్స్ ఉందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీంతో ఆంధ్రప్రదేశ్ కు భారీ వర్ష సూచన చేసింది. రేపటి నుంచి నాలుగు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నెల 14 నుంచి 16 వరకు కోస్తాంధ్ర, రాయలసీమలో వర్షాలు కురుస్తాయని చెప్పింది. ఏలూరు, పశ్చిమగోదావరి, పల్నాడు, ప్రకాశం, సత్యసాయి జిల్లాల్లో వానలు పడతాయని అంచనా వేసింది. ఆదివారం కోస్తాలో పిడుగులతో కూడిన వర్షం పడే చాన్స్ ఉందని పేర్కొంది. తీరం వెంబడి 55 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. దీంతో అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరికలు జారీ చేశారు.

## శాసనమండలి చీఫ్ విప్ నియామకం

## రాజ్యాంగబద్ధమే- మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,అక్టోబర్ 13:**
బీఆర్ఎస్ కు చెందిన మహేందర్ రెడ్డికి చీఫ్ విప్ పదవి ఎలా ఇచ్చారంటూ మాజీ మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తిన సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న మహేందర్ రెడ్డికి చీఫ్ విప్ పదవి ఇవ్వడం రాజ్యాంగ ఉల్లంఘన కిందికి వస్తుందని మండిపడ్డారు. హరీశ్ రావు వ్యాఖ్యలకు మంత్రి శ్రీధర్ బాబు బదులిచ్చారు. శాసనమండలి చీఫ్ విప్ నియామకం రాజ్యాంగబద్ధంగానే జరిగిందని స్పష్టం చేశారు. ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించిన మీదటే శాసనమండలి చైర్మన్, అసెంబ్లీ స్పీకర్ నిర్ణయాలు తీసుకుంటారని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.
హరీశ్ రావు ప్రతి అంశాన్ని రాజకీయం చేయాలనుకుంటే కుదరదని స్పష్టం చేశారు. హరీశ్ రావు గతంలో శాసనసభా వ్యవహారా ల మంత్రిగా ఉన్నారు, కాంగ్రెస్ కు చెందిన 12 మంది ఎమ్మె ల్యేలను ఒక్కొక్కరిగా బీఆర్ఎస్ లో చేర్చుకున్నారు... అప్పుడు జరిగిన సంగతులు ఆయనకు గుర్తు లేవా? అప్పుడు రాజ్యాంగ ఉల్లంఘన జరిగినట్టు అనిపించలేదా? అని శ్రీధర్ బాబు ప్రశ్నించారు. ఇక అరెకపూడి గాంధీకి పీఏసీ చైర్మన్ పదవి ఇవ్వడాన్ని కూడా



మంత్రి శ్రీధర్ బాబు సమర్థిం చుకున్నారు. నిబంధనలను అనుసరించి, సంప్రదాయం ప్రకారమే విపక్ష సభ్యుడికి పీఏసీ చైర్మన్ పదవి ఇచ్చామని స్పష్టం చేశారు.

## రైలు పట్టాలపై మళ్లీ గ్యాస్ సిలిండర్ తప్పిన ప్రమాదం



**రూర్కీ,అక్టోబర్ 13:**
రైలు ప్రమాదాలను కల్పించే యత్నాలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా ఉత్తరాఖండ్ లోని రూర్కీ సమీపంలో రైల్వే ట్రాక్ పై ఎల్ పిజి సిలిండర్ కలకలం రేపింది. వెంటనే గూడ్స్ రైలు లోకో పైలట్ అప్రమత్తం కావడంతో ప్రమాదం తప్పింది. ఉత్తర రైల్వే సిపిఆర్వో అధికారి ప్రకారం లలాండౌర్-ధంధేరా స్టేషన్ల మధ్య ఉదయం 6.35 గంటలకు ఈ ఘటన వెలుగుచూసింది. సిలిండర్ ను దూరంగా తీసుకెళ్లి పరిశీలించినప్పుడు అది ఖాళీదని తేలింది. స్థానిక పోలీసులు, జిఆర్పీ అధికారులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ లలో ఇలాంటి ఘటనలు వెలుగు చూశాయి.

# పలువురికి ఆదర్శం సుభాష్ రెడ్డి

## - ఎలాంటి లాభాపైక్ష లేకుండా పేద ప్రజలకు సేవ చేస్తున్న వ్యక్తి

## - 12 లక్షల రూపాయల వ్యయంతో దుర్గామాత మండపము ఏర్పాటు





కామారెడ్డి జిల్లా తెలంగాణ పత్రిక ప్రతినిధి అక్టోబర్ 12. కామారెడ్డి జిల్లా బిబిపేట మండలంలోని జనగామ గ్రామానికి చెందిన ప్రముఖ పరిశ్రామిక వ్యక్త, విద్యాప్రదాత, గ్రామమంటే అభిమానం ఉన్న వ్యక్తి తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి. విగ్రహం ఇస్తే విగ్రహ దాత అని,అన్నదానం చేస్తే అన్నదాత అని బోర్డు ( ఫ్లెక్సీలు )వేసుకుంటున్న ఈ రోజుల్లో, పది రూపాయలు ఖర్చుపెట్టి 100 రెట్ల ప్రచారాన్ని పొందుతున్న వ్యక్తులు ఉన్న ఈ సమాజంలో ఆయన ఎన్ని కోట్లు ఖర్చుపెట్టిన ప్రచారానికి మాత్రం దూరంగానే ఉంటారు. నేను సంపాదిస్తున్నాను అందులో నుండి ఇతరులకు సహాయం చేస్తున్నాను ఇందులో నా గొప్ప ఏ లేదు అంటూ తన సన్నిహితులతో పేర్కొంటారని అతని మిత్రులు చెప్తుంటారు. పేదలకు కష్టం వచ్చిందంటే నేనున్నానంటూ ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందిస్తుంటారు. ఇలాంటి వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారు. ఈ రోజుల్లో ప్రతి గ్రామంలో ఒకరో ఇద్దరో కోట్ల రూపాయల సంపాదన కలిగి ఉన్న పక్కవాడికి సహాయం చేసేందుకు సైతం వెనుక ముందు ఆలోచిస్తున్న ఈ రోజుల్లో, ఇలాంటి ప్రచారం లేకుండా, దీనిని తిరిగి ఆశించకుండా తన సంపాదించిన దాంట్లో నుండి సుమారు 50 శాతం వరకు సమాజసేవకే వినియోగిస్తున్న సుభాష్ రెడ్డి పలువురికి ఆదర్శం. ఆయన ఎక్కడ తన గొప్పతనం గురించి తాను చేస్తున్న సేవల గురించి చెప్పుకొని గర్వంగా ఫీల్ అయ్యే వ్యక్తి కాదు. దుర్గామాత నవరాత్రులను ఉత్సవాలను పురస్కరించుకొని జనగామ గ్రామంలో సుమారు 12 లక్షలు వెచ్చించి అత్యంత భారీ సెట్టింగ్లతో దుర్గమాత విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దుర్గామాత మండపంలో వివిధ విగ్రహాలతో పాటు, దుర్గామాత ప్రాంగణంలో ఆంజనేయస్వామి, గరుత్మంతుడు తదితర విగ్రహాలను ఏర్పాటు చేశారు. దుర్గామాతను ఏర్పాటు చేసింది మొదలు నిమగ్నం అయ్యేవరకు ఖర్చులన్నీ అతని భరిస్తూ ఉంటారు. తాను పుట్టిన ఊరికి సేవలు చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు తిమ్మాయగారి సుభాష్ రెడ్డి.

పూజలో పాల్గొన్న సుభాష్ రెడ్డి !

జనగామ గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గ భావనీ మండపంలో సుభాష్ రెడ్డి దంపతులు శుక్రవారం ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి దుర్గామాత మండపంలో ప్రతిరోజు జరుగుతున్నట్లే జనగామ గ్రామంలో సుభాష్ రెడ్డి తన సొంత డబ్బులతో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపంలో ప్రతిరోజు ప్రత్యేకంగా పూజలు నిర్వహిస్తున్నారు. కోలాట ఆటలతో సందడి, చూసేందుకు వస్తున్న చుట్టుపక్కల గ్రామాల ప్రజలు జనగామలో దుర్గామాత సెట్టింగ్ ఒక విధంగా అయితే ఇక్కడ కోలాటాల ఆట మరో రకంగా జిల్లాలోనే ప్రత్యేకంగా నిలుస్తుంది, నలుగురిని కోలాటాలు నేర్పేందుకు శిక్షకులను హైదరాబాద్ నుండి సుభాష్ రెడ్డి తెప్పించి గ్రామ ప్రజలతోపాటు వివిధ చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చే మహిళలు యువకులకు సైతం కోలాటం నేర్పిస్తున్నారు. దీంతో జనగామకు చుట్టుపక్కల గ్రామాలైన బిబిపేట మండల కేంద్రంతో పాటు దోమకొండ, మాందాపూర్, ఫర్దిపెట్, కామారెడ్డి నుండి సైతం జనగామ గ్రామానికి దుర్గామాత సెట్టింగ్, కోలాటాల ఆటలు చూడడానికి ప్రజలు తరలివస్తున్నారు. గ్రామంలోని బతుకమ్మలు సైతం దుర్గ భవాని మాత వద్దకు వచ్చి అక్కడ నుండి నేరుగా చెరువులోకి వెళ్తాయి. గ్రామంలో ప్రతి సంవత్సరం సుభాష్ రెడ్డి తన సొంత ఖర్చులతో ఈ దుర్గ మాత సెట్టింగ్ ను ఏర్పాటు చేయడం, రవణ దహన కార్యక్రమాలు సైతం ఏర్పాటు చేసి తన దయార్థ హృదయాన్ని చాటుకుంటున్నారు. కేవలం ఆయన భక్తితోనే కాదు, పేద ప్రజలు ఆపదలో ఉన్నారంటే ఎస్సార్ ఫౌండేషన్ సభ్యులు వారి వద్దకు వెళ్లి వస్తురూపేనా, ఆర్థిక రూపేనా సహాయం అందిస్తూ వస్తున్నారు.

# ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ జి ఎన్ సాయిబాబా విప్లవ జోహార్లు




నస్పూర్, అక్టోబర్ 13 (తెలంగాణ పత్రిక): ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ జి ఎన్ సాయిబాబా మరణం శ్రామిక వర్గ ప్రజానీకానికి తీరని లోటు నేడు దేశం మహా మేధావిని కోల్పోయింది సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కమిటీ విప్లవ జోహార్లు తెలియజేస్తుంది. కామ్రేడ్ సాయిబాబా మరణం వరకు ఆదివాసీల కోసం, దళితుల కోసం,రైతుల కోసం, కార్మికుల కోసం, విద్యార్థుల కోసం, సమస్త పీడిత ప్రజలందరి కోసం, అలోచన చేసిన మానవతా వాది. నేడు జి ఎన్ సాయిబాబా సార్ లేని రోజును ఊహించలేక పోతున్నాం. తను నమ్మిన సిద్ధాంతం కోసం తన ఊపిరి ఉన్నంత వర కు పనిచేసిన గొప్ప మానవతావాది. ఎన్ని నిర్బంధాలు వచ్చినా ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా వెనుకడుగు వేయకుండా తొమ్మిది సం వత్సరాల పాటు జైలులో బంధించిన మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగిన ప్రొఫెసర్ సాయిబాబా భౌతికంగా మనకు దూరమైన ఆయన పోరాట పటిమ చిత్తశుద్ధి మన కళ్ళ ముందు ఆదర్శంగానే ఉంటాయి. కామ్రేడ్ సాయిబాబా కి విప్లవ జోహార్లు అర్పిస్తుంది. విప్లవ అభివంద నలతో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కమిటీ.

# పూలే" విగ్రహాన్ని కూల్చిన దుండగలను వెంటనే శిక్షించాలి

### -బహుజన నాయకుల విగ్రహాలపై జరుగుతున్న దాడుల గూర్చి ప్రభుత్వం వెంటనే స్పందించాలి



హనుమకొండ జిల్లా ప్రతినిధి : అక్టోబర్ 13 (తెలంగాణ పత్రిక) వరంగల్ దేశాయి పేట లోని మహాత్మ జ్యోతి రావు పూలే విగ్రహాన్ని కొంతమంది దుండగులు ధ్వంసం చేయడం జరిగింది. గతంలో కూడా ఇలాంటి దుశ్చర్యానికి పాల్పడిన దుండగులను పోలీసులు పట్టుకొని చర్యలు తీసుకుని ఉంటే, ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేది మరొకసారి బహు జనుల ఆత్మ గౌరవం అయినటువంటి జ్యోతిరావు పూలే విగ్రహ ధ్వంసాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఆ ప్రాంతాన్ని పర్యటించి నిరసన కార్యక్రమం చేపడతామని తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ తాడిశెట్టి క్రాంతి కుమార్, కొండి కృష్ణ గౌడ్, అనిశెట్టి సాయి తేజ, నలబోలా అమరేందర్, మామిడి రాకేష్, నలబోలా రవికుమార్, నలబోలా సంజయ్, నారాయణగిరి రాజు, పెద్దోజు వెంకట చారి తదితరులు తెలిపారు.

# పోచారం శ్రీనివాస్ రెడ్డి కి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు



బాన్సువాడ ఆర్ సి తెలంగాణ పత్రిక అక్టోబర్ 13:కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియో జకవర్గం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ అంతేకాకుండా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి (బరంగ్ ఏడ్గి) గ్రామ పెద్దలు,నాయకులతో మర్యాద పూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ఎస్సీ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,సీనియర్ జర్నలిస్ట్, డా. బాబు జగ్జీవన్ రాం సంఘం బాన్సువాడ డివిజన్ అధ్యక్షులు కాదేపురం గంగారాం. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు హవగిరిరావు దేశాయ్,దేవానంద్ దేశాయ్,గోండ్ల శ్రీనివాస్,హెుక్నారి కామప్ప,పసుపుల రమేష్, ఇందూరి లక్ష్మన్,మేత్రి నాగుగొండ, గోండ్ల రాజు,మొండికారి కామప్ప, బెల్కొని గంగారాం,నల్లి లక్ష్మన్, మానప్ప రమేష్,బోయి లాలయ్య హట్కరి దశరథ్,క్యాదెని లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత వద్ద గెలుచుకున్న రుద్రంగి గంగాధర్ గుప్త



బాన్సువాడ ఆర్ సి తెలంగాణ పత్రిక (అక్టోబర్ 10)కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని గ్రామంలో గల దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం అమ్మవారి యొక్క లక్కీ డ్రా విన్నర్ గా నిలిచిన రుద్రంగి గంగాధర్ దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఇందిరమ్మ కమిటీలు

# ఏజెన్సీ చట్టాలకు విరుద్ధం..

### పీసా గ్రామసభ ద్వారా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరగాలి ...

### ఏజెన్సీ చట్టాలను దిక్కరిస్తే చూస్తూ ఊరుకునేది లేదు...

### జి ఎస్ పి ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసెంట్ పూనెం ప్రతాప్ డిమాండ్



వెంకటాపురం, (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 13: ఏజెన్సీ ప్రాంతాల్లో పీసా గ్రామసభ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరగాలని గొండ్వాన సంక్షేమ పరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షులు పూనెం ప్రతాప్ డిమాండ్ చేశారు.ఆదివారం నాడు ములుగు జిల్లా ,వెంకటాపురం,మండలంలోని బెస్తగూడెం, గ్రామం,కొమరం భీం కాలనీలో జి,ఎస్,పి సంఘ సమావేశానికి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కణితి వెంకటకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ములుగు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు పూనెం ప్రతాప్ హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన ఇందిరమ్మ ఇల్లుల ఎంపిక ప్రక్రియ సరైన పద్ధతి కాదని, ఏజెన్సీ ప్రాంతంలో పూర్తి హక్కులు పిసా గ్రామ సభలకే ఉంటుందని, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కీలక పాత్ర పిసా గ్రామసభలకే ఉంటుందని ఆయన వాపోయారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలనూ, కాంగ్రెస్ ప్రభుత్వం కుడా యాదావీధిగా పాటిస్తూ, ఏ మాత్రం ఏజెన్సీ ప్రాంత చట్టాలు పట్టించుకోకుండా... ఏజెన్సీ చట్టా లకు విరుద్ధంగా పని చేయడం సరైన పద్ధతి కాదనీ ఆయన మండి పడ్డారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్లు ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్లి, ఏజెన్సీ ప్రాంతంలో ఈ జీవోలో కలిగిన మార్పులు పెసా చట్టానికి అనుగుణంగా మార్చాలనిపూనెం ప్రతాప్ డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్లు ఆదివాసి నిరుపేద కుటుంబాలకు ఇవ్వాలని అన్నారు,గత ప్రభుత్వ డబుల్ బెడ్ రూం ఇండ్ల పేరుతో పూర్తిగా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పంపిణీ చేసిందని, ఏ ఒక్క ఆదివాసి డబుల్ బెడ్ రూం7 ఇండ్లు ఇవ్వలేదని ఆరోపించారు. అదే తప్పు ఈ రాష్ట్ర ప్రభుత్వం చెయ్యకుండా పీసా గ్రామసభ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు పాయం కృష్ణ,కార్యకర్తలు తాటి లక్ష్మాయ్య.మనోజ్,రాజేష్,శ్రీను తదితరులు పాల్గొన్నారు..

## విజయదశమి పండగ ఘనంగా నిర్వహించిన

# హస్నాబాద్ గ్రామ ప్రజలు

### ముఖ్య అతిథిగా సతీష్ పటేల్ ఇంటి నుండి పూజా కార్యక్రమం



తెలంగాణ పత్రిక అక్టోబర్ 13రాయికోడ్ మండలం హస్నాబాద్ గ్రామంలో దసరకు విజయదశమి పండుగకు ఒక ప్రత్యేకత ఆచారం ప్రకారం మొదటగా గ్రామ ప్రజలు డప్పు వాయిద్యాలతో పట్లోలా తరమ్మా పటేల్ సాని ఇంటికి పోయి గుర్రం పై చావుడి వద్దనుండి భారీ భజంత్రీలతో వారి వారసుడు వారియొక్క కుమారుడు క్రీ. శె అశోక్ పటేల్ గారీ అల్లుడు తాజా మాజీ రాయికోడ్ మండలం బీజేపీ అధ్యక్షులు సతీష్ కుమార్ పటేల్ ని గ్రామ ప్రజలు ఊరేగింపుగా జమ్మి చెట్టువద్దకు వెళ్లి బ్రాహ్మణ పంతులు ప్రమోద్ కులకర్ని పూజలు నిర్వహించి మొట్టమొదటిగా సతీష్ పటేల్ గారి పూజ అనంతరం వారి చేతులతో జంబి ఆకును తెంపిన తర్వాత గ్రామ ప్రజలందరూ ఆ యొక్క చెట్టుకు పూజలు మొక్కలు మొక్కుకొని జంబియాకు తెం పుకొని ఒకరికొకరు అలైబలై తీసుకొని ఆలింగనం చేసుకొని ప్రేమ ఆప్యాయలతో అనురాగాల మధ్య కులమతాలకు అతీతంగా ఏ చిన్న సంఘటన జరగకుండా గ్రామ పెద్దలు యువకులు భారీ సంఖ్యలో పాల్గొని ఘనంగా విజయదశమి పండుగ నిర్వహించుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ హనుమంతు.మాజీ ఎంపీటీసీ విట్టల్, రాష్ట్ర ముదిరాజ్ నాయకులు యాదవ్ ముదిరాజ్, కాంగ్రెస్ యువనాయకుడు.సారాఅశోక్.గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహన్, కాంగ్రెస్ నాయకులు ఆనంద్, సారాసుభాష్, బీజేపీ రాయికోడ్ మండలం అధ్యక్షులు నగేష్ ముదిరాజ్, తాజా మాజీ ఉపసర్పంచ్ జైపాల్, బి ఆర్ యస్ రాయికోడు మండల పార్టీ ఉపాధ్యక్షులు మల్లేష్ యాదవ్, పుర్ర నర్సింలు, ముదేళ్ల విట్టల్, ముదిరాజ్ సంగం గ్రామ అధ్యక్షులు చిలపల్లి శ్రీనివాస్, శ్రీశేలం, రవి,కోడూరు అంజన్న, బోయిని సురేష్, దుర్గాభవని మాతా యూత్ సభ్యులు అబిలాష్, చింటూ, నర్సింలు. బోయిని శ్రీను.రాజీవ్ గాంధీ, నేటిగాంధీ, గ్రామ యువకులు జగదీష్ పటేల్ శివకుమార్ పటేల్ గంజి నారాయణ, సుధాకర్, నవీన్, దన్నరం శంకర్, కుమార్ మహానంద్, హరి, అరుణ్, రాహుల్,ప్రభూపం తులుశంషాయ్య పాల్గొని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు

# ఘనశ్యామ్ దాస్ నగర్ దుర్గాభవాని పూజలో పాల్గొన్న - డిసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ కేసోరామ్ సిమెంట్ కాంట్రాక్టు యూనియన్ అధ్యక్షులు -సుర సమ్మయ్య





పాలకుర్తి, అక్టోబర్ -13(తెలంగాణ పత్రిక ):-కన్నాల గ్రామ పంచాయతీ పరిధి ఘన శ్యామ్ దాస్ నగర్ లో దుర్గా దేవి నవరాత్రులు భాగంగా చివరి రోజు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య ఆహ్వానితునిగా జీడీ నగర్ తాజా మాజీ సర్పంచ్ సుర సమ్మయ్య కుటుంబ సభ్యులతో హాజరై దుర్గ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో,ఎలాంటి ఆటంకాలు జరగకుండా చల్లగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవాని దీక్ష పరులు, భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా విజయదశమి వేడుకలు



సంగారెడ్డి జిల్లా బ్యూరో అక్టోబర్. 13(తెలంగాణ దినపత్రిక )సంగారెడ్డి నియోజకవర్గంలో విజయదశమి వేడుకలు టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి నేతృత్వంలో అంగరంగ వైభవంగా జరిగాయి. సంగారెడ్డి పట్టణంలోని రామమందిరంలో జగ్గారెడ్డి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, సంగారెడ్డి ప్రజలు, జిల్లా ప్రజలు, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం భజన మండలితో కలిసి రామ మందిరం నుంచి పట్టణ వీధుల గుండా అంబేద్కర్ స్టేడియానికి బయలుదేరి, భజన పాటలు పాడుతూ ప్రజలను ఆకట్టుకున్నారు. స్వయంగా జగ్గారెడ్డి భక్తి స్ఫూర్తితో పాటలు పాడుతూ, ప్రజల ఆదరణ పొందారు. అంబేద్కర్ స్టేడియంలో జరిగిన వేడుకలు కనుల విందుగా, భక్తి భావంతో జరుపుకున్నారు , దుర్గ భవాని మాతను పూజించి శమి పూజ నిర్వహించి, జిల్లా ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ గాయకులు వందేమాతరం శ్రీనివాస్, కృష్ణ చైతన్య, సునీత ఆధ్వర్యంలో పాటలు పాడి ప్రజలను మంత్ర ముగ్ధులను చేశారు. రామాయణంలోని ఘట్టాలను ఆధారంగా చేసుకుని నాట్య ప్రదర్శనలు నిర్వహించి, ప్రజలలో ఉత్సాహం నింపారు. టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఐ ఐ సీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జయ రెడ్డిలు ప్రత్యేక అతిథులుగా నిలిచారు , మాజీ గ్రంథాలయ చైర్మన్ తోపాజీ అనంత కిషన్ , చర్యాల ఆంజనేయులు , కూన సంతోష్, బుచ్చి రాములు , కాంగ్రెస్ నాయకులు, భజన మండలి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లు చేపట్టగా, టపాసులతో రావణ దహనం చేసి విజయదశమి వేడుకలను విజయవంతంగా ముగించారు. వేలాది మంది ప్రజలు పాల్గొని వేడుకలను ఆనందంగా తిలకించారు.

# తెలంగాణ పత్రిక సంపాదకీయం

## సహ చట్టం..ఎవరికీ పట్టని చుట్టం..

సమాచార హక్కు చట్టం ప్రకారం ప్రజాశ్రేయస్సు దృష్ట్యా భారత పౌరసత్వం వున్న వారు నిర్ణీత రుసుము చెల్లించి అవసరమైన సమాచారాన్ని కోరవచ్చు. అయితే, దరఖాస్తు దారులకు సమాచారం ఇచ్చే విషయంలో చాలా మంది అధికారులు తీవ్ర నిర్లక్ష్యం కనబ రుస్తున్నారు. కొంతమంది కలెక్టర్లు తదితర జిల్లా స్థాయి అధికారులు సైతం తాము చట్టానికి అతీతులం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. దరఖాస్తులను కింది స్థాయి అధికారులకు పంపించి చేతులు దులుపు కొంటున్నారు. ఆయా సమాచారం దరఖాస్తుదారులకు అందిందా లేదా అన్న విషయాన్నీ పట్టించుకోవడం లేదు. చట్టం అమలు తీరుపై సమీక్షలూ నిర్వహించడం లేదు. అడిగిన సమాచారాన్ని సహ చట్టం సెక్షన్ 7(1) ప్రకారం 30 రోజుల వ్యవధిలో అందించాలి. ఈ నిబంధనను అవకాశంగా తీసుకొని చాలామంది అధికారులు ఒక్క రోజులో ఇవ్వగలిగే సమాచారాన్ని కూడా 29 రోజుల తరవాత ఇచ్చేందుకు యత్నిస్తున్నారు. అది దరఖాస్తుదా రుడికి అందేప్పటికి నిర్ణీత గడువూ దాటిపోతోంది. మరో వైపు, అసంపూర్ణ సమాచారాన్ని ఇవ్వడం, అప్పిలేట్ అథారిటీ చిరునామా ఇవ్వకపోవడం, అప్పీలుకు వ్యవధిని తెలపకపోవడం వంటి నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారు. సహ చట్టం నిబంధనలను, కేంద్ర, రాష్ట్ర సమాచార కమిషనర్ల సూచనలను, వివరణలను, న్యాయస్థానాల తీర్పులను సైతం చాలామంది అధికారులు ఖాతరు చేయడం లేదు. సరైన కారణం లేకుండానే, కేవలం విచారణ జరుగుతోందన్న సాకుతో చాలా కేసుల్లో సమాచారాన్ని నిరాకరిస్తున్నారు. సెక్షన్ 6(3) ప్రకారం ఇతర శాఖలకు చెందిన సమాచారం గురించి అందిన దరఖాస్తును అయిదు రోజుల్లోగా సంబంధిత విభాగానికి బదిలీ చేసి, ఆ విషయాన్ని దరఖాస్తుదారుడికి తెలియజేయాలి. కానీ, కొందరు అధికారులు గడువుదాటిన చాలా రోజులకుగాని దరఖాస్తును బదిలీ చేయడం లేదు. దరఖాస్తుదారులకూ సకాలంలో తెలపడంలేదు. అంతేకాదు–ఉద్యోగుల సర్వీసు రిజిస్టర్ల నకళ్లు, వార్షిక ఆస్తి నివేదికలు, దస్త్రాల నిర్వహణకు సంబంధించిన కీలక మైన ఫైల్ నోటింగులు వంటివన్నీ దరఖాస్తుదారులకు అందించాలని ఎన్నో ఆదేశాలు, న్యాయస్థానాల తీర్పులు ఉన్నాయి. కాని అధికా రులు వాటిని పెడచెవిన పెడుతూ వారిని ముప్పుతిప్పలు పెడుతు న్నారు. కొన్నిసార్లు మొదటి దరఖాస్తుకు సమాచారం ఇవ్వకుండా, అప్పీలుకు వెళ్ళిన తరవాతే స్పందిస్తుండటంతో దరఖాస్తుదారులకు ఖర్చు, కాలయాపన తప్పడం లేదు. సహ చట్టం ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం పొందుతున్న సంస్థలకే వర్తిస్తుం దనడంతో ప్రైవేటు విద్య, వైద్య, మత సంస్థల్లో అక్రమాలు, అవినీతి తాండవిస్తున్నా సమాచారం బయటికి పొక్కడం లేదు. సెక్షన్ (8)(1)(జె) లోని ప్రజాప్రయోజనం అనే నిబంధనను ఆసరాగా చేసుకొని చాలామంది అధికారులు దరఖాస్తులను తిరస్కరిస్తున్నారు. దొంగ డిగ్రీలతో ఉద్యోగాలు పొందిన విషయంలో సర్టిఫికెట్ల గు రించి, అక్రమాస్తుల విషయంలో వార్షిక ఆదాయ నివేదికల వివరాలు కోరే అవకాశమున్నా, సరైన కారణాలు చూపకుండానే కొందరు అధికారులు తోసిపుచ్చుతున్నారు. ఇది ముమ్మాటికీ చట్ట విరుద్ధమే. జరిమానాలతో మార్పు చట్టం, దాని ప్రయోజనాలపై ప్రజలు, అధికారులకు సరైన అవగాహన కలిగించాలి. మొదటి దరఖాస్తుకే సరైన సమాచారాన్ని సమగ్ర రీతిలో నిర్దిష్ట గడువులోగా అందించని ప్రజా సమాచార అధికారులపై జరిమానాలు విధించాలి. అవసరమైతే సెక్షన్ 20(2) ప్రకారం శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి.అయిదు శాతం కేసుల్లోనూ బాధ్యులైన అధికారులకు జరిమానాలు విధించిన దాఖలాలు ఉండటం లేదు. రెండో అప్పిలేట్ అధికారి నుంచి కూడా కోరిన సమాచారం అందకపోతే హైకోర్టులో రిట్ వేయాలి. దరఖాస్తుదారు లు ఖర్చుకు వెనకాడి హైకోర్టుకు వెళ్ళడంలేదు. మొదటి అప్పిలేట్ అధికారి విషయం లోనూ సకాలంలో సరైన సమాచారం ఇవ్వకపోతే జరిమానా విధించాలి. రెండో అప్పిలేట్ అధికారి అయిన రాష్ట్ర సమాచార కమిషన్‌కు దరఖాస్తుల పరిష్కరణలో గడువు నిర్ణయించాలి. సమాచారం ఇవ్వ డంలో విఫలమైన ప్రజా సమాచార అధికారి స్థాయిలో జరిమానా విధించడం లేదు. గడువు లోగా కోరిన సమాచారం అందించకపో యినా, అరకొర వివరాలు ఇచ్చినా రోజుకు రూ.250 చొప్పున (గరిష్టంగా రూ.25,000) జరిమానా అనేది అరుదుగా, అది కూడా కొన్ని కేసుల్లో రెండో అప్పిలేట్ అధికారి (సమాచార కమిషనర్) దగ్గరకు విషయం వెళ్ళిన తరువాత విధిస్తున్నారు. ప్రజా సమాచార అధికారి వైఫల్యానికి జరిమానాలు విధించడం లేదు. ఇచ్చిన సమాచారంతో సంతృప్తి చెందకపోతే, అప్పీలు చేసుకోవాల్సిన అధికారుల పూర్తి చిరునామా, కాల వ్యవధి వంటి వివరాలూ అందించాలి. చాలా మంది అధికారులు ఈ నిబంధనలకు తిలోదకా లిస్తున్నారు. ప్రజా సమాచార అధికారి, మొదటి అప్పిలేట్ అధికారి సకాలంలో లేదా సరైన సమాచారం ఇవ్వనప్పుడు లేదా తప్పుడు సమాచారం ఇచ్చినప్పుడు రెండో అప్పిలేట్ అధికారికి ఫిర్యాదు చేయడం, విచారణకు పిలిస్తే హాజరుకావడం దరఖాస్తుదారులకు వ్యయ ప్రయాసలతో కూడిన పని. దీనివల్ల చాలామంది వ్యాజ్య విచారణలకు హాజరు కాలేకపోతున్నారు. సంబంధిత అధికారులు మాత్రం ప్రభుత్వ ఖర్చుతో హాజరవుతారు. గడువు ముగిసిన తరవాత జరిగే ఆలస్యానికి జరిమానా విధించాలనే నిబం ధన సైతం సక్రమంగా అమలు జరగడం లేదు. అయిదు శాతం కేసుల్లోనూ బాధ్యులైన అధికారులకు జరిమానాలు విధించిన దాఖలాలు ఉ ండటం లేదు. రెండో అప్పిలేట్ అధికారి నుంచి కూడా కోరిన సమాచారం అందకపోతే హైకోర్టులో రిట్ వేయాలి. దరఖాస్తుదారు లు ఖర్చుకు వెనకాడి హైకోర్టుకు వెళ్ళడంలేదు. చట్టం వైఫల్యానికి ప్రధాన కారణాల్లో ఇదీ కీలకమే. ప్రజా సమాచార అధికారి వైఫల్యానికి మొదటి అప్పిలేట్ అధికారే జరిమానా విధించేలా నిబంధనలు తీసుకురావాలి. మొదటి, రెండో అప్పీళ్ల విషయంలో విచారణకు హాజరయ్యే దరఖాస్తుదారులకు భత్యాలను చెల్లించాలి. ఆ మొత్తాన్ని బాధ్యులైన అధికారుల జీతాల నుంచి మినహాయిం చేలా చట్టాన్ని సవరించాలి. దీంతో చాలా దరఖాస్తులు ప్రాథమిక స్థాయి లోనే పరిష్కారమవుతాయి. సహ చట్టం అమలులో సమర్థులైన అధికారులను పురస్కారాలతో సత్కరించాలి. ఇలాంటి కనీస చర్యలు తీసుకుంటేనే చట్టం ఫలాలు సామన్యులకు దక్కుతాయి. పాలనలో పారదర్శకత సాధ్యమవుతుంది. లేని పక్షంలో సమాచార హక్కు చట్టం నిర్వీర్యమైపోతుంది.

# పత్తి మద్దతు ధర 7,500 చెల్లించాలి

## యుద్ధ ప్రాతిపదికన సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

### లైసెన్సు లేని పత్తి వ్యాపారుల దోపిడిని అరికట్టాలి. బోయినిపల్లి మండల సిపిఎం పార్టీ శాఖ డిమాండ్



బోయినిపల్లి(రాజన్న సిరిసిల్ల జిల్లా) తెలంగాణ పత్రిక:మండలం నీలోజిపల్లి గ్రామ రైతులతో పత్రిక సమావేశం సందర్భంగా కలవడం జరిగింది. ఆరుగాలం పంట పండిచడం కోసం శ్రమించిన పత్తి రైతుకు ఈ సంవత్సరం కాలం సరిగ్గా సహకరించక ఎకరానా ఎనిమిది క్వింటాళ్లు కూడా పత్తి వచ్చే పరిస్థితి లేని సందర్భంలో రైతులను గ్రామాల్లో లైసెన్సు లేని పత్తి వ్యాపారస్తులు తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నారు. అలాగే రైతులు పత్తి మిల్లులోకి తీసుకుపోయిన కూడా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 7500 ఏదైతే ఉందో, మిల్లులో రైతుకు ఆ ధర అమలు కావడం లేదు. మరి ఒక పక్క కేంద్ర ప్రభుత్వం,మద్దతు ధర క్వింటాల్కి 7500 ,ప్రకటించినప్పటికీ మిల్లులలో అమలు కావడం లేదు పత్తి మిల్లు వ్యాపారస్తులు 6000 రూపాయలకే క్వింటాలకు ధర నిర్ణయించి అడ్డగోలు దోచుకుంటున్న కూడా ఈ ప్రభుత్వం స్పందించని పరిస్థితి. ఇప్పటికైనా ప్రభుత్వ అధికార యంత్రాంగం కలెక్టర్, చొరవ తీసుకొని పత్తి మిల్లుయజమానుల తో చర్చలు జరిపి రైతుకు మద్దతు ధర వచ్చే విధంగాఅలాగే గ్రామాలలో లైసెన్స్ లేని పత్తి వ్యాపారుల దోపిడి అరికట్టాలని ఈ సందర్భంగా మండల సిపిఎం పార్టీ పక్షాన రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ను కోరడం జరుగుతుంది. లేనియెడల పెద్ద ఎత్తున రైతులతో కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నాకు కూడా వెనుకడుగు వేయమని హెచ్చరిస్తూ రైతులకు తగు న్యాయం జరిగేలా మద్దతు ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని చెప్పి సిపిఎం పార్టీ పక్షాన విజ్ఞప్తి చేయడం జరుగుతుం ది.ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజా ల శ్రీధర్, మరియు నీలోజిపల్లి గ్రామ రైతులు సింగిరెడ్డి శంకర్,ఎర్ర నాగరాజు, కడుదుల రవి, అనుముల రవి, ఆవుల రాములు, గుడేటి వెంకట్ రెడ్డి, అనుముల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలోదసరా శోభయాత్ర





వేములవాడ, తెలంగాణ పత్రిక అక్టోబర్ 13:రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని తెలంగాణలోనే అతి పెద్దపుణ్యక్షేత్రమైన టువంటి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో దసరా పర్వదిన మహోత్సవాల లో భాగంగా పండితులు వేదమంత్రాలు చదువు తుంటే మంగళ వాయిద్యాలతో డప్పు చప్పుళ్లతో శోభాయాత్ర లు ఘనంగా జరిగాయి అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరీ దేవి స్వామివార్లు గజ వాహ నముపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్న వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి ప్రజలంతా దేవాలయంలో రాజరాజేశ్వర స్వామిని అమ్మవార్లను దర్శనం చేసుకొని దేవాలయం ముందు ప్రాంతంలో ఒకరికొకరు దసరా శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఎంతో సంతోషంగా చిన్న పెద్ద తేడా లేకుండా దసరా పండుగను ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో నా యకులు దేవాలయ అధికారులు పోలీస్ అధికారులు మున్సిపల్ అధికారులు పట్టణ ప్రముఖులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పద్మశాలి సమాజ్ బెహరాన్ ఆధ్వర్యంలో ఘనంగా పూలపండుగ

### బతుకమ్మ ఆడిన ఆడపడుచులు





ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 13 (తెలంగాణ పత్రిక) : తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన పూల పండుగ బంతుకమ్మను భేహరాన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ నెల 11న (శుక్రవారం) భేహరన్ లోని కన్నడ భవన్ ఆడిటోరియంలో పద్మశాలి సమాజ్ బెహరన్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.జన సందోహం నడుమ తెలంగాణ గ్రామీణ జీవన సంస్కృతిని ప్రతిబింబించేలా ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. పద్మశాలి సమాజ్ బెహరాన్ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ పద్మశాలి కుటుంబ సభ్యుల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి వేడుకలు మన సంప్రదాయాలు ఆచార వ్యవహారాలను పాటించడానికి, ఇక్కడ పుట్టి పెరిగిన పిల్లలకు కూడా తెలంగాణ సంస్కృతిని తెలియ చెప్పేలా ఇలాంటి వేడుకలు దోహద పడుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సమాజ్ బహరైన్ గౌరవ అధ్యక్షులు అల్లే గంగాధర్ నేత, అధ్యక్షులు వేముల కృష్ణ నేత, ఉ పాధ్యక్షులు గంగుల సుదర్శన్ నేత, ప్రధాన కార్యదర్శి యేముల సుధాకర్ నేత, కోశాధికారి మేరుగు శ్రీనివాస్ నేత, సంయుక్త కార్యదర్శి బాలె శ్రీధర్ నేత, ఈవెంట్ కమిటీ హెడ్ దొంతుల శంకర్ నేత, సభ్యత్వ కార్యదర్శి దీకొండ శ్యామ్ ప్రసాద్ నేత, సలహా కమిటీ సభ్యులు మాదాసు కృష్ణ హరి నేత, నాయిని మధుకర్ నేత, భోగ సత్యనారాయణ నేత, ఈవెంట్ ప్లానర్ జక్కుల కిరణ్ నేత, కాచర్ల వంశీ నేత, కార్యవర్గ సభ్యులు బాలె పరమేశ్వర్ నేత, అవదూత నరేశ్ నేత, సాంబారి కార్తిక్ నేత, జోగా నాగరాజు నేత, మిట్టపెల్లి రాజేందర్ నేత, బోలవత్రి చిన భూమేష్ నేత, దూలం రాజశేఖర్ నేత, పెంబి. మహేందర్ నేత ఇతర సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

# సీఎం కప్ టార్చ్ రిలే విజయవంతం చేయండి..

## - పెద్దపల్లి డివైఎస్ఓ సురేష్



సుల్తానాబాద్,అక్టోబర్–13 (తెలంగాణ పత్రిక):సీఎం కప్ టార్చ్ రిలే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెద్దపల్లి డివైఎస్ఓ సురేష్ అన్నారు.సీఎం కప్ టార్చ్ రిలే అక్టోబర్–14 సోమవారం పెద్దపల్లి జిల్లాలోకి ప్రవేశించడం జరుగుతుందని, ఉదయం 9 గంటలకి సుల్తానాబాద్ శాస్త్రి నగర్ నుండి ప్రారంభమై ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ సుల్తానాబాద్ వరకు టార్చ్ రిలే నిర్వహించడం జరుగుతుందని పెద్దపల్లి డివైఎస్ఓ సురేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేట్ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు, క్రీడా సంఘాలు, క్రీడా అభిమానులు, క్రీడా పోషకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# దసరా రావణ దహనం వేడుకలు:పాల్గొన్న ఎమ్మెల్యే వినోద్





బెల్లంపల్లి అక్టోబర్ 13, (తెలంగాణ పత్రిక) బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అధికారులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు ఎమ్మెల్యే గడ్డం వినోద్, దంపతులకు దసరా విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బెల్లంపల్లి కోదండ రామాలయంలో దుర్గామాత రథయాత్రలో పాల్గొని కొబ్బరికా య కొట్టి రథయాత్ర ప్రారంభించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ దంపతులు. అనంతరం బెల్లంపల్లి స్టేడియం మైదానంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రావణ దహనం కార్యక్రమంలో ఎమ్మెల్యే వినోద్ దంపతులు పాల్గొన్నారు. చెడుపై మంచి విజయానికి నాందిగా మధ్య ఈ వేడుకలను చేసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, టిపిసిసి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్, చైర్మన్ శ్వేత శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలు నాగమణికి ఘనంగా సన్మానం



మధిర / ముదిగొండ తెలంగాణ పత్రిక న్యూస్:పది సంవత్సరములుగా ఎంపీపీఎస్ గోకినేపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేసే అక్కడ విద్యార్థుల తల్లిదండ్రుల మరియు అధికారుల ప్రశంసలు పొంది ప్రస్తుతం ఎంపీపీఎస్ పెద్ద వెంకటగిరి పాఠశాలలో పనిచేస్తున్న ఎస్ జి టి ఉపాధ్యాయురాలు నాగమణిని గత నెల ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ముజుముల్ ఖాన్ గోకినేపల్లి నాగమణిని ప్రశంసా పత్రంతో సన్మానించినారు. శనివారం నాడు దసరా పండుగ సందర్భంగా నాగమణిని ముదిగొండ మండలం ముత్తారం గ్రామ సర్పంచ్ తుపాకుల రమాదేవి, ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి ఖమ్మంలో ఘనంగా సన్మానించినారు.ఉపాధ్యాయులు లక్ష్మణరావు దంప తులు మరియు పెద్ది జగన్నాథం దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుధ పూజ నిర్వహించిన పోలీస్ యంత్రాంగం





తెలంగాణ పత్రిక ప్రతినిధి, మందమర్రి అక్టోబర్ 13:- విజయదశమి (దసరా) పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణ పోలీస్ స్టేషన్ లో శనివారం మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్సై ఎస్ రాజశేఖర్, అదనపు ఎస్సై ఎన్ శ్రీనివాస్, ఇతర పోలీస్ సిబ్బందితో కలిసి అత్యంత భక్తిశ్రద్ధలతో స్టేషన్లోని ఆయుధాలకు ఆయుధపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్సై ఎస్ రాజశేఖర్ లు మాట్లాడుతూ, ముందుగా పట్టణ ప్రజలకు అందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి చేసిన మండల అధ్యక్షులు ముబీన్ ఖాన్

బోధన్ నియోజకవర్గం ప్రతి నిధి అక్టోబర్ 13 ( తెలంగాణ పత్రిక )రెంజల్ మండల కేంద్రం లోని నీలా గ్రామం లో ఆదివారం రోజున మండల అధ్యక్షులు ముబీన్ ఖాన్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి చేసారు. అయన మాట్లాడుతు గత ప్రభుత్వం లో ప్రజలకు ఏళ్ల తరబడి చెక్కులు అందకపోతుండే అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం షార్ట్ సమయం లో చెక్కులు ఇస్తుందని కొనియాడారరు.అతి త్వరలలో పేద ప్రజలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇవ్వపోతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామఅధ్యక్షులు సాయిలు, మాజీ ఎంపీపీ గంగ కృష్ణ,రాజు, మండల యూత్ అధ్యక్షులు కార్తీక్,సాయరెడ్డి తదితరులు పాల్గున్నారు.



# అంత్యక్రియలకు ఆర్థిక సాయం,అందించిన,అభిమన్యురెడ్డి





తెలంగాణ పత్రిక13 మహబూబ్నగర్ జిల్లా రాజాపూర్ మండలంలో రంగారెడ్డిగూడ గ్రామపంచాయతీలో బోల్ల యాదయ్య(65) అనారోగ్యంతో,మరణించారు.మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/–రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అభిమన్యు యువసేన నాయకులు పాసులపూడి ప్రశాంత్ రెడ్డి, యాదగిరి, శ్రీనివాసులు, కుమ్మరి శేఖర్, రవికుమార్, మున్నూర్ యాదయ్య, గోపాల్, కుమార్ రెడ్డి, వడ్ల వెంకటేష్ గ్రామస్తులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నకోడూర్ పోలీస్ స్టేషన్లో ఆయుధపూజ



చిన్న కోడూర్. అక్టోబర్. 13.( తెలంగాణ దినపత్రిక): సిద్దిపేట జిల్లా, చిన్నకోడూరు మండలం. చిన్నకోడూరు పోలీస్ స్టేషన్లో దసరా సంబరాలను పురస్కరించుకొని స్థానిక చిన్న కోడూరు పోలీస్ స్టేషన్ లో ఘనంగా ఆయుధ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న కోడూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ బాలకృష్ణ గారు మాట్లాడుతూ. చిన్నకోడూరు మండల ప్రజలకు,దసరా శుభాకాంక్షలు తెలుపుతూ దసరా సంబరాలలో భాగంగా పోలీస్ స్టేషన్లో ఆయుధపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బాలకృష్ణ స్థానిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తున్న గ్రామ సెక్రటరీ



చిన్న కోడూర్.అక్టోబర్.13( తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం చంద్లాపూర్ గ్రామంలో. రాత్రి పగలు అనే తేడా లేకుండా వెలుగుతున్న వీధి దీపాలు ఈ విషయాన్ని చంద్రాపూర్ గ్రామ సెక్రెటరీ దృష్టికి తీసుకెళ్లిన. చిన్నకోడూర్ ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్తానన్నా కూడా.తన ఇష్టాను రీతిలో. వ్యవహరిస్తున్న గ్రామ పంచాయతీ సెక్రెటరీ. గత రెండు మూడు రోజుల నుండి స్థానిక డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద. చంద్రాపూర్ నుండి చిన్నకోడూరు వెళ్లే మార్గంలో రెండు మూడు రోజుల నుండి రాత్రి పగలు అనే తేడా లేకుండా వెలుగుతున్న వీధి దీపాలు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరుతున్న చంద్లాపూర్ గ్రామస్తులు.

## అంగరంగ వైభవంగా దసరా సంబరాలు



చిన్న కోడూర్.అక్టోబర్.13( తెలంగాణపత్రిక): సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం రామంచ గ్రామంలో దసరా సంబరాలు ఘనంగానిర్వహించిన రామంచ గ్రామ ప్రజలు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా జిల్లాలో మరెక్కడా లేని విధంగా. రామంచ గ్రామంలో దసరా సంబరాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక గౌడ యు వజన సంఘం ఆధ్వర్యంలో. ఘనంగా రావణ దహన కార్యక్రమం జరుపబడింది. రామంచలో దసరా సంబరాలను గౌడ సంఘం యూత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించి స్థానిక రేణుకఎల్లమ్మ దేవాలయం ఆవరణలో ప్రత్యేక అలంకరణతో డిజె సప్పులతో గ్రామ ప్రజలు పిల్లలు పెద్దలు స్థానిక యువకులు, యువతు లు. దాండియా నృత్యాలతో సాంప్రదాయ బద్ధంగా ఘనంగా దసరా సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## ఘనంగా కామ్రేడ్ గుండా మల్లేష్ 4వ.వర్ధంతి

తెలంగాణ పత్రిక కోటగిరి.నిజామాబాద్ జిల్లా. కోటగిరి మండల కేంద్రంలో అమరజీవి కామ్రేడ్ గుండా మల్లేష్ 4వ. వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ వర్ధంతి సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి. సుధాకర్,సిపిఐ జిల్లా నాయకులు వై. ఓమయ్య మాట్లాడుతూ... అమరజీవి కామ్రేడ్ గుండా మల్లేష్ ఆశయ సాధన కోసం కృషి చేద్దామన్నారు. సింగరేణి కార్మిక పక్షపాతిగా ఉంటూ శాసనసభ్యులుగా 5 సార్లు ఎన్నికై అసెంబ్లీలో ప్రజా సమస్యలపై కార్మికుల సమస్య పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. తెలంగాణ పోరాటంలో భాగంగా ఢిల్లీలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో తెలంగాణ ఏర్పాటుకై పార్లమెంట్ లో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారని, తెలంగాణఏర్పాటు కోసం ఆట పాట మాట రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఏ.విట్టల్ గౌడ్, మండల నాయకులు నల్ల గంగాధర్,భుడాల రాములు, సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.



# పేదింట ప్రభుత్వ కొలువు

## సన్మానించి అభినందించిన హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్



మధిర / ముదిగొండ, తెలంగాణ పత్రిక న్యూస్ :-ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామానికి చెందిన అల్లాడి కృష్ణ ఇందిరమ్మ దంపతుల కుమారుడు అల్లాడి పూర్ణ చందర్ రావు ఇటీవల విడుదలైన డిఎస్సీ ఫలితాలలో ఉత్తమ ర్యాంకు సాధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన సభలో స్కూల్ అసిస్టెంట్ బయాలజీ ఉపాధ్యాయుడిగా నియామక పత్రం అందుకున్నారు..ఈ సందర్భంగా న్యూ లక్ష్మీపురం హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ సభ్యులలో సభ్యుడిగా ఉంటూ ఫౌండేషన్ కు సహాయ సహకారాలు అందిస్తూ నేడు ప్రభుత్వ ఉద్యోగం సాదించినందున హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ సభ్యులు అందరూ కలిసి అల్లాడి పూర్ణ చందర్ రావు స్వగృహంలో స్వీట్లు తినిపించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా పూర్ణ చందర్ రావు మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా డీఎస్సీ నోటిఫికేషన్ లు లేక ఒక నిరుద్యోగిగా దొరికిన పని చేసుకుంటూ ఎన్నో ఇబ్బందులకు గురౌతు ఎన్నో అవమానాలను ఎదుర్కొని కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే సీఎం రేవంత్ రెడ్డి రాగానే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి 60 రోజుల్లోనే నియామక పత్రాలు అందజేసి చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖింప చేసిన ఘనత ఇది అని అన్నారు.. అలాగే తన తండ్రి కుల వృత్తి కల్లు గీస్తూ అమ్మ నాన్న పడిన కష్టాన్ని ప్రతి క్షణం గుర్తు చేసుకుని టీచర్ ఉద్యోగం మీద ఇష్టంతో చదివానని ఎవరు అయినా కానీ కష్టపడి కాదు చదువు మీద ఇష్టంతో చదవాలని అన్నారు..ఈ కార్యక్రమంలో న్యూ లక్ష్మీపురం హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## పోతంగల్ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

తెలంగాణ పత్రిక పోతంగల్.నిజామాబాద్ జిల్లా.పోతంగల్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని బాన్సువాడ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం ఇంచార్జ్ పోచిరాం ఆధ్వర్యంలో మండల కమిటీలను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. పోతంగల్ మండల అధ్యక్షులు నేరోళ్ల వీరయ్య ఉపాధ్యక్షుడిగా గణేష్, యాదు, సాయిలు, లాలు,సాయిలు, మండల కార్యదర్శి జెండా వెంకటి, ప్రచార కార్యదర్శిగా శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా మేత్రి సంగయ్య, కోశాధికారిగా గంగారం, మండల మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ కమిటీ అధ్యక్షునిగా హరిదాస్ ను ఏకిగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎంపిక సందర్భంగా పొంచిరాం మాట్లాడుతూ.. ఈ కమిటీ భవిష్యత్తు కార్యచరణలో భాగమై ఎమ్మార్పీఎస్ వర్గీకరణ పోరాటం కోసం పనిచేయడం జరుగుతుందన్నారు. అనంతరం నూతన కమిటీ కార్యవర్గ సభ్యులందరికీ శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దావులయ్య నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు ఆయా గ్రామాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు..

## హొటల్లో తిండి తినాలంటే భయపడుతున్న ప్రజలు

జగిత్యాల పట్టణ ప్రతినిధి అక్టోబర్13(తెలంగాణ పత్రిక)హొటళ్లలో తిండి తినాలంటే జనాలు జంకుతున్నారు. ఇప్పటికే,ఫుడ్ సేఫ్టీ అధికారులు చేస్తున్న తనిఖీల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్న నేపథ్యంలో,ఆహార పదార్థాల్లో బల్లులు,జెర్రీలు, బొద్దింకలు వస్తుండటం ఇప్పుడు ప్రజలను మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇటీవలే హైదరాబాద్ లోని ఓ ఫేమస్ హొటల్ లో పప్పులో జెర్రీ కనిపించగా,ఇప్పుడు జగిత్యాల లోని ఓ పేరు మోసిన టిఫిన్ సెంటర్ లోనూ ఇడ్లీ లో జెర్రీ ప్రత్యక్షమైంది. ఇందుకు సంబంధించిన వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

**ఇడ్లీలో జెర్రీ :-**ఇడ్లీ లో జెర్రీ ప్రత్యక్షమైన ఘటన జగిత్యాలలో చోటుచేసుకుంది. జిల్లా కేంద్రంలో ప్రముఖ గణేష్ భవన్ ఉడిపీ హొటల్లో ఓ కస్టమర్ ఇడ్లీ పిల్లలకు తినిపించే సమయంలో చనిపోయిన జెర్రీ కనిపించింది. దీంతో ఆగ్రహానికి గురైన కస్టమర్ ఓనర్తో వాగ్వాదానికి దిగారు. జెర్రీ కాదంటూ దారమని ఓనర్ వాదించాడు. నోట్లో వేసుకున్న ఓనర్.. జెర్రీ అని తేలడంతో ఉమ్మేశాడు. వెంటనే ఇడ్లీలను బల్దియా ట్రాక్టర్లో తరలించేకు హొటల్ నిర్వహకులు ప్రయత్నం చేశారు. పలువురు అడ్డుకుని ఇడ్లీలతో రోడ్డుపై బైఠాయించారు. చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని బాధితుడు డిమాండ్ చేశారు.





## జగన్మాతకు మొక్కులు చెల్లించే భాగ్యం కలిగినందుకు ధన్యుడను... సమ్మిగౌడ్

### శ్రీ భవాని మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమార్చన పూజలో పాల్గొన్న సమ్మి గౌడ్ చిలువేరు
### గడప గడపకు ప్రసాదం అందెలా పులిహోర దాతగా చిలువేరు సమ్మి గౌడ్
### 200 మంది మహిళా సోదరీ మణుల తో కలిసి దుర్గామాత ప్రత్యేక పూజలో పాల్గొన్న సమ్మిగౌడ్



కేసముద్రం ప్రతినిధి, అక్టోబర్ 13( తెలంగాణ పత్రిక): కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామం లో శ్రీ భవాని మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బీరన్న దేవుడి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన దేవి శరన్నవరాత్రి 10 వ సంవత్సర ఉత్సవాల్లో భాగంగా శ్రీ దుర్గా భవాని మాతా కుంకుమార్చనపూజకు హాజరై 200 మంది మహిళా సోదరీమనులతో, కమిటీ సభ్యుల తో కలిసి దేవి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు చిలువేరు సమ్మయ్య గౌడ్...అనంతరం అమ్మవారి నవరాత్రి ఉత్చవాల్లో అమ్మవారికి సమర్పించినటువంటి వస్త్రాలను,కుంకుమ భరణి ని, కలషమును డ్రా పద్ధతి లో తీసి డ్రా లో గెలుపొందిన విజేతలకు అందజేశారు.. ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ ఆ దుర్గామాతకు ఈ విధంగా మొక్కులు చెల్లించే అవకాశం నాకు కల్పించినందుకు ఆ జగన్మాతకు అదేవిధంగా కమిటీ సభ్యులందరికీ నా తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని,ఆ తల్లి ఉప్పరపల్లి గ్రామ ప్రజలను యువతను ప్రతి ఒక్క కుటుంబాన్ని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడి సంపదలతో సంపన్నులు అయ్యే విధంగా తల్లి ఆశీర్వాదం ఉండాలని వేడుకున్నారు. అదేవిధంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మా ఆహ్వానం మేరకు పూజల్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని ఆ జగన్మాత ఆశీస్సులు సమ్మయ్య గౌడ్ కి వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా ఉండాలని వారి ఆశయాలు



ఆ తల్లి నెరవేర్చాలా ప్రజలందరికీ అండగా ఉండడమే కాకుండా తనను ఉన్నత స్థానం లో ఉండే విధంగా ఆ తల్లి ఆశీస్సులు ఉంటాయని అన్నారు. అదేవిధంగా అమ్మవారి కుంకుమార్చన పూజలలో వీరితోపాటు ఉప్పరపల్లి వాస్తవ్యులు, భచ్చన్నపేట మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి దివ్య-శ్రీనివాస్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు జీజుల సందీప్, ఉపాధ్యక్షులు గోనె మోహన్ రెడ్డి, కోశాధికారి ఏర్పుల శ్రీనాథ్,సభ్యులు పబ్బతి ప్రశాంత్ గౌడ్, కొమ్మనబోయిన రంజిత్, సోమ మోహన్ రెడ్డి, మధుకర్ రెడ్డి, వినయ్,యనాల అశోక్, రతన్,మెండే రాకేష్ మహిళా సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ సురేష్ షట్కార్ ను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్ హనుమాన్ పటేల్



తెలంగాణ పత్రిక అక్టోబర్ 13 విజయదశమి దసరా పండుగ పురస్కరించుకుని జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కార్ విజయదశమి సందర్భంగా పాంపాడు గ్రామ మాజీ సర్పంచ్ హనుమాన్ పటేల్ వెంకట్ నాగయ్య కలిసి శుభాకాంక్షలు తెలిపారు

## తుల్జాపూర్ భవాని మాతను దర్శించుకోవడానికి పాదయాత్రగా బయలుదేరిన మల్గి మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి



తెలంగాణ పత్రిక అక్టోబర్ 13 న్యాల్కల్ మండల్ మల్గి గ్రామ నుండి తుల్జాపూర్ భవాని మాత ను దర్శించుకోవడానికి పాదయాత్రగా బయలు దేరిన మల్గి భక్తులు మరియు మల్గి మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి మాజీ ఎంపీటీసీ శివనంద శ్రీపతి బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సిద్ధారెడ్డి సుమారు 40 మంది భక్తులు పాదయాత్ర చేస్తున్నారు

## అంజన్నను దర్శించుకున్న కరీంనగర్ ఎస్సి, ఎస్టీ సెస్షన్ కోర్టు జడ్జి





ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 13 (తెలంగాణ పత్రిక) :శ్రీ ఆంజనేయ స్వామి కొండగట్టు అంజన్నను ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్న కరీంనగర్ జిల్లా ఎస్సి, ఎస్టీ సెస్షన్ కోర్టు జడ్జి ఏ. నీరజ. ఆలయ అర్చకులు జడ్జి దంపతులకు వేదోక్త స్వస్తి ఆహ్వానం పలికిన అనంతరం శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా మండపంలో జడ్జి దంపతులకు అర్చకులు వేదోక్త ఆశీర్వదించిన పిదప ఆలయ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళఅశోక్ శేషవస్త్రం కప్పి శ్రీ స్వామివారి ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానాచార్యులు కపిందర్, ప్రధాన చార్యులు రామకృష్ణ ఉన్నారు.

## శిష్యుని సన్మానించిన గురువు



తెలంగాణ పత్రిక ప్రతినిధి అక్టోబర్ (13) సంగారెడ్డి వట్ పల్లీ : వట్ పల్లీ మండల్ మర్వెల్లీ గ్రామం లో కొత్తగా టీచర్ జాబ్ సాధించిన సుందరవ్ ను ఈరోజు ఆయన గురువు టేక్మాల్ జగదయ్య సార్ తన శిశుడైనటువంటి సుందర్ కు అభినందనలు తెలిపారు శాలువాతో సత్కరించి స్వీట్ తిన్నిపించి నీకు చదువు చెప్పినందుకు నాకెంతో గర్వంగా ఉందని శిష్యుడ్ని ఆలింగనం చేసుకున్నారు ఒక్క ఒక శిష్యుడు గొప్పవాడు అయితే అందరికంటే ముందుగా ఎక్కువ గర్వపడది గురువు ఒక్కడే అని చెప్పుకొచ్చారు

## మహిసాసుర దహనం సందర్భంలో కరెంటు షాక్ తగిలి వ్యక్తి మృతి

మేడిపల్లి, భీమారం. అక్టోబర్ 12 (తెలంగాణ పత్రిక) భీమారం మండలం రాగోజీపేట గ్రామంలో దుర్గామాత ఊరేగింపు అనంతరం గ్రామంలోని బ్రిడ్జి వద్ద మహిసాసుర దహనం కార్యక్రమంలో భాగంగా రాగోజీపేట గ్రామానికి చెందిన అరిసెల వెంకటేశం వయస్సు 36 సంవత్సరాలు అను వ్యక్తి జే వైర్ ను మొదటగా మహిషాసుర విగ్రహానికి చుట్టి ఆ తర్వాత దుర్గామాత విగ్రహానికి చుట్టే క్రమంలో ప్రక్కనే గల ట్రాన్స్ఫార్మర్ తగిలి కరెంట్ షాక్ తో క్రిందపడిపోగా స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ చనిపోయాడు. మృతుడి భార్య అరిసెల సరిత ఫిర్యాదు మేరకు ఎస్సై జి శ్యాం రాజ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి ఒక కూతురు ఆధ్య (10 సం) ఒక కొడుకు ఆర్యన్ (6 సం )సంతానం కలరు.



## నూతన,పదోన్నతి పొందిన

# ఉపాధ్యాయులకు సన్మానం

### ఎన్నో ఏళ్లుగా సేవా కార్యక్రమాల్లో ముందున్న కిష్టాపూర్ కింగ్స్ టీం

బాన్సువాడ ఆర్ సి తెలంగాణ పత్రిక (అక్టోబర్ 13)కామారెడ్డి జిల్లా బాన్సులో నియోజకవర్గ ఇటీవల డీఎస్సీలో ఉపాధ్యాయులుగా ఉద్యోగం పొందిన వారితో పాటు పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన కింగ్స్ టీం యువకులు ఆదివారం ఘనంగా సన్మానించారు.గత ఎన్నో ఏళ్లుగా కింగ్స్ టీం యువకులు సేవా కార్యక్రమాల్లో ముందు ఉండటంతో పలువురు అభినందిస్తున్నారు. డీఎస్సీ - 2024 లో ఇటీవల నూతనంగా ఉపాధ్యాయులుగా ఉద్యోగం పొందిన సారిక,సౌమ్య, సరిత,ఖాజా మియాలతో పాటు గెజిటెడ్ పోస్టు పొందిన విజయ్ శెట్టి,పిడిగా ప్రమోషన్ పొందిన తీగల రాజులకు ఆదివారం ఘనంగా సన్మానించారు.సేవా కార్యక్రమాల్లో ముందుంటున్న కింగ్స్ టీం సభ్యులు ఆదర్శంగా నిలుస్తున్నారని గ్రామస్తులు, పలువురు అభినందనలు తెలుపుతున్నారు.ఆపదలో ఉన్నవారికి మేమున్నామంటూ



అండగా నిలుస్తున్న సభ్యుల సేవలు అభినందనీయం.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుల్లెన్ బాబురావు,మాజీ ఉపసర్పంచ్ న్ నర్సరెడ్డి,మాజీ ఎంపిటిసి ఎర్ర భారతి సాయిలు, కింగ్స్ టీం యూత్ ఉపాధ్యక్షులు మారిశెట్టి హన్మండ్లు,భాస్కర్, సభ్యులు సాయిలు,గ్రామ పెద్దలు రాధాకృష్ణ,రవి,సాయి,శ్రీధర్ చారి, రాజు,ఉమేష్,సాయి, శ్యాంసుందర్,రామ్ జెట్టి, తదితరులు పాల్గొన్నారు.

## మైహెూం శ్రీనగర్ కాలనీలో

# ఘనంగా విజయ దశమి వేడుకలు

### . శమీ పూజ లో పాల్గొన్న జూపల్లి భార్గవి



హుజూర్ నగర్ రూరల్/ మేళ్ళ చెరువు 13( తెలంగాణ పత్రిక ప్రతినిధి):సూర్యాపేట జిల్లా మేళ్ళ చెరువు మండల కేంద్రంలో గల మై హెూమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ శ్రీనగర్ కాలనీ నందు విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.పరిశ్రమ నందు తొమ్మిది రోజులు పాటు ఘనంగా దేవీ నవరాత్రులు నిర్వహించారు. శ్రీనగర్ కాలనీ ఆలయం నందు నిర్వహించిన శమీపూజ నందు జూపల్లి భార్గవి పాల్గొని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సంస్థ ప్రెసిడెంట్ వర్మ్న , యూనిట్ హెడ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ... తెలంగాణా రాష్ట్రము లో ఎంతో ఘనంగా జరుపుకునే పండుగ దసరా, బతుకమ్మ అని, ఈ విజయ దశమి పండుగ అందరిలో విజయాలను కలుగజేయాలని అని అన్నారు. అలాగే, తొమ్మిది రోజులు బతుకమ్మ వేడుకలు ఎంతో ఘనంగా సంప్రదాయ బద్దంగా నిర్వహించినందుకు కాలనీ మహిళలకు అభినందనలు తెలియజేశారు.అలాగే బతుకమ్మలో పాల్గొన్నటువంటి మహిళలకు ఆయన బహుమతులు అందజేశారు.ఈ పూజ కార్యక్రమంలో ఉద్యోగులు, కార్మికులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మంచిపై చెడు సాధించిన

# విజయానికి ప్రతీక దసరా

### చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి-ఘనంగా విజయదశమి వేడుకలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి, మందమర్రి అక్టోబర్ 13:- మండలం, పట్టణంలో శనివారం విజయదశమి పండుగ వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం నుండే భక్తులు ఆలయాల వద్ద వాహన పూజ చేసుకునేందుకు, పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. సాయంత్రం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన రాంలీల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సప్త వ్యసన రాక్షసుడి దిష్టిబొమ్మ దహన కార్యక్రమాన్ని వీక్షించేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, రంగుల వెదజల్లే బాణసంచా కాంతులు, సప్త వ్యసన దిష్టిబొమ్మ దగ్ధం తదితర కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, ఆయన సతీమణి సరోజ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై, కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా వారు స్థానిక వెంకటేశ్వర దేవాలయం తోపాటు ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవిని దర్శించుకొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముందుగా ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతికగా దసరా పండుగను నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాల తో,



ఆనందంగా జీవించాలని భగవంతుని వేడుకున్నారు. కాగా దసరా పండుగ కావడంతో మద్యం,మాంసం అమ్మకాలు విపరీతంగా జరిగాయి. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

# ఘనంగా దసరా పండుగ..



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి/ నెల్లికుదురు అక్టోబర్ 13: దసరా పండుగ ఇనుగుర్తి-నెల్లికుదురు మండల కేంద్రాలతో పాటు వివిధ గ్రామాలలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. సంప్రదాయ పద్ధతిలో గ్రామ చావడి బొడ్రాయి వద్ద దసరా ఉత్సవాల కోసం అందంగా ముస్తాబు చేశారు. గ్రామాలలో ఉత్తరం వైపు వెళ్లి పాలపిట్టను దర్శనం చేసుకున్నారు. జమ్మి చెట్టుకు పూజలు చేశారు. బొడ్రాయి చావడీల వద్ద ఆయా గ్రామాల సాంప్రదాయాల ప్రకారం మేకలు పొట్టేళ్ల వంటి జంతు బలులు,సొరకాయ నరకడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు.ఆయా గ్రామాల లో నిర్వహించిన దసరా ఉత్సవాలను నెల్లికుదురు ఎస్సై చిర్ర రమేష్ బాబు, కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజులు తమ పోలీస్ సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు. కాగా ఆయా గ్రామాలలో గ్రామల పెద్దలు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ





లక్షెట్టిపేట అక్టోబర్13(తెలంగాణ పత్రిక ప్రతినిధి)పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో విజయదశమిని పురస్కరించుకుని శనివారం సీ ఐ నరేందర్, ఎస్సై సతీష్ ల ఆధ్వర్యంలో ఆయుధపూజ నిర్వహించారు. పట్టణ పురోహితుడు కొత్తపల్లి భరద్వాజ్ శర్మ ముందుగా ఆయుధపూజ అనంతరం వాహనాల పూజ, షమీ పూజ చేశారు.ఈ సందర్భంగా సీఐ నరేందర్ మాట్లాడుతూ... ప్రతి ఏటా దసరాను పురస్కరించుకొని శక్తి స్వరూపమైన అమ్మ వారికి ఆయుధ, వాహన, శమి పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని,శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం సిఐ, ఎస్సై పోలీస్ సిబ్బందికి దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్సైలు రామయ్య, రాజయ్యతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీఎమ్మెల్యే కలిసి దసరా శుభాకాంక్షలు

# తెలిపిన శాలువాతో సన్మానం చేసిన బోర్లం గ్రామ

### కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపిటిసిలు శ్రావణి దేవేందర్ రెడ్డి,మన్నె విట్టల్

బాన్సువాడ ఆర్ సి తెలంగాణ పత్రిక (అక్టోబర్ 13)కామారెడ్డి జిల్లా బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏనుగు రవీందర్ రెడ్డి (మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్) కలిసి ప్రెస్ మీట్లోపాల్గొని దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఏనుగు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలందరికీ అందుబాటులో ఉండి కంటికి రెప్పలా కాపాడుకుంటానని సీనియర్ కాంగ్రెస్ నాయకులు అందరికీ న్యాయం చేస్తానని తాను ఒక సామాన్య కార్యకర్తగా ఉండి కాంగ్రెస్ నాయకులందరినీ కాపాడుతా తనకు ఓటు హక్కు బాన్సువాడ లోనే ఉందని తాను ఇక్కడే ఇల్లును కూడా నిర్మించుకొని ఒక కార్యకర్తల కొనసాగుతానని పేర్కొన్నారు బాన్సువాడని విడిచి వెళ్లిపోయే ప్రసక్తే లేదని మరోసారి పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో పెద్దపట్లోళ్ల దేవేందర్ రెడ్డి (ఉద్యమ ఫోరం డివిజన్ చీఫ్అడ్వైజర్ బాన్సువాడ)



కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎస్సీ సీనియర్ నాయకులు కమ్మరి నర్సింహులు మాజీ వార్డ్ సభ్యులు బంజపల్లి నర్సింలు,పోతరాజు లింగం గుజ్జరిరంజిత్ కుమార్, పోతరాజుసాయిలు,లింగముల గంగారం(కేశ్ పల్లి),మంద కాశీరాం దుర్గమ్మ కాలనీ కాంగ్రెస్ నాయకులు సునుగురు పెద్ద బసవయ్య ,మద్దెలచెరువు గంగారాం,బోర్లం జామ మజీద్ ఎక్స్ సదర్స్ షేక్ మహబూబ్ దాడిగా హైమద్ మహారాజ టోపీని ప్రత్యేకంగా అలంకరించి సన్మానం చేయడం జరిగింది.

# వన ప్రేమికుడిని సన్మానించిన షేక్ మొహమ్మద్ పాషా

తెలంగాణ పత్రిక అక్టోబర్ 13 ఆళ్లపల్లి: మండల కేంద్రంలోని జాకారం ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయులు షేక్ మొహమ్మద్ పాషా తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాలల్లో ప్రజల్లో,నిరంతరం పర్యావరణ చైతన్యం కలిగిస్తూ ఫలాలే మానవుని నిజమైన ఆరోగ్యం అని తన దీక్షల ద్వారా నిరూపిస్తు మనందరికీ ఆదర్శంగా నిలిచారు. ఆదివారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలంలోని 24 ఏరియాలో నివసిస్తున్న సింగరేణి ఉద్యోగి దాట్ల వెంకటేశ్వరరావును సన్మానించడం జరిగిందని షేక్ మొహమ్మద్ పాషా తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమంలో మహమ్మద్ పాషా సహెూదరుడు హైమద్ పాషా పాల్గొన్నారు. సన్మాన గ్రహీత గురించి పాషా మాట్లాడుతూ వన ప్రేమికుడిగా కొన్ని వేల మొక్కలను ప్రజలకు పంచి పెడుతున్న దాట్ల వెంకటేశ్వరరావు పర్యావరణానికి చేస్తున్నటువంటి కృషిని గుర్తించి ఆయనను గౌరవించుకోవడం ఎంతైనా అవసరమని అన్నారు. దాట్ల వెంకటేశ్వరరావు మొక్కలను ప్రాణప్రదంగా



భావిస్తారని అన్నారు.ప్రతి వ్యక్తి జీవితంలో మొక్కలు ఉండాలి, మొక్కలే మానవ మనుగడకు మూలాధారం అన్న రీతిలో జీవించడం ఆయనకే సాధ్యమని అన్నారు. ఈ సందర్భంగా దాట్ల వెంకటేశ్వరరావు పాషకు వారి సహెూదరుడికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# 52వ డివిజన్ మున్సిపాలిటీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న బలుసు మురళీకృష్ణ





(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా)విజయదశమి పండుగ సందర్భంగా ఖమ్మం నగర యువజన విభాగ ఉపాధ్యక్షుడు బలుస మురళీకృష్ణ గారు 52 డివిజన్ పారిశుద్ధ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ బుర్రి వెంకట్ గారు పాల్గొన్నారు. బలుసు మురళీకృష్ణ గారు మాట్లాడుతూ పరిశుద్ధ కార్మికులను అభినందించారు ఎండనక, వాననక శ్రమిస్తూ ప్రజలందరినీ సురక్షితంగా, నగరాన్ని శుభ్రపరుస్తూ రోజు తెల్లవారకముందే విధుల్లోకి వచ్చి చెత్తాచెదారాలను తొలగిస్తున్న పరిశుద్ధ కార్మికుల సేవలు ఎన్నటికి మరువలేనివి అని అన్నారు వారికి ముందు ముందు అండగా ఉంటానని అన్నారు. వారికి వారి కుటుంబాలకు, మరియు ఖమ్మం ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.ఖమ్మం ప్రజలందరికీ ఆ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు.

### మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డిని కలసి దసరా (విజయదశమి) శుభాకాంక్షలు తెలియజేసినకార్పొరేటర్, బిఎంసి ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్

తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి బ్యూరో :రంగారెడ్డి జిల్లా బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో, మహేశ్వరం నియోజకవర్గం మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి గారిని కలసి దసరా (విజయదశమి) శుభాకాంక్షలు తెలియజేసిన 28వ డివిజన్ కార్పొరేటర్,బిఎంసి ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్, కర్ణకోట నరేష్, అమడపురం రాజు గౌడ్, పవన్ కుమార్, కె. శ్రీ హర్ష, నారిమళ్ళ శ్రీనివాస్, శివ, కిట్టు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా ఆర్‌ఎస్‌ఎస్ పథ సంచలన్



ఇల్లంతకుంట - అక్టోబర్ 13 (తెలంగాణ పత్రిక) రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రారంభమై ఈ విజయదశమితో 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 సంవత్సరంలో అడుగు పెడుతున్న శుభ సందర్భంగా ఇల్లంతకుంట మండలకేంద్రంలో ఘనవేషధారి స్వయం సేవకులు పథసంచలన్ విజయదశమి ఉత్సవం, ఆయుధ పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చెరుకు పవన్ శర్మ ఇల్లంతకుంట మండలం బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ ఈ దేశం ఎంతో విశిష్టమైనదని సనాతన ధర్మం ఆత్యాధునికమైనదిగాను మరియు కాలానుగుణంగా నిత్య నూతనంగాను ఉంటుందని ఆర్ఎస్ఎస్ 1925లో ప్రారంభమై నేటికి ఒక సంస్థ 100 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం చాలా గొప్ప విషయమని దానిలో పాలుపంచుకోవడం నాకు చాలా ఆనందాన్నిస్తుందని హిందూ ధర్మాన్ని జాతీయ భవనాలను ముందుకు తీసుకువెళ్లడంలో ఆర్ఎస్ఎస్ చాలా బాగా పనిచేస్తుంది అని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి ప్రధాన వక్త మ్యాన రాంప్రసాద్ మాట్లాడుతూ ఈ దేశంలో ధర్మం నిజాయితీ జాతీయతా భావాలు సమాజంలోకి తీసుకెళ్లడంలో ఆర్ఎస్ఎస్ ముందుంటుందని, ఈ సంవత్సరంతో అహల్య భాయ్ హెూల్కర్ 300 వ జయంతి సందర్భంగా వారు చాలా పేద కుటుంబంలో జన్మించి చిన్న చిన్న సామ్రాజ్యాలతో ఒక పెద్ద సామ్రాజ్యాన్ని ఏర్పరిచారు అని . తన చిన్నతనంలోనే పెళ్లి చేసిన కారణంగా తాను తన జీవితంతో పాటు రాజ్యం పరిపాలన చేసుకుంటూ దానిలో ముఖ్యంగా కాశి దేవాలయాన్ని పునః ప్రతిష్ట చేయడంలో కీలకమైనది, తన జీవితంలో కొన్ని వందల ఆలయాలు పునరుద్ధరింపబడినవి అని అలాంటి వారిని గుర్తు చేసుకోవడం మంచిదని తెలిపారు. అలాగే డాక్టర్ జి 1925 విజయదశమి రోజున ఐదుగురు చిన్నపిల్లలతో తో ప్రారంభమై ఆర్ఎస్ఎస్ ఇప్పుడు 8 లక్షలకు పైగా స్వయం సేవకులతో 45 వేల సంఘస్థాన్ లతో 70 వేల శాఖలతో నడుస్తుందని. అలాగే ఆర్ఎస్ఎస్ బయట నుంచి చూసే వారికి అర్థం కాదని అది శాఖ ద్వారానే శాఖలో పాల్గొనడం ద్వారానే దాని పరి విధానము అర్థం అవుతుందని దానిని డాక్టర్ జి అలాగే రూపొందించారని ఎవరైనా ఆర్ఎస్ఎస్ వ్యతిరేకంగా అనుకున్నప్పుడు శాఖలో పాల్గొనాలని అప్పుడు సంఘం అర్థమవుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో బత్తిని ఆంజనేయులు, నార్ల రాంకిషన్, రవీందర్ రెడ్డి, బాలకృష్ణ, ధనుంజయ్, కిషన్, రాజు, లక్ష్మణ్, ఇల్లంతకుంట ఖండ కార్యకారిణి, ఇల్లంతకుంట స్వయంసేవకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న దాసరి ఉష





సుల్తానాబాద్,అక్టోబర్–13 (తెలంగాణ పత్రిక):సుల్తానాబాద్ మండలం గర్రేపల్లి గ్రామంలోని పలు వార్డ్ లు, బస్టాండ్ ఏరియా, అంబేద్కర్ చౌరస్తా ల వద్ద దుర్గాదేవిని దర్శించుకున్న పెద్దపల్లి నియోజకవర్గం నాయకురాలు దాసరి ఉష. పెద్దపల్లి ప్రతినిధి ఈ సందర్భంగా గ్రామ యువకులు ఉషకు స్వాగతం పలికి, శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పులి వెంకటేశం, నాగరాజు, సాయికృష్ణ, శివ,వికాస్, అభిలాష్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అవసరం లేని సమీకృత గురుకులాల ఏర్పాటుతో'

## ప్రభుత్వ పాఠశాలల మూసివేతకు కుటిలపన్నాగం...

### - ప్రభుత్వ పాఠశాలలనే బలోపేతం చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి ..

### - టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ డిమాండ్.

కేసముద్రం ప్రతినిధి, అక్టోబర్ 13( తెలంగాణ పత్రిక): ఆదివారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ మీడియాతో మాట్లాడుతూ... ప్రతి గ్రామంలో, ప్రతి తండాలో ఒక పాఠశాల కచ్చితంగా ఉండాలని ఒకవైపు ప్రభుత్వం చెబుతూనే మరోవైపు సమీకృత గురుకుల వ్యవస్థను తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింద ని , ప్రతి పాఠశాల పరిపూర్ణ విద్యను అందించగలిగితే ఆయా ప్రాంతాల విద్యార్థులు వేరే ప్రాంతానికి వెళ్లి చదువుకోవాల్సిన అవసరం రాదని, ఆయా ప్రాంతాల పాఠశాలలను మూసివేసే పరిస్థితులు కూడా రావని అన్నారు. పిల్లలు ఇంటి నుండి పాఠశాలకు వస్తే కుటుంబ సభ్యులతో ప్రేమానురాగాలతో కలిసి ఉంటారని బంధం గురించి ,తన బాధ్యతలు, నైతిక విలువలు , కష్టసుఖాల గురించి అవగాహన ఏర్పడి భవిష్యత్తులో ఒత్తిడి లేని సహజమైన జీవితాన్ని గడపడానికి దోహదపడుతుందన్నారు. చదువు పేరిట హాస్టళ్లకు వెళితే చదువు రావడం ఏమో గానీ, వాళ్ళకి వారి బాధ్యతలు తెలియక, విలువలు నేర్చుకోక సమాజంలో యాంత్రిక జీవనానికి అలవాటు పడతారని ఈ సమయంలో కుటుంబ సభ్యుల మధ్య బంధాలు బలహీనపడి భవిష్యత్తులో ఇది ఎన్నో దుష్పరిణామాలకు దారి తీస్తుందని, దీనివల్ల సమాజానికి కూడా అంతులేని నష్టం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. తల్లిదండ్రులకు అన్నం పెట్టడం లేదని ,ఆస్తి పంపకాల విషయంలో అన్నదమ్ములు నరికి చంపుకుంటున్నారనే అమానవీయ సంఘటనలను మనం రోజూ చూస్తూనే ఉన్నామనీ గుర్తు చేశారు. అంతేకాకుండా హాస్టల్ నిర్వహణ సక్రమంగా లేక పురుగు పట్టిన బియ్యంతో అన్నం వండడం , నాణ్యతలేని కూరగాయలతో కూరలు వండడం, ఇవి తిన్న విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరిగి దవాఖానాలో చేరి అవస్థలు పడిన సంఘటనలు కోకొల్లలన్నారు అన్ని గ్రామాల నుండి విద్యార్థులు ఈ గురుకులాల్లో చేరడం వల్ల ఆయా గ్రామాలలోని పాఠశాలలు మూతపడే ప్రమాదం ఉందని, మూతపడ్డ పాఠశాలలో కొత్తగా డీఎస్సీ నిర్వహించి ఎలా నింపుతారని ప్రశ్నించారు. కానీ ఇవే పాఠశాలల్లో ప్రాథమిక పాఠశాల అయితే తరగతికి ఒక ఉపాధ్యాయుని చొప్పున ఐదుగురు ఉపాధ్యాయులను, ఒక ప్రధానోపాధ్యాయున్ని, విద్యార్థుల సంఖ్య వంద దాటితే అదనపు ఉపాధ్యాయులను నియమించాలని మరియు ఉన్నత పాఠశాల అయితే సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయున్ని నియమించాలని, విద్యార్థుల సంఖ్యను బట్టి సబ్జెక్టులకు అదనపు ఉపాధ్యాయులను కూడా నియమించి ,పాఠశాలకు కావలసిన వనరులను సమకూరుస్తూ, మౌళిక వసతులను కల్పిస్తూ, నిరంతరం పర్యవేక్షిస్తుంటే ఈ పాఠశాలల్లోనే అద్భుతమైన ఫలితాలను రాబట్టవచ్చని సూచించారు. గత ప్రభుత్వం కులానికొక గురుకులాన్ని తీసుకొచ్చి కుల వ్యవస్థను పెంచి పోషించిందని ,విద్యార్థుల మధ్య అంతరాల్ని పెంచిందని, దీనివల్ల లాభం కంటే నష్టమే ఎక్కువ జరిగిందని ఆవేదనవ్యక్తంచేశారు. మన ఊరు మనబడి పేరిట పాఠశాలల అభివృద్ధికి పాటు పడుతున్నాం అని చెప్పుకుంటూనే చేసింది ఏమి లేదన్నారు. పాఠశాలల తీరు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారిందన్నారు. గత ప్రభుత్వం తీరును నిరసిస్తూ ఆ ప్రభుత్వాన్ని గద్దె దించి ఏరి కోరి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకున్నామని, తెచ్చుకున్న కాంగ్రెస్ ఉపాధ్యాయుల నియామకాలు చేపడుతున్నామని, పాఠశాలల



బలోపేతానికి కృషి చేస్తున్నామని చెప్పుకుంటూనే, దీర్ఘకాలంలో వాటి మూసివేతకే ప్రభుత్వం సిద్ధమవడం గర్హనీయం. ఇప్పటికైనా ప్రభుత్వం వాస్తవ పరిస్థితుల్ని ఆలోచించి గ్రామాలలో ఉండే పాఠశాలలను బలోపేతం చేయడం ద్వారానే విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుందనే వాస్తవాన్ని గ్రహించాలని, తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని సురేందర్ డిమాండ్ చేశారు.

### జి పి కార్మికులకు దసరా కానుకగా

# దుస్తులు అందించిన... పవన్

కేసముద్రం ప్రతినిధి, అక్టోబర్ 13( తెలంగాణ పత్రిక):కేసముద్రం మండలంలోనిసబ్ స్టేషన్ తండా గ్రామ పంచాయతీ వర్కర్లకు గత ఐదు సంవత్సరాలుగా దివంగత మాజీ సర్పంచ్ వెంకన్న తన సొంత ఖర్చులతో జిపి వర్కర్లకు నలుగురు కి ప్రతి విజయదశమి రోజున దసరాకు నూతన దుస్తులు వస్త్రాలు అందించేవారు. దురదృష్టవశాత్తు అకాల మరణంతో అతను లేని లోటును తన కుమారుడు గుగులో కార్తికేయ మరియు కుటుంబ సభ్యుల సహకారంతో జిపి వర్కర్లకు బాదావత్ పవన్ కళ్యాణ్ దంపతులు నూతన దుస్తులు అంది ఇవ్వడం జరిగింది. కావున అతడు లేని నోటును తన కుమారుడు గుగులోతు కార్తికేయ మరియు కుటుంబ సభ్యులు సహకారంతో గ్రామ పంచాయతీ సిబ్బందికి బాధావత్ పవన్ కళ్యాణ్ దంపతులు వెంకన్న లేని లోటును ఏ నాయకుడు కూడా



గుర్తించలేకపోయారని గ్రామపంచాయతీ సిబ్బంది పవన్ ను అడిగిన వెంటనే బాదావత్ పవన్ కళ్యాణ్ దంపతులు గ్రామపంచాయతీ సిబ్బంది కుటుంబాలకు నూతన వస్త్రాలు బహుకరించి వాళ్లకు తండా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

# విజేతలకు బహుమతులు అందజేత..

( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు అక్టోబర్ 13:దసరా పండుగ పురస్కరించుకుని మండలంలోని మునిగలవీడు శివారు పంతుల తండాలో గణేష్ యూత్ అధ్యక్షులు బద్రు ఆధ్వర్యంలో, కేవీఎల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సురేష్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోహన్ సహకారంతో క్రీడా పోటీలు నిర్వహించారు. 10వతరగతిలోపు విద్యార్థుల కోసం ప్రత్యేకంగా చదరంగం,క్యారమ్, జనరల్ నాలెడ్జ్ క్విజ్ పోటీలలో విజేతలు భూక్య నవీన్, బాణోత్ నరేష్, భూక్య చరణ్, బాణోత్ ఇందు, భూక్య మహేష్, అంగోతు వివేక్, భూక్య రిషిత, బోడ హరిణి, గుగులోత వెంకన్న లకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో బోడ భద్రు, బాణోత్ నరేష్,అభినవ్,ఆకాంక్ష, హారిక,దేవ్ సింగ్, నితిన్,అనిల్,వీరన్న గణేష్,సౌందర్య,పాల్గొన్నారు.



# 'బాటిల్' గరళం



మనం నిత్యావసర వస్తువు కన్నా మిన్నగా వినియోగించే నీళ్ల సీసా మన ఆరోగ్యాన్ని హరిస్తుందని, పర్యావరణానికి అనర్థం కలిగిస్తుందని తెలిస్తే కాళ్ల కింద భూమి ఒక్కసారిగా కంపించినట్లే ఉంటుంది. చిన్న పెద్ద, పిల్ల ముసలి అనునిత్యం ఉపయోగించే ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లు మోసుకొచ్చిన పెను ఉత్పాతాన్ని విడమర్చి యావత్ ప్రపంచాన్నీ ఉలికిపాటుకు గురి చేసింది బ్రిటీష్ మెడికల్ జర్నల్ అధ్యయనం. ప్రపంచ వ్యాప్తంగా నిమిషానికి పది లక్షల ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ల అమ్మకం జరుగుతోందని స్టడీ రిపోర్టు వెల్లడించింది. ఇది వ్యాపార టర్నోవర్ సంబంధిత లెక్క. ఒక వాటర్ బాటిల్‌లో మూడు లక్షల వరకు మైక్రో ప్లాస్టిక్ కణాలు ఉంటాయన్న కఠోర వాస్తవం కలవరపాటుకు గురి చేస్తుంది. మైక్రో ప్లాస్టిక్ కణాలు అనేక వ్యాధులకు కారకాలని వైద్య శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. వాటర్ బాటిల్ నీటిలో అత్యంత ప్రమాదకరమైన మైక్రో ప్లాస్టిక్‌లు, బిపిఎ వంటి రసాయనాలు విడుదలవుతూ ఉంటాయి. వీటిలో 90 శాతం నానో ప్లాస్టిక్ కణాలే. ఇవి మనుషుల్లో పునరుత్పత్తి హార్మోన్లు, థైరాయిడ్ హార్మోన్లు, రోగనిరోధక శక్తిపై తీవ్ర ప్రభావం చూపుతాయి. రక్తపోటు, గుండె, మధుమేహం, ఊబకాయంతో పాటు మానవ అవయవాలపై దాడి చేస్తాయి. అనాదిగా పంచ భూతాల్లో ఒకటిగా, ప్రాణాధారంగా భావించే నీరే గరళం కావడం ఆందోళన కలిగించే విషయం.ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లు పర్యావరణానికి, జీవకోటికి కలిగించే ఆపద అంతా ఇంతా కాదని బ్రిటీష్ మెడికల్ జర్నల్ పేర్కొంది. అమ్మకం జరుగుతున్న బాటిళ్లల్లో కేవలం 30 శాతమే రీసైక్లింగ్ అవుతుండగా, మిగతా 70 శాతం బాటిళ్లు భూమిలో, నీటిలో, ప్రకృతిలో కలిసి పోతున్నాయి. ప్లాస్టిక్ కణం నశించడానికి ఏళ్ల సంవత్సరాలు పడుతుందన్నది శాస్త్రవేత్తల హెచ్చరిక. ఈ లెక్కన వాటర్ బాటిళ్లు పర్యావరణానికి కలిగించే నష్టం ఊహించడానికి భయమేస్తుంది. మరో భయంకర నిజమేంటంటే ప్లాస్టిక్ బాటిల్స్ 600 మిలియన్ టన్నుల కార్బన్ డయాక్సైడ్‌ను విడుదల చేస్తున్నాయి. భూమి మీద కార్బన్ డయాక్సైడ్ మోతాదు ఎక్కువైతే మనుషులు, జీవరాశి బతకగలుగుతుందా? ప్రపంచ వ్యాప్తంగా నీటి సంరక్షణ మీద చర్చ జరుగుతోంది. నీటిని కాపాడుకోకపోతే భవిష్యత్తు ఉండదని ప్రమాద ఘంటికలు మోగిస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఒక వాటర్ బాటిల్‌ను నింపడానికి 1.39 లీటర్లు వృథా అవుతున్నాయన్న నిజం నీటి సంరక్షణ యజ్ఞానికి గండి కొడుతుంది. సముద్ర కాలుష్యానికి మొదటి కారణం ప్లాస్టిక్ వ్యర్థాలు కాగా రెండవ కారణం ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్. దీన్నిబట్టి వాటి ప్రమాదం తెలుస్తూనే ఉంది.ప్రజలకు రక్షిత తాగునీటిని ప్రభుత్వాలు అందించకపోవడం వల్లనే ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లు పుట్టుకొచ్చాయని బ్రిటీష్ మెడికల్ జర్నల్ అధ్యయనం కుండబద్దలు కొట్టింది. కుళాయి నీళ్లపై నమ్మకం లేకనే విరివిగా వాటర్ బాటిళ్లు వాడుతున్నారనీ తెలిపింది. పెట్టుబడిదారీ వ్యవస్థ, నయా–ఉదారవాద విధానాలు ప్రతిదాన్నీ మార్కెట్ చేస్తాయి. అపరిమిత లాభాలు, విచ్చలవిడి దోపిడీయే వాటి లక్ష్యం. ఆ వ్యవస్థను, విధానాలను పుణికిపుచ్చుకున్న పాలకులు తమ ప్రజలకు రక్షిత తాగునీటిని ఎందుకు అందిస్తారు? భారత్ వంటి పేద దేశంలో నీటిని అనివార్యంగా కొనుక్కోవాల్సిన అగత్యాన్ని సృష్టించారు. ఆ పూర్వరంగంలోనే కార్పొరేట్ కంపెనీల నీటి వ్యాపారం దేశాంతరాలు దాటుకొని దేదీప్యమానంగా వెలిగిపోతోంది. నీటి మార్కెట్‌లో బహుళజాతి సంస్థలు స్వైర విహారం చేస్తున్నాయి. ఆ సంస్థలకు ప్రభుత్వాలు రెడ్ కార్పెట్ పర్చి అన్ని విధాలా తోడ్పాటునిస్తున్నాయి. రైతులకు సాగునీరు ఇవ్వకపోయినా కార్పొరేట్ కంపెనీలకు మాత్రం రిజర్వాయర్లు, కాల్వల నుంచి నీటిని సరఫరా చేస్తున్నాయి. పలు అంటు వ్యాధులకు, కిడ్నీ రోగాలకు, క్యాన్సర్లకు నీటి కాలుష్యం కూడా ఒక కారణం. రక్షిత తాగునీటిని ప్రభుత్వాలు ప్రజలకు అందిస్తే ప్రజల ఆరోగ్యానికి అదే పెద్ద ఉపకారం. పర్యావరణ కాలుష్యాన్ని, వాతావరణ మార్పులను, భూతాపాన్ని కొంతైనా తగ్గించేందుకు పరిష్కారం అదే. వాతావరణ మార్పులపై గొంతు చించుకునే పెట్టుబడిదారి దేశాలు ప్రజల రక్షిత తాగునీటిపై, కాలుష్య నివారణపై దృష్టి సారించాల్సిన అనివార్యతను బ్రిటీష్ మెడికల్ జర్నల్ చాటుతోంది.

# ఆయిల్‌పామ్‌పై ఆసక్తి



జగిత్యాల: రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తున్న క్రమంలో జిల్లాలోని చాలామంది రైతులు ఈ పంటవైపు మళ్లుతున్నారు. జిల్లాలో నాలుగు సంవత్సరాల్లో 32,587 ఎకరాల్లో ఆయిల్‌పామ్ మొక్కలు నాటాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకోగా ఇప్పటివరకు 1,660 మంది రైతులు 4,114 ఎకరాల్లో నాటారు. ఈ సంవత్సరం నర్సరీల్లో పెరిగిన మొక్కల లభ్యత ఉండటంతో జనవరి, ఫిబ్రవరి వరకు కూడా పెద్దఎత్తున మొక్కలను నాటే అవకాశముంది. తొలి సంవత్సరం నాటిన మొక్కలు ప్రస్తుతం గెలకు వస్తుండగా త్వరలోనే కాపు కూడా వచ్చే అవకాశముంది. ఆయిల్‌ఫెడ్ నుంచి అనుమతి పొందిన లోహియా ఎడిబుల్ ఆయిల్ కంపెనీ జిల్లాలోని గొల్లపల్లి మండలంలో నర్సరీని ఏర్పాటుచేసి మొక్కలను రైతులకు అందిస్తోంది. యశ్వంతరావుపేట వద్ద గానుగ పరిశ్రమను ఏర్పాటు చేయనుండగా ఉమ్మడి జిల్లాలో మరో రెండుచోట్ల క్రషింగ్ యూనిట్లను నెలకొల్పనున్నారు. ఆయిల్‌పామ్ సాగుకు డ్రిప్, మొక్కలు, నిర్వహణ ఖర్చు తదితరాలకు హెక్టారుకు రూ.50 వేల వరకు రాయితీని నాలుగేళ్లలో ఇవ్వనుండగా ఈ మొత్తాన్ని సకాలంలో విడుదల చేయాలి. క్రషింగ్ యూనిట్ల ఏర్పాటు, ధరస్థిరత్వం ఉండాలని బొంకూరు రైతు దామోదర్‌రావు, అబ్బాపూర్ రైతు రమణారావు తదితరులు కోరారు. మనప్రాంత రైతులకు సాగు అనుభవం లేని పంట కాబట్టి భారత ఆయిల్‌పామ్ పరిశోధనసంస్థ, కంపెనీ శాస్త్రవేత్తలు, ఉద్యాన, వ్యవసాయశాఖ ల అధికారులు రైతుల తోటలను ఎప్పటికప్పుడు సందర్శించి పురుగులు, తెగుళ్ల నిరోధం, మొక్కల ఎదుగుదలను, అంతరపంటల సాగును తెలుపుతున్నట్లు కంపెనీ సాంకేతిక సలహాదారు డాక్టర్ వై.ఎస్. రంగనాయకులు పేర్కొన్నారు. ప్రస్తుతం వస్తున్న తొలి గెలలను తొలగించి

# తరగతుల ప్రారంభానికి మోక్షమెప్పుడో?

ధర్మపురి:ధర్మపురి పట్టణంలో గిరిజన ఆశ్రమ పాఠశాల, వసతిగృహాల నిర్వహణకు ఆటంకం ఎదురవుతోంది. గతేడాది రూ.1.70 కోట్ల వ్యయంతో భవనం నిర్మించి ప్రారంభించారు. ఈ ఏడాది విద్యా సంవత్సరంలో ఏర్పాటుకు అధికారులు సన్నాహాలు చేసినా.. ఈ భవనాన్ని గుత్తేదారు అప్పగించమని తేల్చి చెప్పడంతో ప్రక్రియకు అడ్డంకి ఏర్పడింది. గుత్తేదారుకు సగం వరకు మాత్రమే బిల్లులు రావడం, మిగిలిన డబ్బులు రాకపోవడంతో ఏర్పాటు ప్రక్రియలో అనిశ్చితి కొనసాగుతోంది. ధర్మపురికి గిరిజన ఆశ్రమ పాఠశాలను మంజూరు చేస్తూ.. 2023 ఏప్రిల్‌లో ఉత్తర్వులు (ఆర్‌సీ నెం.5684/బి2/2023) వెలువడ్డాయి. దీంతో సంబంధిత అధికారులు వసతులు, సౌకర్యాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నూతనంగా నిర్మించిన భవనంలో 3 నుంచి 10 వరకు తరగతులను నిర్వహించేందుకు ప్రతిపాదలను పంపించగా.. ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చాయి. ఈ ఏడాది ప్రారంభించడానికి సిద్ధపడినా.. గుత్తేదారు అడ్డుపడ్డారు. జిల్లాలో ఇప్పటివరకు బీర్‌పూర్ మండలంలోని తాళ్లధర్మారం, మంగెళ, రాయికల్ మండలంలోని బోర్నపెల్లిల్లో గిరిజన



ఆశ్రమ పాఠశాలలున్నాయి. ధర్మపురితో నాలుగో గిరిజన ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేసినట్లవుతుంది. త్వరితగతిన గుత్తేదారుకు డబ్బులు చెల్లించి ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. వచ్చే విద్యా సంవత్సరం తప్పకుండా ధర్మపురిలో గిరిజన ఆశ్రమ పాఠశాల తరగతులను నిర్వహించేందుకు కృషి చేస్తాం. ఈ ఏడాది ప్రారంభంలో కొంత సమస్యలు ఎదురయ్యాయి. ఇదే భవనంలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటాం.

# పీజీ కోర్సుల మంజూరుకు సన్నాహాలు

గోదావరిఖని : సింగరేణి సంపూర్ణ సహకారంతో గోదావరిఖనిలో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటుతో రామగుండం పారిశ్రామిక ప్రాంతం మెడికల్ హబ్‌గా మారింది. 2022 ఆగస్టు 25న ఖనిలో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటుకు జాతీయ వైద్య కమిషన్ అనుమతి ఇవ్వడంతో.. అదే ఏడాదిలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సర ప్రవేశాలు చేపట్టారు. 2024–25 విద్యా సంవత్సరంలో ఎంబీబీఎస్ మూడో బ్యాచ్ ప్రవేశాలు సైతం దాదాపుగా పూర్తయ్యాయి. ఎంబీబీఎస్‌లో అత్యుత్తమ ఫలితాలతో తరగతుల నిర్వహణ గాడిన పడడంతో తాజాగా పీజీ కోర్సుల మంజూరుకు ప్రయత్నాలు తీవ్రమయ్యాయి. 50 సీట్ల సామర్థ్యంతో నర్సింగ్ కళాశాల నిర్వహణకు అనుమతి లభించింది. పీజీ కోర్సులు మంజూరైతే రామగుండం ప్రాంతంలో వైద్య విద్యలో మరో ముందడుగు పడనుంది. సింగరేణి సహకారంతో సుమారుగా రూ.542 కోట్లతో చేపట్టిన ప్రభుత్వ వైద్య కళాశాలతోపాటు వసతి గృహాలు, ఇతర భవనాల నిర్మాణాలు చేపట్టగా అందులో వైద్య విద్య పీజీ కోర్సులకు సంబంధించి విద్యార్థుల వసతి గృహాలు, లెక్చర్ హాల్స్ నిర్మాణాలు సైతం చేపట్టారు. దీంతో పీజీ కోర్సులు మంజూరైనా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయాల్సిన అవసరముండదు. సాధారణంగా వైద్య




కళాశాల ఏర్పాటుతో దానికి అనుబంధంగా నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేస్తుంటారు. దీనిలో భాగంగానే గోదావరిఖనిలో నర్సింగ్ కళాశాల ఏర్పాటునకు ప్రభుత్వం ఆమోదం తెలపడంతోపాటు ప్రత్యేక భవన నిర్మాణానికి స్థలాన్ని సైతం కేటాయించారు. భవన నిర్మాణంలో జాప్యం నెలకొనే సూచనలు కనిపిస్తున్నాయి.

# అధికార యంత్రాంగం.. సర్వేలో నిమగ్నం



పెద్దపల్లి :ప్రతి కుటుంబానికి యూనిక్ సంఖ్యతో స్మార్ట్ కార్డు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ప్రయోగాత్మకంగా నియోజకవర్గానికి రెండు ప్రాంతాలను ఎంపిక చేశారు. జిల్లాలో మున్సిపాలిటీల్లోని మూడు వార్డులు, పంచాయతీల్లో మూడు వార్డుల్లో ఇంటింటికి వెళ్లిన సర్వే బృందాలు.. కుటుంబాల్లోని సమగ్ర సమాచారాన్ని సేకరించారు. మూడు రోజులుగా ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేస్తున్నారు. కంప్యూటీకరణ పనులను పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదించే పనిలో నిమగ్నమయ్యారు. జిల్లాలో ఆరు వార్డుల్లో ప్రభుత్వ లెక్కల ప్రచారం 1,127 గృహాలు ఉండగా 2,042 గృహాలు ఉన్నట్లు సర్వేలో తేలింది. బంధువుల ఇళ్లకు వెళ్లడం, అందుబాటులో లేనివారి ఇళ్లకు మరోసారి వెళ్లారు. నిర్దేశిత సమాచారంలోని వివరాలు తప్పులుంటే నిర్ధారించుకొని వాటిని ఫారం–1లో నమోదు చేశారు. పిల్లలకు పెళ్లిళ్లు కావడం, ఇప్పటి వరకు రేషన్‌కార్డు లేకపోవడం తదితర కారణాలతో ఉన్న వారిని ఫారం–2లో నమోదు చేస్తున్నారు. రామగుండం నియోజకవర్గంలో పాలకుర్తి మండలం గుడిపల్లిలో 210, రామగుండం మున్సిపాలిటీలోని 48వ వార్డులో 870, ముత్తారం మండలం దరియాపూర్‌లో 150, మంథని మున్సిపాలిటీ 13వ వార్డులో 379, పెద్దపల్లిలో సుల్తానాబాద్ మండలం దుబ్బపేట 212, పెద్దపల్లి మున్సిపాలిటీ 24 వార్డులో 321 గృహాలున్నాయి. ఇంటింటి డిజిటల్ సర్వేలో కుటుంబ యజమానికిగా మహిళను తీసుకున్నారు. ఆధార్ కార్డు, చరవాణి, పుట్టిన తేదీ, కుటుంబ సభ్యులు, వారి బంధుత్వాన్ని పొందుపరుస్తున్నారు.

## అంత్యక్రియలకు కూచూరు గ్రామ ప్రజాప్రతినిధుల ఆర్థిక సహాయం

తెలంగాణ పత్రిక ప్రతినిధి 13 మహబూబ్నగర్ జిల్లా నవ పేట మండల పరిధిలోని కూచూర్ గ్రామంలో బ్యాటరీ ఎల్లయ్య కొన్నాళు ్గా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న అనగా ఆదివారం ఉదయం 11 గంటలకు మరణించాడు. విషయం తెలుసుకున్న గ్రామ ప్రజాప్రతినిధులు ఎల్లయ్య కుటుంబ సభ్యులకు తమ వంతు సహాయంగా 3000 ల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పిట్టల రవి వీర బోజా చారి కారులు అనంతయ్య తలారి రాములు రామస్వామి గౌడ్, ప్రభాకర్ గౌడ్ ఎల్లయ్య సమక్షంలో బ్యాగరి ఎల్లయ్య కుమారునికి 3000 రూపాయలు అందజేశారు.



## నిజామాబాద్ నగరంలో పున ప్రారంభమైన విజయ్ హాస్పిటల్

నిజామాబాద్ టౌన్ అక్టోబర్ 13 ( తెలంగాణ పత్రిక )నిజామాబాద్ నగరంలో ఖలీల్ వాడి లో గల విజయ్ హాస్పిటల్ ఆదివారం పున ప్రారంభమైంది. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై హాస్పిటల్ ని పున ప్రారంభించారు. ఎంతో పేరు ప్రఖ్యాతలు గల విజయ్ హాస్పిటల్ రీనోవేషన్ పనులు పూర్తి చేసుకొని, జిల్లా ప్రజలకు అందుబాటులోకి రావడం సంతోషం దాయకమని, ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ వి. సురేష్ కుమార్, గైనకాలజిస్ట్ డాక్టర్:వి పద్మజ, నిరో ఫిజీషియన్ డాక్టర్:వి. విష్ణువర్ధన్, డాక్టర్:సాధన ఓజ్జల, నగరానికి



చెందిన ప్రముఖ వైద్యులు ,హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భవానీ సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గాదేవి శోభాయాత్ర





రాయికల్ అక్టోబర్ 13(తెలంగాణ ప్రతిక)రాయికల్ పట్టణంలోని శ్రీ భవాని సేవా సమితి ఆధ్వర్యంలో 14 సంవత్సరం శ్రీ దుర్గా దేవి శరన్న ప్రోత్సవాలను శ్రీ మునుగోటి సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా దసరా రోజు అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేసి అనంతరం షమీ పూజ చేశారు . సాయంత్రం అమ్మవారి శోభాయాత్రలో భాగంగా స్థానిక బస్టాండ్ లో మహిషాసురుని సంహరణ ఎస్ఐ సుధీర్ రావు చేతులమీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భవానీ సేమ సమితి సభ్యులు, భవాని దీక్ష స్వామి లు , మాతలు, భక్తులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

రాయికల్ అక్టోబర్ 13(తెలంగాణ ప్రతిక) గ్రామంలో ప్రజలపై దాడులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు రాయికల్ జగిత్యాల ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన చేపడతారు. రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో గత కొన్ని రోజులుగా ఏ పండగ జరిగిన ఒక కులానికి చెందిన యువకులు గ్రామస్తులపై దాడులకు పాల్పడుతూ భయాందోళనకు గురి చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. వారిని ప్రశ్నించిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. పోలీసులు దాడులకు పాల్పడుతున్న వారిపై కేసులు



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- ఆహ్లాదకరమైన ఆటల పోటీలు నిర్వహణ.**

హుజూర్ నగర్ రూరల్,/ లింగ గిరి/ అక్టోబర్ 13( తెలంగాణ పత్రిక ప్రతినిధి):దసరా పండుగ సందర్భంగా హుజూర్నగర్ పట్టణానికి చెందిన 1987 -88 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. పూర్వ విద్యార్థులు సరదాగా కలిసి మండలంలోని లింగగిరి గ్రామంలో శ్రీ వాసవి మాత రైస్ మిల్ లోని ఇండోర్ స్టేడియంలో క్రికెట్ మ్యాచ్లు నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా ఒకరినొకరు పలకరించుకొని ఆనందంగా గడిపారు. అనంతరం పిఈటిలు మైసయ్య , దేవి శెట్టి రవి ల పర్యవేక్షణలో కెప్టెన్లుగా పెండ్యాల నాగరాజు, కుక్కడపు కోటేశ్వరరావు టీంలుగా ఏర్పడి ఉత్సాహంగా క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగింది. అనంతరం విజేతలకు శ్రీ వాసవి మాత రైస్ మిల్ పార్ట్నర్ బోనాల శ్రీనివాసరావు చేతులమీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ నాగేంద్రబాబు, విజయ్ కుమార్, ఆనంద్ కుమార్, రూపేష్ కుమార్, రమేష్, రవీంద్ర, దూళిపాల శ్రీనివాస్, జానీ పాషా, కనకాంబర్, సైదులు, వెంకట్రావు, విజయశంకర్, పెంటయ్య, శ్రీనివాస్, సాయిబాబా, సత్యనారాయణ, శ్రీకృష్ణ, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఉపాధ్యాయునికి ఘనసన్మానం

రాయికల్ అక్టోబర్ 13 (తెలంగాణ ప్రతిక)రాయికల్ మండలం లోని రామాజీ పేట్ గ్రామానికి చెందిన వడకాపురం సత్య వంశీ ఇటీవల వెలువడిన డీఎస్సీ ఫలితాలలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా కొలువు సాధించాడు.కాగ గ్రామానికి చెందిన రెడ్డి సంఘం సభ్యులు ప్రభుత్వ కొలువు పొందిన సత్య వంశీ ని ఘనంగా సన్మానించారు.పట్టుదలతో చదువులు రాణించి గ్రామం నుండి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించడం పట్ల ఆయనను సంఘ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు అయిండ్లేని రాజరెడ్డి,గుజ్జుల కిరణ్ రెడ్డి అంబల్ల భూమారెడ్డి,అయిండ్లేని కృష్ణారెడ్డి,బేతి మల్లారెడ్డి,కుర్మ వినోద్,సనోథ్,అయిండ్లేని రాజు,అయిండ్లేని భరత్,ఇద్దం మహిపాల్



రెడ్డి,అంబల్ల శశి, సూర సాయి కుమార్,చల్ల మహేందర్,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న దాసరి ఉష

సుల్తానాబాద్,అక్టోబర్-13 (తెలంగాణ పత్రిక): సుల్తానాబాద్ మండలం గర్రేపల్లి గ్రామంలోని పలు వార్డ్ లు, బస్టాండ్ ఏరియా, అంబేద్కర్ చౌరస్తా ల వద్ద దుర్గాదేవిని దర్శించుకున్న పెద్దపల్లి నియోజకవర్గం నాయకురాలు దాసరి ఉష.ఈ సందర్భంగా గ్రామ యువకులు ఉషకు స్వాగతం పలికి, శాలువాలతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పులి వెంకటేశం, నాగరాజు, సాయికృష్ణ, శివ,వికాస్, అభిలాష్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## అమ్మవారి నిమజ్జన శోభాయాత్ర

నిజామాబాద్ టౌన్ అక్టోబర్ 13 ( తెలంగాణ పత్రిక ) ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో శ్రీ దుర్గా దేవి సేవా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 9రోజుల పాటు ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించటం జరిగింది నేడు అమ్మ వారి నిమజ్జన శోభాయాత్ర కార్యక్రమం బాసర్ గంగానది వరకు కోనసాగింది అనంతరం అమ్మవారి నిమజ్జనం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు దుర్గా దేవి సేవా ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా విజయదశమి వేడుకలు..

పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్-13 (తెలంగాణ పత్రిక): పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా విజయ దశమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. గ్రామాల్లో పట్టణాల్లో ప్రజలు ఆనందోత్సవాలతో వేడుకలు నిర్వహించుకున్నారు. తొమ్మి రోజుల పాటు వివిధ అలంకారాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయదశమి రోజు శమీ పూజ ఆయుధ పూజ, వాహనాలకు పూజలు నిర్వహించారు. ఒకరికొకరు జమ్మి ఆకు ఇచ్చిపుచ్చుకుని, ఆత్మీయ ఆలింగానాలు చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలు ప్రాంతాల్లో రావణాసురుని దహన కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహించారు. విజయదశమి దసరా పర్వదినం సందర్భంగా సుల్తానాబాద్ మండలంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే విజయ రమణారావు స్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా వేడుకల్లో భాగంగా పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ మమతా రెడ్డి ఆధ్వర్యంలో శమీపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని పూజలు నిర్వహించారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు ఆధ్వర్యంలో దసరా



సంబరాలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే విజయ రమణారావు పాల్గొని శమీ పూజ నిర్వహించి, రావణాసురుని దహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి, సుల్తానాబాద్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## కోమటిపల్లి లో రావణ దహనం..

( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి అక్టోబర్ 13: మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం కోమటిపల్లి గ్రామంలో దసరా ఉత్సవాల పురస్కరించుకొని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం రావణ దహనం నిర్వహించారు. దీనికి పార్టీ మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేశం లు హాజరై రావణ దహనం కోసం విగ్రహానికి నిప్పంటించారు.ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ..చెడుపై మంచి విజయం సాధించడమే దసరా అన్నారు.యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో నాయకులు అజయ్ మహేందర్ రాజు సుధాకర్ శేఖర్ ప్రసాద్ యాకయ్య మహేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఘనంగా దసరా శమీ పూజ వేడుకలు

తుంగతుర్తి : అక్టోబర్ 13. తెలంగాణ పత్రిక ప్రతినిధి: తుంగతుర్తి మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతా రామచంద్ర స్వామి దేవాలయం వద్ద శనివారం రోజున ఏర్పాటు చేసిన దుర్గా దేవి విగ్రహం వద్ద కు భక్తులు డప్పు చప్పుల్ల తో వూరేగింపు తో వచ్చారు. దుర్గా దేవి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన శమీ పూజ వేడుకల్లో సంకినేని రవీందర్ రావు సంకినేని వరుణ్ రావు దసరా వేడుకల్లో పాల్గొని వారు మాట్లాడుతూ అమ్మ వారి అగ్రహంతో ప్రజలందరు ఆయువు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు అనంతరం జమ్మి ఆకు తెంచు కొని బంధువులకు స్నేహితులకు ఇచ్చి ప్రజలకు శుభాకాంక్షలు తెలియచేసారు. అనంతరం ప్రజలందరూ గ్రామ శివారులోకి వెళ్లి పాల పిట్టను చూసి శమీ పూజ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.



## ఘనంగా నిమజ్జన శోభాయాత్ర

గంగాధర తెలంగాణ పత్రిక అక్టోబర్ 13 గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో దుర్గామాత సేవ సంస్థ ఆధ్వర్యంలోఆధ్వర్యంలో 9రోజుల పాటు ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించటం జరిగింది దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర కార్యక్రమం శివ భక్త మార్కండేయ దేవాలయం నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భజన పాటలతో కోలాటాలతో దాండియా ఆడుతూ వాడ వాడ తిరుగుతూ చెరువు వరకు కోనసాగింది అనంతరం అమ్మవారి నిమజ్జనం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## మరణించిన బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన బాల్యమిత్రులు

నర్సంపేట అక్టోబర్ 13( తెలంగాణ పత్రిక ప్రతినిధి) చెన్నారావుపేట. సిద్దార్థ విద్యా సంస్థల 2004 పదవ తరగతి, మిత్ర బృందం,మా తోటి మిత్రుడు మండల రమేష్ తండ్రి మండల మల్లయ్య రోడ్డు ప్రమాదంలో,బైక్ ఆక్సిడెంట్ తో మరణించారు.ఆ కుటుంబానికి పదవ తరగతి మిత్ర బృందం పరామర్శించి రమేష్ కుటుంబానికి 26500/- ఆర్థిక సహాయం అంద చేయడం జరిగింది.వారు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మిత్రులందరికీ ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుంకరి సంతోష్ రెడ్డి,మొగిలి వెంకటరెడ్డి,కడారి రమేష్,పోలపోయిన పవన్,ఆయాన్,బోదాసు పూర్ణచందర్,దయ్యాల సదానందం,పల్లకొండ కుమారస్వామి,ఆరే రాజు,ఫయాస్,అరుణ్ రాజు,కేంచ అనిల్,కుండే నరేష్,చిట్టె కుమార్,మేకల



రాజశేఖర్,కొంకాల గౌతమ్,సిద్ద రమేష్,చీర రమేష్,హంస రమేష్,గుంజే అశోక్,బానోత్ మోహన్,బానోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థినులకి ఘన సన్మానం

తెలంగాణ పత్రిక అక్టోబర్ 13 పెబ్బేర్ అంబేద్కర్ కాలనీ విద్యార్థినులకు గాడిమూడి సోనీ %ఐ/శీ% గాడిమూడి శ్రీను మరియు సిద్ది సౌమ్య %ఐ/శీ% సిద్ది రాములు మెడికల్ కాలేజ్లో సీటు సాధించారు ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం కమిటీ- పెబ్బేరు వారి ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్




అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మరియు రెండవ వార్డు కౌన్సిలర్ అక్కమ్మ, మాజీ వార్డు మెంబర్ %వీ% రాములు,మాజీ యువజన సంఘం అధ్యక్షుడు గంధం ఉత్తమ్ కుమార్ వివిధ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగస్తులు విద్యార్థిని విద్యార్థులు కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## విజయదశమి (దసరా) ఆయుధ పూజకు ప్రజలకు జమ్మి చెట్టును అందించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య



నర్సంపేట అక్టోబర్ 13( తెలంగాణ పత్రిక ప్రతినిధి) వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామ వాస్తవ్యులు జాతీయ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య మాట్లాడుతూ కొన్ని వేల సంవత్సరాల నుండి మా గ్రామంలో జమ్మి చెట్టు లేక రజకుల సంఘం కుల పెద్దలు వట్టే వాగు చెరువు కట్టలు గుట్టలు తిరిగి జమ్మి రెమ్మలు కొమ్మలు తెచ్చి నాటితే పెద్దలు పూజలు చేసేవారు. కానీ నా మనసు గోచరించి జమ్మి చెట్టు అందుబాటులో ఉండాలని నాడు జమ్మి మొక్క నాటడం జరిగింది. నేడు జమ్మి చెట్టు ప్రజలకు పూజ కొరకు అందిస్తున్నందుకు నాకు సంతోషంగా ఉంది. ఇంకా భావితరాలకు ఉపయోగపడడం కోసం వట వృక్షం కావాలని భగవంతుని వేడుకొని ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రముఖులకు దసరా శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ జర్నలిస్ట్



బాన్సువాడ ఆర్ సి తెలంగాణ పత్రిక (అక్టోబర్ 13) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డిని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ ను అంతేకాకుండా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డిని కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం బరంగ్ ఏడ్గి గ్రామ పెద్దలు, నాయకులతో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్, డా. బాబు జగ్జీవన్ రాం యువజన సంఘం బాన్సువాడ డివిజన్ అధ్యక్షులు కాదేపురం గంగారాం ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బాన్సువాడ నియోజకవర్గానికి పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాసుల బాలరాజ్ రెండు కండ్లలాంటి వారని అన్నారు. ప్రముఖులను కలిసిన వారిలో బరంగ్ ఏడ్గి గ్రామ పెద్దలు హవగిరిరావు దేశాయ్, దేవానంద్ దేశాయ్, గోండ్ల శ్రీనివాస్, హెుక్నారి కామప్ప, పసుపుల రమేష్, ఇందూరి లక్ష్మన్, మేత్రి నాగుగొండ, గోండ్ల రాజు, మొండికారి కామప్ప, బెల్కొని గంగారాం, నల్లి లక్ష్మన్, మానప్ప గారి రమేష్, బోయి లాలయ్య హట్కరి దశరథ్, క్యాదెని లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో జోరుగా బెల్టు దందా..!

- పుట్టగొడుగుల్లా బెల్టు దుకాణాలు..?
- నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు
- పచ్చని సంసారంల్లో మద్యం చిచ్చు..
- మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు..!



తెలంగాణ పత్రిక రిపోర్టర్ మధుకర్ ములుగు/కన్నాయిగూడెం:-పల్లెల్లో బెల్టు షాపులు జోరుగా సాగుతున్నాయి. పల్లెలు, మారుమూల గ్రామాలు మత్తులో మునిగిపోయాయి. గ్రామీణ ప్రాంతాల్లో బెల్టు షాపు పుట్టగొడుగుల్లా లు పుట్టుకొస్తున్నాయి. నిబంధనలకు విరు ద్ధంగా బెల్టుషాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయి స్తున్నారు. చాలా మంది బెల్టు షాపుల నుంచి మద్యం కొను గోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కాపురాలు వీదీపాలవుతున్నాయి. కన్నాయిగూ డెం మండలంలో బెల్టుషాపులు బహిరంగానే నడుస్తున్నాయి. లైసెన్స్ ఉన్న వైన్ షాపుల నుంచి బెల్టుషాపులకు వందల సంఖ్యలో మద్యం బాటిళ్లు తరలిస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొంటున్నాయి. సంబంధిత ఎక్సైజ్ శాఖ కనుసన్నల్లో బెల్టుషాపుల నిర్వహణకు ప్రోత్సాహం ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాలు, తాండాల్లో బెల్టుషాపుల జోరు కొనసాగి జనం మత్తులో చిత్తవుతున్నారు. ఒకవైపు స్వయం ఉపాధితో గుడుంబా మానేసిన వారికి ప్రభుత్వం జీవనోపాధి కల్పిస్తుంటే మరోవైపు బెల్టుషాపులు నిర్వహకు లు విచ్చలవిడిగా విక్రస్తున్నారు. అధికార యంత్రాంగం చర్య లు తీసుకోవడంలో విఫలమవుతోంది.

### పచ్చని సంసారాల్లో చిచ్చు..

మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతోంది. ఊరూరా బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా దర్శనమిస్తున్నాయి. దీంతో పొద్దం తా పనిచేసి సంపాదించిన సొమ్మును మద్యానికి వెచ్చిస్తూ కుటుంబాలను వీధిన పడుతున్నారు. గ్రామాల్లో బెల్టాపులు నిర్వహిస్తుండటంతో యువత పెడదారి పడుతోన్నారు. ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### పేరుకే కిరాణాలు.. అమ్మేది మద్యమే..!

మండల వ్యాప్తంగా కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మద్యం వ్యాపారం చేస్తున్నారు. పెద్ద పెద్ద ఫ్రిజ్ లను సొంత ఇళ్లలో పెట్టుకుని మరీ విక్రయిస్తున్నారు. వైన్ షాపుల యజమానులు ఆటోల ద్వారా ఊరూరా మద్యం సరఫరా చేస్తున్నారు. నిత్యం తమకు కేటాయించిన గ్రామాలకు ఆటోల్లో పంపిస్తుంటారని, మద్యం మత్తులో అర్ధరాత్రి



వరకు హంగామా చేస్తూ ఇంటి మధ్యలో గొడవకు దిగుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రతి గ్రామంలో బెల్టుషాపుల్లో మద్యం విక్రూయాలు ఎరులైపారుతోంది.

### ఎక్సైజ్ సిఐ వివరణ..

తెలంగాణ పత్రిక విలేకరి ఎక్సైజ్ సీఐ రామకృష్ణను చరవాణిలో వివరణ కోరగా..గ్రామాల్లో బెల్టుషాపులు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామని, బెల్ట్ షాపులపై తనిఖీలు నిర్వ హిస్తున్నామన్నారు.

# ఈత కల్లులో పోషకాలు అధికం..

- మితంగా కల్లు సేవనం ఆరోగ్యానికి మంచిదంటున్న నిపుణులు..!

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 13, (తెలంగాణ పత్రిక):అన్ని వయసుల ప్రజలు చాలా మంది కల్లును ఇష్టంగా తాగుతారు. అయితే కల్లు తాగటం మంచిదని కొందరు, మంచిది కాదని మరి కొందరు వాదిస్తారు. ఈ క్రమంలో కల్లు తాగటం మంచిదేనా.!? దీని వలన ప్రజల ఆరోగ్యంలో వచ్చే మార్పులు ఏమిటి.!? అనేది ఇక్కడ తెలుసుకుందాం. కల్లు ఆరోగ్యానికి మంచిదే.! కానీ కల్లును మితంగా తీసుకున్నప్పుడే అది ఆరోగ్యానికి మంచి ప్రయోజనాలను ఇస్తుందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.

### - కల్లులో ఫ్రీ రాడికల్స్ నిరోధించే శక్తి

కల్లులో యాంటీ ఆక్సిడెంట్ లు అధికంగా ఉన్నాయి. ఇవి మనలను ఫ్రీ రాడికల్స్ నుండి కాపాడతాయి. కల్లులోఉండే పోషకాలు మన ఆరోగ్య రక్షణకు దోహదం చేస్తాయి. క్యాన్సర్, గుండె జబ్బులకు కారణమయ్యే ఫ్రీ రాడికల్స్ ను నిరోధిస్తాయి. ఈతకల్లులో విటమిన్ సి, విటమిన్ బి1, రిబోఫ్లావిన్ ఉన్నాయి. కల్లులో ఉండే యాంటీఆక్సిడెంట్లు మన ఆరోగ్యాన్ని కాపాడుతాయి.

### - కల్లులో మన శరీరానికి కావాల్సిన అద్భుత పోషకాలు

కల్లు విటమిన్ బి, విటమిన్ సి, పొటాషియం, ఐరన్, జింక్, మాగ్నీషియం వంటి విభిన్న పోషకాలతో నిండి ఉంటుంది. తాటి కల్లు ఎలక్ట్రోలైట్‌లను సమృద్ధిగా కలిగి ఉండటంతో, ఇది శరీరంలో న్యూట్రియంట్‌లను సంతులనం చేయడంలో సహాయపడుతుంది. కల్లులో ప్రోబయోటిక్స్ ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. కల్లులో ఎసిటిక్ యాసిడ్ బ్యాక్టీరియా, లాక్టిక్ యాసిడ్ బాక్టీరియాలు ఉంటాయి. ఇది మీ గట్ ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి.

### - పాలిచ్చే తల్లులకు పాల ఉత్పత్తి పెంచే పానీయం కల్లు

ఈతకల్లు పాలిచ్చే తల్లుల్లో పాల ఉత్పత్తిని మెరుగు పరచటానికి దోహదం చేస్తుంది. తల్లి పాలు శిశువులకు ఉత్తమ ఆహారం, ఇది పోషకాలను, రోగనిరోధక శక్తిని అందిస్తుంది. ఈతకల్లు ప్రొలాక్టిన్, ఆక్సిటోసిన్ హార్మోన్లను ప్రేరేపించడం ద్వారా తల్లుల్లో పాల ఉత్పత్తి పెరుగుతుంది. అంతేకాదు పాల నాణ్యత కూడా పెరుగుతుంది.

### - కల్లుతో ఒత్తిడికి చెక్

కల్లు ప్రజల లోని ఒత్తిడి స్థాయిలను తగ్గించటంలో కీలకంగా పని చేస్తుంది. కల్లులో పొటాషియం ఉంటుంది, ఇది రక్తపోటు, నరాల సంకేతాలను నియంత్రించడంలో ఎంతో సహాయపడుతుంది. పొటాషియం ప్రజల రక్త నాళాలు, నరాలనకు సంబంధించి సమస్యల నివారణకు ఉపయోగపడుతుంది.



### - కల్లు సేవణంతో కంటి ఆరోగ్యం

కల్లులో కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరిచే పోషకాలు ఉన్నాయి. కల్లులో విటమిన్ బీ, సి ఉంటాయి. ఇవి కాటరాక్ట్ వంటి కంటి సంబంధ సమస్యలు రాకుండా చేస్తాయి. దీంతో కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. కల్లులో విటమిన్ బీ, విటమిన్ ఈ తో పాటు ఐరన్ ఉంటాయి. కల్లుతో చర్మ ఆరోగ్యాన్ని, గోర్ల ఆరోగ్యం, జుట్టు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. ఆయితే మితంగా కల్లు తాగడం ఆరోగ్యానికి మంచిది, అతిగా కల్లు సేవించటం ఆరోగ్యానికి హానికరం అని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.

## జహీరాబాద్ ఎంపీ కలిసి దసరా శు భాకాంక్షలు తెలిపి పలు కాంగ్రెస్ నాయకులు

బాన్సువాడ ఆర్ సి తెలంగాణ పత్రిక (అక్టోబర్ 13) ఎంపీ స్వగృహం నారాయణఖేడ్ లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిదసరా శు భాకాంక్షలు తెలియజేశారు ఎంపీ గారు మాట్లాడుతూ త్వరలోనే గ్రామాన్ని సందర్శిస్తానని బోర్లంగ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని తాను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యకర్తలందరికీఅందుబాటులో ఉండి కాపాడుకుంటానని సీనియర్ కాంగ్రెస్ నాయకులు అందరికీ న్యాయం చేస్తానని పాత కాంగ్రెస్ నాయకులందరినీ కాపాడుతా అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపట్లోళ్ల దేవేందర్ రెడ్డి (ఉద్యమ ఫోరం డివిజన్ చీఫ్అడ్వైజర్ బాన్సువాడ)కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎస్సీ సీనియర్ నాయకులు కమ్మరి నర్సింహులు మాజీ వార్డ్ సభ్యులు బంజపల్లి నర్సింలు,పోతరాజు లింగం గుజ్జరిరంజిత్ కుమార్,పోతరాజుసాయిలు,లింగముల గంగారం(కేశ్ పల్లి),మంద కాశీరాం దుర్గమ్మ కాలనీ కాంగ్రెస్ నాయకులు సునుగురు పెద్ద బసవయ్య ,మద్దెలచెరువు గంగారాం,బోర్లం జామ మజీద్ ఎక్స్ సదర్స్ షేక్ మహబూబ్ దాడిగా హైమద్ మహారాజ టోపీని. ఈ మామేజామిన్ కట్టి ప్రత్యేకంగా అలంకరించి సన్మానం చేయడం జరిగింది.

## ఘనంగామహిషాసుర మర్దిని దహనం వేడుకలు

గంగాధర తెలంగాణ పత్రిక అక్టోబర్ 13: గంగాధర మండలంలోని గర్శకుర్తి గ్రామంలో పోచమ్మ ఆలయం వద్ద జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించి గ్రామ ప్రజలు దసరా శుభాకాంక్షలు తెలుపుతూ ఒకరినొకరు అలై బలై అంటూ మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు తదుపరి శ్రీరామ చౌరస్తా వద్ద మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కోలాటాలు దాండియా డీజే పాటలు తో మహిళలు ఆనందంగా పాల్గొన్నారు తదుపరి మహిషాసుర మర్దిని దహనం కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు



## అత్యంత వైభవంగా దసరా ఉత్సవాలు

కొడిమ్యాల ప్రతినిధి అక్టోబర్ 12 ( తెలంగాణ దిన పత్రిక) కొడిమ్యాల మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం శనివారం రోజున దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం అయినది. విద్యుత్ దీపాలు మరియు మామిడి ఆకులు తోరణాలు, బంతి పూలతో ఆలయాన్ని అందంగా అలంకరించారు. ఉదయం భక్తుల వాహనల పూజ సాయంత్రం గోపూజ, షమీ పూజ (జమ్మి చెట్టు పూజ) భక్తుల సమక్షంలో నిర్వహించారు. అనంతరం పుష్పాములతో అందంగా అలంకరించిన స్వామివారి దివ్యదర్శనానికి దాతలు,భక్తులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు దాతల సహాయంతో తీర్థ ప్రసాదములు అందించడమైనది. అనంతరం మహిళలు, పిల్లలు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన దాండియా కార్యక్రమంలో పాల్గొన్నారు. దసరా ఉత్సవాలకు సంబంధించిన కార్యక్రమాలకు ధన, వస్తు, శ్రమ రూపేనా సహకరించిన ప్రతి ఒక్కరికి మరియు దసరా ఉత్సవాల్లో పాల్గొన్న దాతలు, భక్తులు, గ్రామ ప్రజలందరికీ ఆలయ నిర్మాణ కమిటీ,అర్చకులు నాగరాజు రమేష్ తరఫున ( మీకు మీ కుటుంబ సభ్యులకు దసరా శుభాకాంక్షలు. )ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.



## సీపీఎం మహాసభను జయప్రదం చేయండి..

తెలంగాణ పత్రిక కోటగిరి. నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని రుద్రూర్ మండల కేంద్రంలో ఈ నెల 16 న జరగబోయే సీపీఎం పార్టీ ఏరియా మహాసభను జయప్రదం చేయాలని సీపీఎం ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం రుద్రూర్ మండల కేంద్రంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. గత మూడేళ్ల కాలంలో పార్టీ చేసిన పోరాటాలు, ఉద్యమాలను సమీక్షించి, భవిష్యత్ పోరాటాలను రూపొందించుకుంటామని తెలిపారు. ఏరియా మహాసభకు సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, జిల్లా నాయకులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఏరియా పరిధిలోని ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలు, సభ్యులు, సానుభూతిపరులు, కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, మహాసభను



జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు లక్ష్మణ్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డిగారికి దసరా దసరా శుభాకాంక్షలు తెలియజేసిన అమడపురం రాజు గౌడ్

కేశంపేట (తెలంగాణ పత్రిక )13 అక్టోబర్ రంగారెడ్డి జిల్లా బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో మహేశ్వరం నియోజకవర్గం మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి గారిని కలసి, దసరా (విజయదశమి) శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లింగందన వాసి అమడపురం రాజు గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా, దసరా పండుగ ఉత్సవాలను పురస్కరించుకుని, ప్రత్యేక సందేశాలు మరియు అభినందనలు పంచుకున్నారు. విజయదశమి పండుగ అందరికి ఆనందం, ఆరోగ్యం, సంతోషం మరియు శుభాల కలగాలని కోరుకుంటూ, గౌడ్ వారి ద్వారా పలు శుభాకాంక్షలు తెలియచేశారు.



## వాలీబాల్ బిక్షం కు రూ.5000 సహాయం..

( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి అక్టోబర్ 13:వాలీబాల్ క్రీడాకారులకు శిక్షణ ఇస్తూ ప్రోత్సాహం ఇచ్చిన సట్ల (వాలిబాల్)బిక్షం కు మండలంలోని అయ్యగారి పల్లి గ్రామానికి చెందిన లయన్స్ క్లబ్ కేసముద్రం మండల అధ్యక్షులు మామిడి అశోక్ ఆదివారం రూ.5000ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రముఖ శిక్షకులు కందునూరి కొమరయ్య సార్ కుడి భుజంగా ఉంటూ వాలీబాల్ క్రీడే జీవితం గా భావించి ఎంతోమందిని ప్రోత్సహించిన సత్ర బిక్షం అనారోగ్యానికి గురి కావడం బాధాకరమన్నారు. భవిష్యత్తులో మరింత సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. సత్యనారాయణ,శ్రీనివాస్ రెడ్డి, చిన్న మంగ్యా నాయక్,శ్రీనివాస్,వెంకటేశ్వర్లు,బొర్ర శ్రీనివాస్, కూటికంటి మధు లు పాల్గొన్నారు.



# నల్లబెల్లి పోలీస్ క్వార్టర్స్‌లో అగ్నిప్రమాదం

నర్సంపేట అక్టోబర్ 13( తెలంగాణ పత్రిక ప్రతినిధి) వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న పోలీస్ క్వార్టర్స్ లో ఆదివారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. నల్లబెల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ ధరణి రూమ్ నుండి కేకలు వినబడడంతో తోటి సిబ్బంది వెళ్లి చూడగా ఆమె మంటల్లో చిక్కుకొని ఉంది. దాంతో ఆమెను బయటకు తీసుకొచ్చి వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమా లేక మరేదైనా ఉండొచ్చా అనే వివరాలు తెలియాల్సి ఉంది. ఈ సంఘటనపై పోలీసులను వివరణ కోరగా ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగి ఉండవచ్చని, పూర్తి వివరాలు విచారణ అనంతరం తెలియజేస్తామని ఇన్?చార్జ్ ఎస్ఐ రాజేష్ రెడ్డి తెలిపారు.



# ఘనంగా కనకదుర్గమ్మ ఊరేగింపు

మునగాల – ప్రతినిధి, అక్టోబర్13, (తెలంగాణ పత్రిక ) మునగాల మండలం కొక్కిరేణి గ్రామంలో కనకదుర్గమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా కనకదుర్గమ్మ ఊరేగింపు నిర్వహించి ఊర చెరువులో నిమజ్జనం చేశారు. మహిళలు, బాలికలు, యువకులు, గ్రామ ప్రజలు ఆటపాటలతో ఊరేగింపు నిర్వహించి సాదరంగా నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు పండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా దసరా వేడుకలు

తెలంగాణ ప్రతినిధి సర్దార్ రాయికోడ్ మండలం యూసఫ్పూర్ గ్రామం లో దసరా వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ వేడుకల్లో చిన్న పెద్ద తేడా లేకుండా అందరు కలసి ఆనందంగా జరుపుకున్నారు జమ్మి చెట్టుకు పూజలు నిర్వహిచి ఆ తర్వాత జమ్మి ని అందరు కలసి తీసుకోని వచ్చి ఒకరికొకరు అలైబలై చేసుకుని శు భాకాంక్షలు తెలుపుకున్నారు ఈ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు అజామ్ అలీ రమేష్ పటేల్ శ్రీనివాస్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు



# ఉప ఆలయాలతో రూపు రేఖలు మారనున్న చిలికేశ్వర ఆంజనేయ స్వామి ఆలయం, హరిహర క్షేత్రంగా విరాజిల్లుతుందన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13, ( తెలంగాణ పత్రిక ) శ్రీ చిలుకేశ్వర ఆంజనేయ స్వామి దేవస్థానం హరిహర క్షేత్రం చిలుకానగర్ లో శనివారం విజయదశమి దసరా పండుగ శుభ సందర్భంగా బ్రాహ్మణోత్తములో నిర్ణయించిన శుభముహూర్తాన చిలుకేశ్వర స్వామివారి మూలవిరాట్టు శంకుస్థాపన ఉపాలయాల యంత్ర ప్రతిష్ట కార్యక్రమము భక్త మహాశయుల సమక్షంలో చిలుక నగర్ శివాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ముఖ్యఅతిథిగా విచ్చేయడం జరిగినది ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బనాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ , మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి ఉప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల శివారెడ్డి మూలవిరాట్ శంకుస్థాపన పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది అలాగే గ్రామ పెద్దలు, చిల్కానగర్ వాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమానికి



ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ కన్వీనర్ గోనె శ్రీకాంత్ కమిటీ సభ్యులు దేవసాని బాలచందర్, బురుగుల రమేష్ గౌడ్, బోడ విద్యాసాగర్, ఆడెపు అంజయ్య, షామీర్పేట చంద్రయ్య, బలరాం , మాస శేఖర్ , జిల్లాల ప్రవీణ్ ముదిరాజ్ , సంగి స్వామి యాదవ్, గౌరయ్య, గ్రామ పెద్దలు భక్తులు పూజలో పాల్గొనడం జరిగింది,

# ప్రజలకు అందుబాటులో వైద్య సేవలందించాలి

**- గ్రామ వైద్యులు కాముని భూపతి**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13 (తెలంగాణ పత్రిక): వైద్య సేవ ఎంతో అత్యవసరమైనదని, ప్రజలకు అందుబాటులో సేవలు అందించేందుకు కృషి చేయాలని చిన్నకోడూరు మండలం ఆర్ఎంపీ, పిఎంపి సంఘం నాయకులు, సీనియర్ వైద్యుడు కాముని భూపతి అన్నారు. శ్రీ బాలాజీ ప్రథమ చికిత్సాలయంను దసరా పండుగ సందర్భంగా శనివారం సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య సేవలు అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని , జనరల్ నర్సింగ్, మిడ్వైపరీ సేవలు అందిస్తామని పిఎంవైద్యులు ఆర్ నరేందర్ తెలిపారు. స్త్రీలకు సంబంధించి ప్రత్యేకమైన వైద్య సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని పిఎంపి వైద్యురాలు జి.రవళి తెలిపారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల



అధ్యక్షుడు చెరుకు నారాయణ, కాంగ్రెస్ నాయకులు వెంకట్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ సాయిబాబ మృతి పట్ల సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి సంతాపం



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 13, (తెలంగాణ పత్రిక): మానవ హక్కుల కార్యకర్త, ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్, మేధావి, నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసం, సమ సమాజ నిర్మాణం కోసం తన గొంతును వినిపించిన సాయిబాబ మృతి పట్ల సంతాపం తెలియజేస్తున్నట్లు సిఐటియు సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి గజ్వేల్ పట్టణంలో ఆదివారం తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సంపూర్ణ వికలాంగుడైన ప్రొఫెసర్ సాయిబాబను మావోయిస్టుల సానుభూతిపరుడని వారికి సహాయపడుతున్నాడని తప్పుడు అభియోగాలపై జైల్లో నిర్బంధించడం వల్లే ఆయన ఆరోగ్యం క్షీణించి అకాల మరణం చెందాడని అన్నారు. ఆయన మరణం భావి భారత దేశ ప్రజలకు తీరనిలోటన్నారు. సంపూర్ణ వికలాంగుడైన సాయి బాబను నియంతృత్వ కేంద్ర ప్రభుత్వం పదేళ్ల పాటు నిర్బంధించిందని ఆయన ఆరోగ్యం పూర్తిగా క్షీణించినా, కనీస మానవీయతను ప్రభుత్వం చూపించలేదన్నారు. తర్వాత న్యాయస్థానం అతనిని నిర్దోషిగా ప్రకటించి తీర్పు ఇచ్చిందన్నారు. నిరపరాధిగా చివరకు న్యాయస్థానం తీర్పు ద్వారా విడుదలైనప్పటికీ అప్పటికే ఆరోగ్యం దెబ్బతిన్నదని చెప్పారు. అతని చావుకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. సమ సమాజం కోసం ఆయన కన్న కలలను సాకారం చేయడానికి నేటి తరం కృషి చేసి ఆయన ఆశయాలు నెరవేర్చాలని పేర్కొన్నారు.

# ఉప్పల్ శిల్పారామం లో ముగిసిన బతుకమ్మ దసరా ఉత్సవాలు అలరించిన కూచిపూడి నృత్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13, ( తెలంగాణ పత్రిక ) ఉప్పల్ మినీ శిల్పారామం లో బతుకమ్మ దసరా ఉత్సవాలు ఆదివారం తో ముగిసాయి. ఆదివారం రాగ రస తరంగిణీ నాట్య గురువు ఉమా మహేశ్వరి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. అంబపరాకు, రంగపూజ, పుష్పాంజలి, బాలగోపాలా, కల్యాణ రామ, దేవా దేవం భజే, జావళి, ఇదిగో భద్రరి, పరమపురుషుడు, జానకి , అన్నమయ్య కీర్తనలు, శివతాండవం, మంగళం అంశాలను నీలిమ, మహతి , సాయి శృతి, సమీక్ష, రియన్షిక, స్నిగ్ధ, సాహితి, శ్రీలక్ష్మి,శ్రావ్య మల్లికా, యుక్త శ్రీ, లక్ష్మీ ప్రసన్న, లక్ష్మి కారుణ్య మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.



# చిలుక నగర్ డివిజన్లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అలయ్ బలయ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13 ( తెలంగాణ పత్రిక ) చిలుకా నగర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో దసరా ఉత్సవాల సందర్భంగా అలయ్, బలయ్ కార్యక్రమం ఆదివారం ఉదయం చిలుకా నగర్ లోని శ్రీ మార్కండేయ దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. దసరా పండుగనాడు సాధారణంగా అందరూ ఇంట్లో ఉంటారు. తర్వాత రోజు కుల బంధువులను కలిసేందుకు ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కలుసుకున్న సందర్భంగా పరస్పర ఆత్మీయాభిమానాలు చాటుకుంటూ పద్మశాలి కుల బంధువులు కౌగిలించుకుని అలయ్ బలయ్ చేసుకొని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు . పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మొదటిసారి నిర్వహించిన అలయ్ బలయ్ ఈ కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో దాసరి కృష్ణ నేత, గూడ శ్రీశైలం నేత, సకినాల ప్రసాద్ నేత, దేవసాని బాలచందర్ నేత, వడ్డేపల్లి కిషోర్ నేత, బెజగం శ్రీనివాస్ నేత, పుట్టపర్తిని నర్సింగ్ నేత, బోడ విద్యాసాగర్ నేత, స్తుంది పెండం నాగార్జున నేత, సకినాల



చందు నేత, తాళ్ల శ్రీనివాస్ నేత, దాస్ నేత, రమేష్ నేత, కోడె రమేష్ నేత,నాగరాజు నేత, శివకుమార్ నేత, శేఖర్ నేత, భాస్క నేత, పాము ఆంజనేయులు నేత, సభస్ సతీష్ నే తదితరులతోపాటు పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులకు దసరా శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ టిఆర్ఎస్ నాయకులు పిల్లి నాగరాజు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13, ( తెలంగాణ పత్రిక ) ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసి దసరా శు భాకాంక్షలు తెలియజేయడం జరిగినది అలాగే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ని రాష్ట్ర బి ఆర్ ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ని మ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడిలక్ష్మా రెడ్డి ని కలిసి దసరా శు భాకాంక్షలు తెలియజేయడం జరిగినది.



# వైభవంగా అమ్మవారి శోభయాత్ర

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13 (తెలంగాణ పత్రిక):– గత తొమ్మిది రోజులుగా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వివిధ మంటపాలలో పూజలు అందుకున్న అమ్మవారి విగ్రహాలను సమీప నది తీరాన నిమజ్జనానికి తరలిస్తున్న సందర్భంగా మండప నిర్వాహకులు అంగరంగ వైభవంగా అమ్మవారి శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా నిమజ్జనానికి వెళ్లే వాహనాలను అలంకరించి, అమ్మవారి విగ్రహాలను భక్తులు, మహిళలు, ప్రజలు అమ్మవారి భజన, నామ సంకీర్తనలతో, మేళా తాళాలతో, నృత్య కేలీలతో నయనానందకరంగా శోభయాత్రను నిర్వహిస్తూ, సమీప నది తీరాలకు తరలించారు.



# ఖమ్మం రోటరీ నగర్ దగ్గర ఈశ్వర్ జువెల్లర్స్‌ని ప్రారంభించిన కమ్మర్తపు మురళి దంపతులు

ఖమ్మం అక్టోబర్ 13(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా) :ఐ స్థానిక ఖమ్మం నగరంలో రోటరీ నగర్ పెరుమాళ్ళ పెట్రోల్ బంక్ ప్రక్కన ఈశ్వర్ జువెల్లర్స్ వెండి,బంగారు మరియు డైమండ్స్ ఆభరణముల షోరూం ని తెలంగాణ పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఖమ్మం 16వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి దంపతులు మరియు 12వ కార్పొరేటర్ చిరుమామిళ్ల లక్ష్మీ నాగేశ్వరరావు దంపతులు కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా కమర్తపు మురళి మాట్లాడుతూ ఈశ్వర్ జువెల్లర్స్ నందు వెం బంగారు డైమండ్స్ అభరణములు మంచి నాణ్యత కలిగి క్రొత్త కొ మోడల్స్ ఉన్నాయి అంతేకాక వీరు మంచి మంచి స్కీమ్స్ పెట్టారు ఈ సదవకాశాన్ని ఖమ్మం ప్రజలు వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో షోరూం ప్రోప్రైటర్ తురికేపల్లి సుజాత ,తురికేప లత శరబలింగం గుండారపు రమ్య గూడూరు వరుణ్ మహే మరియు బందు మిత్రులు పాల్గొన్నారో.

# వంటేరు ప్రతాప్ రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీ నేతలు



**- మైనార్టీ ప్రజా ప్రతినిధులు, నేతలకు సన్మానం**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 13, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డిని ఆదివారం గజ్వేల్ నియోజకవర్గ మైనార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు మండల కో ఆప్షన్ మెంబర్లు కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపి, శాలువాలతో పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ముఖ్య మైనార్టీ నాయకులు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మైనార్టీల సంపూర్ణ మద్దతు బిఆర్ఎస్ పార్టీకే ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ముఖ్యమైన నాయకులకు వంటేరు ప్రతాప్ రెడ్డి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు ఖాజా విరాసత్ అలి, గజ్వేల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జక్యుద్దీన్, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, గజ్వేల్ తంజీముల్ మస్జిద్ కమిటీ మాజీ సదర్ యూసుఫుద్దీన్, రాష్ట్ర మైనారిటీ హజ్ కమిటీ మెంబర్ జాఫర్ ఖాన్, మైనార్టీ ఆప్షన్ మెంబర్లు ఇక్బాల్, ఫారూఖ్, అజీముద్దీన్, అబ్దుల్, ఉమర్, సీనియర్ నాయకులు అజీజ్, అహ్మద్, సలీం, రియాజ్, కరీం, షేర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# సేవకు మారు పేరు ఆర్యవైశ్యులు- ఎమ్మెల్యే ధన్పాల్



నిజామాబాద్ టౌన్ అక్టోబర్ 13 ( తెలంగాణ పత్రిక ) సేవా కార్యక్రమాల్లో ఆధ్యా త్మిక, కార్యక్రమాల్లో ఆర్య వైశ్యులు ఎల్లప్పుడూ ముం దుంటారని, సేవకు మారు పేరు ఆర్య వైశ్యులని కాశి అన్న పూర్ణ ఆర్యవైశ్య సత్రం ప్రధాన కార్యదర్శి, బచ్చు విలాస్, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ అన్నారు. ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వినాయక నవ రాత్రి ఉత్సవాలు, దుర్గా మాత నవరాత్రి ఉత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహిం చినందుకు అభినందించారు.పొట్టి శ్రీరాములు పేరు మార్పుపై ఆర్యవైశ్యులు ముక్తకంఠంతో పోరాడాలి.. హైదరాబాద్ లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం పేరు మార్చా లనే నిర్ణయంపై ఆర్యవై శు ్యలు ముక్త కంఠంతో పోరా డాలనీ పిలుపునిచ్చారు.తెలుగు యూనివర్సిటీ అం టేనే గుర్తుకు వచ్చే పొట్టి శ్రీరాములు పేరు మార్పు చేయడంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పొట్టి శ్రీరా ములు ఏ ప్రాంతానికో... రాష్ట్రానికో చెందినవారు కాదని గుర్తించాలన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల సాధ న కోసం తన జీవితాన్ని అంకి తం చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అతని వారస త్వం ప్రపంచ వ్యాప్తంగా తెలుగు మాట్లాడే ప్రజల హృదయాలలో లోతుగా పొందు పరచ బడిందని తెలిపారు. ఆయన దేశం గర్వించ దగ్గ నాయకుడన్నా రు. స్వాతం త్ర్య ఉద్యమంలో పాల్గొని గాంధీ జీ ప్రశంసలు అందుకు న్న మహా వ్యక్తి అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటి పొట్టి శ్రీరాములు జ్ఞాపకార్థం తెలుగు విశ్వ విద్యాలయానికి ఆ పేరు పెట్టారని, కానీ ఇప్పుడు మార్చడం సరికాదన్నారు. ప్రతేక ఆంధ్ర రాష్ట్రము కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన మహో న్నత వ్యక్తి అని చెప్పారు. అలాంటి జాతీయ నాయ కుని పేరు మార్చడం అనేది స్వాతంత్ర సమరయో ధుల ను, జాతీయ నాయకులను అవమానించడమేనని అన్నా రు. పొట్టి శ్రీరాములు పేరు మార్పుపై ఆర్యవైశ్యులు పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఆర్య వైశ్యులు ఐక్యంగా ఉండాలని ఐక్యతతోనే ఏదైనా సాధ్యమని కోరారు.ఈ కార్యక్రమం లో టిఆర్పి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్ గుప్తా, ఆర్గజింగ్ సెక్రటరీ దేవతా చంద్రశేఖర్ ( చందు), గజవాడ శ్రీనివాస్, ధన్పాల్ శ్రీనివాస్, పార్షి మారుతి, మహంకాళి విజయ్, సిద్ధంశెట్టి విజయ్, లాబిశెట్టి శ్రీనివాస్ గుప్తా, ప్రవీణ్ కుమార్ గుప్తా, పట్టణ సంఘ సభ్యులు, అనుబంధ సంఘాల సభ్యులు ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో విజయదశమి పర్వదిన వేడుకలు

**- చెడుపై విజయం సాధించడమే విజయదశమి-చైర్మన్ తాళ్ళ వెంకటేశ్వర్లు**



తెలంగాణ పత్రిక, మిర్యాలగూడ అక్టోబర్ 13:విజయ దశమి పర్వదినం వేడుకలను అమనగల్లు గ్రామ వాసులు భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా ఘనంగా జరుపుకున్నారు.దసరా సంబురాల్లో మునిగి తేలారు.పండుగ ఉత్సవాలతో ప్రతి ఇళ్లు బంధు మిత్రులతో కళ కళలాడాయి. విభిన్న వంటకాలతో గ్రామం గుమ్మగుమ్మలాడయి పిండి వంటల ప్రత్యేక విందు చేసుకున్నారు. చిన్నలు, పెద్దలు నూతన వస్త్రాలుధరించి మురిసిపోయారు.పండుగ సందర్భంగా తెల్లవారు జామునే మంగళస్నానాలు ఆచరించి శ్రీ పార్వతి రామలింగేశ్వర ఆలయానికి భక్తులు తరలి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం వేళా సంప్రదాయ బద్ధంగా శ్రీ పార్వతి రామలింగేశ్వర దేవాలయ ప్రాంగణంలో జమ్మి చెట్టు వద్దకు వెళ్లి అక్కడ పూజలు నిర్వహించారు.అనంతరం ఒక్కరి ఒక్కరు దసరా శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆలింగనం చేసుకున్నారు గ్రామంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.. రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని బానసంచాలు పేల్చారు.ఈ సందర్భంగా సూర్యయ్య శాస్త్రి జమ్మి చెట్టు ను ఎందుకు పూజిస్తారు అనే విషయాన్ని వాటి ప్రత్యేకతలను వివరించారు.జమ్మి చెట్టు వద్దకు వచ్చిన భక్తులు తమ కోరికలు నెరవేరుతాయని నమ్మకంతో మొక్కులు మొక్కుకున్నారు.భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ ఐ డి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.అనంతరం దేవాలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దసరా వేడుకలు ఘనంగా జరిపిన సందర్భంగా గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు అందరూ కలిసి చైర్మన్ ను దేవాలయంలో చాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ ఎలగపల్లి వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా మహిళా ఉపాధ్యాయురాలు పత్తిపాటి స్వరాజ్యలక్ష్మి మెరుగు జాని సందీప్ నాయుడు వల్లంపట్ల అబ్రహం కొడదల శంకర్ కోల మల్లయ్య పెరుమాళ్ళ జోజి వాకిటి బిక్షం దేశబోయిన రవి పెరుమాళ్ళ నగేష్ మెరుగు అనిల్,గ్రామ ప్రజలు మహిళలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గజ్వేల్‌లో ఘనంగా దసరా వేడుకలు



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 13, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ నియోజకవర్గంలోని వివిధ మండలాలతో పాటు గజ్వేల్ మున్సిపాలిటీలో దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. గజ్వేల్ పట్టణంలోని 19 వార్డ్ కౌన్సిలర్ గుంటూకు శిరీష-రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దసరా వేడుకలలో గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన దానికి ప్రతీకగా దసరా పండుగను జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయన పాలపిట్టను ఎగురవేసి ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ విజయ దశమి పండుగ ప్రజలందరికీ విజయాలు కలగాలని, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు, సిరిసంపదలతో తులతూగాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు.

# నాట్యకారినికి సన్మానం



ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 13 (తెలంగాణ పత్రిక) : వందేమాతరం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన ప్రముఖ డాన్సర్ కొట్టాల హంసిని రెడ్డిని ఆదివారం ఘనంగా సన్మానించారు. హంసిని గత కొద్ది కాలంగా హిందూ సంప్రదాయ నృత్యాలను ప్రదర్శిస్తూ వీక్షకులను అలరించడంతోపాటు, భక్తి భావనలను పెంపొందిస్తున్నదని యూత్ సభ్యులు ప్రశంసించారు. హంసిని గతంలో జిల్లా స్థాయిలో ఉత్తమ డాన్సర్ గా ఎంపిక అవడంతో పాటు, తిరుపతిలోనూ నృత్య ప్రదర్శన ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వందేమాతరం ఫ్రెండ్స్ యూత్ క్లబ్ సభ్యులు బైరి రవీందర్, బైరి వెంకటి, ఉపాధ్యాయుడు ఏనుగు ఆదిరెడ్డి, గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కొట్టాల తిరుపతిరెడ్డి, చత్రపతి శివాజీ యూత్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ వినాయక్ నగర్ లో చైన్ స్నాచింగ్ కలకలం

**- బైక్ పై వచ్చి మూడు తులాల గోలుసు అపహరణ...**

**- చైన్ స్నాచింగ్ చేసిన ముగ్గురు ముష్కరులు...**



నిజామాబాద్ టౌన్ అక్టోబర్ 13 ( తెలంగాణ పత్రిక )నిజామాబాద్ నగరంలోని వినాయక్ నగర్ లోజరిగింది. ఒక మహిళ రోడ్డుపై నడుచుకుంటువేలుతుండగా వినాయక్ నగర్ లోని గ్రీన్ బకేట్బిర్యాని పాయింట్ ( పెట్రోల్ బక్ ) ముందు బైక్ పైవచ్చిన అగంతకులు 3 తులాల బంగారుగోలుసును లాక్కుని పారిపోయారు. బాధితురాలునాల్గవ టౌన్ పోలిస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.పోలిస్ లు గోలుసు చోరికి గురైన ప్రాంతంలో సీసీటివి ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.గంతకులుముగ్గురు ఉన్నట్టు బాధితురాలు తెలిపినసమాచారం ప్రకారం పాత నేరస్తులు ఎవరైన ఈచోరికి పాల్పడి ఉంటారని అనుమానిస్తున్నారుపోలిసులు.

# గుర్తింపు సంఘం తీరు సరైనది కాదు

**- కార్మిక సమస్యలపై పట్టింపు లేని గుర్తింపు సంఘం**

**- స్ట్రక్చర్ సమావేశాన్ని కోల్పోయిన గుర్తింపు సంఘం**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13 (తెలంగాణ పత్రిక):- సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన ఏఐటియుసి యూనియన్ కు కార్మికుల సమస్యలపై పట్టింపు లేదని, కార్మిక సమస్యల పరిష్కారానికి స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించకుండా, హంగు ఆర్భాటాలకు పోతున్న గుర్తింపు సంఘం తీరు సరైనది కాదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు విమర్శించారు. ఆదివారం జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, సింగరేణి ఎన్నికల్లో ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా గెలిచి, నేటికీ 9 నెలలు గడిచినా, సిఐటియు చేసిన పోరాటం మేరకు గత నెల సింగరేణి యాజమాన్యం రెండు సంవత్సరాలకే గుర్తింపు పత్రం ఇచ్చిందని, ప్రతి నెల రెండవ మంగళవారం ఏరియా స్థాయిలో స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహిస్తామని సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు ఇచ్చినా, గెలిచిన సంఘం స్ట్రక్చరల్ సమావేశాలలో మాట్లాడాల్సిన కార్మిక సమస్యలపై పట్టింపు లేకుండా, యాజమాన్యం నిర్వహిస్తున్న బడా ఖానాను వ్యతిరేకిస్తున్నామంటూనే, కార్యక్రమాల్లో వేదికలపై ఉంటున్న తీరు సరైనది కాదని విమర్శించారు. ఇప్పటికే లాభాల వాటా విషయంలో ఏఐటియుసి గుర్తింపు సంఘంగా విఫలమయ్యిందని, వారికున్న రెండు సంవత్సరాల కాలపరిమితిలో ఒక స్ట్రక్చర్ సమావేశాన్ని కోల్పోయారని, వెంటనే యాజమాన్యంతో కార్మిక సమస్యలపై స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఏరియాలో కాసీపేట గనులకు వెళ్లే రహదారిని బాగు చేయించడం, వీధిలైట్లు ఏర్పాటు చేయాడం, కేకే ఓసిపి క్వార్టర్ లేని కార్మికులకు ఇంటికిరాయి చెల్లింపు, కేకే-1 డిస్పెన్సరీలో పూర్తిస్థాయి వైద్యులతో పాటు రక్త పరీక్షలు నిర్వహించడానికి పాథాలజిస్టును నియమించి ఆసుపత్రిని అప్ గ్రేడ్ చేయాడం, ఏరియాలోని అన్ని గనులపై కార్మికుల వస్తువులు భద్రపరుచుట కొరకు సేఫ్టీ లాకర్ల ఏర్పాటు చేయాడం, క్లర్కుల కొరకు కార్యాలయలలో కొత్త ఫర్నిచర్ ఏర్పాటు చేయాడం, క్వార్టర్లలో ఉంటున్న ఇతరులను ఖాళీ చేయించడం, కార్మిక కాలనీలలోని రోడ్లు బాగు చేయించి, డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో రిపేర్లు చేయించడం వంటి పెండింగ్ సమస్యలు అనేకం కలమన్నారు. అదేవిధంగా సర్ఫేస్ లో పనిచేస్తున్న కార్మికులందరికీ చలికాలానికి ముందే గరం కోట్లు ఇప్పించాలని, కార్మికుల వివరాలన్నీ ఆన్ లైన్ చేసిన మేరకు కార్పొరేట్ ఆసుపత్రులకు రిఫరల్ కొరకు ఐడి ప్రూఫ్ కోసం సంబదిత గని మేనేజర్ సంతకంతో కూడిన ఐడి ప్రూఫ్ ను ఆపివేయాలన్నారు. గత నెలలో అర్హులైన బదిలీ వర్కర్లకు జనరల్ మజ్దూర్ లుగా ఇస్తున్నామని చేసిన ప్రకటన మేరకు వెంటనే జనరల్ మజ్దూర్ లెటర్లు సైతం వెంటనే ఇవ్వాలని, కార్మికులపై పని ఒత్తిడి తగ్గించేలా చూడాలన్నారు. తదితర కార్మిక సమస్యలపై గుర్తింపు సంఘమైన ఏఐటియుసి సింగరేణి యాజమాన్యానికి ముందుగానే నోటీసు ఇచ్చి, ఈ నెలలో స్ట్రక్చర్ సమావేశాలు ఏర్పాటు చేసి, ఏరియా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు



రాయికోడ్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 13న్యూస్ రాయికోడ్ మండల పరిధిలోని కు కుస్నూర్ గ్రామంలో మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సతీష్ కుమార్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి తినిపించి నిండు నూరేళ్లు చల్లగా జీవించాలని పలువురు దీవించారు ఈయొక్క కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు యువ నాయకుడు తదితరులు పాల్గొన్నారు

# 52వ డివిజన్ మున్సిపాలిటీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న బలుసు మురళీకృష్ణ

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా) విజయదశమి పండుగ సందర్భంగా ఖమ్మం నగర యువజన విభాగ ఉపాధ్యక్షుడు బలుస మురళీకృష్ణ గారు 52 డివిజన్ పారిశుద్ధ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ బుర్రి వెంకట్ గారు పాల్గొన్నారు. బలుసు మురళీకృష్ణ గారు మాట్లాడుతూ పరిశుద్ధ కార్మికులను అభినందించారు ఎండనక, వాననక శ్రమిస్తూ ప్రజలందరినీ సురక్షితంగా, నగరాన్ని శుభ్రపరుస్తూ రోజు తెల్లవారకముందే విధుల్లోకి వచ్చి చెత్తాచెదారాలను తొలగిస్తున్న పరిశుద్ధ కార్మికుల సేవలు ఎన్నటికి మరువలేనివి అని అన్నారు వారికి ముందు ముందు అండగా ఉంటానని అన్నారు. వారికి వారి కుటుంబాలకు, మరియు ఖమ్మం ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.ఖమ్మం ప్రజలందరికీ ఆ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు.

# మాజీ సర్పంచ్ సొంత ఖర్చులతో దసరా వేడుకలు



తుంగతుర్తి: అక్టోబర్ 13. తెలంగాణ పత్రిక ప్రతినిధి: తుంగతుర్తి మండలం లోని గానుగుబండ గ్రామంలో విజయ దశమి శమీ పూజ వేడుకల్లో పాల్గొని పోలేపాక సుదర్శన్ మాట్లాడుతూ గ్రామానికి సర్పంచ్ లేక పార్టీ అధికారులు, నాయకులు పట్టించుకోక అసలు గ్రామంలో దసరా వేడుకలు జరుగుతాయా లేదా అనే డైలమాలో ఉన్న గ్రామ ప్రజలందరికీ నేనున్నానని మాజీ గ్రామ సర్పంచ్ తన సొంత ఖర్చులతో దసరా వేడుకలను జరిపించి ఊరు పరువు కాపాడిన మాజీ సర్పంచ్ "నల్లు రామచంద్ర రెడ్డి " గారికి స్థానిక గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు.

# జాతీయ స్థాయి హ్యాండ్ బాల్

**- పోటీలకు కొడిమ్యాల క్రీడాకారుడు**



కొడిమ్యాల ప్రతినిధి అక్టోబర్ 12.తెలంగాణ దిన పత్రిక.కొడిమ్యాల మండల కేంద్రంకు చెందిన ( కీ.శే.)పెంట రాజయ్య కుమారుడు తిరుపతి హుస్నాబాద్ లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు, మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి భీహార్ లో జరిగే జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరుపున ప్రాతినిధ్యం వహించనున్నాడు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కొడిమ్యాల అంబేద్కర్ యువజన సంఘాల మరియు కొడిమ్యాల క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి ఇరువురు సంఘాల వారు కలిసి 2000/- రూపాయలు ప్రయాణ ఖర్చుల కోసం ఆర్థిక సహాయ%శీ% చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో యువజన సంఘాల సభ్యులు దీపక్ చిరంజీవి, ,దిలీప్,నరేష్, మహేష్, పీటర్, ప్రవీణ్, దేవేందర్, దిలీప్ ఉపాధ్యాయులు రాజయ్య, రాజబాబు మరియు కొడిమ్యాల క్రికెట్ క్లబ్ అధ్యక్షులు రాపర్తి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు సామ సురేందర్ రెడ్డి, కార్యదర్శి దేవిడ్ సన్, సభ్యులు మొదలగు వారు పాల్గొన్నారు.

# ఘనంగా దసరా వేడుకలు



గంగాధర, అక్టోబర్ 13 (తెలంగాణ పత్రిక) : హిందువులు జరుపుకునే పండుగలలో దసరా అతి ముఖ్యమైన పండుగ. గంగాధర మండలం గట్టుబుత్కూర్ గ్రామ%శీ%లో గ్రామస్తులు దసరా సంబరాలు సంతోషంగా జరుపుకున్నారు. గ్రామస్తులు అందరూ చల్లగా ఉండాలని గ్రామంలోని దుర్గా మాత వద్ద జమ్మి చెట్టుకు పూజలు చేసి జమ్మి ఆకులతో అలై బలాయి చేసుకొని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సంప్రదాయ పద్ధతిలో గ్రామ చావడి బొడ్రాయి వద్ద దసర ఉత్సవాల కోసం ముందుగా ముస్తాబు చేశారు. బొడ్రాయి చవడి వద్ద సంప్రదాయం ప్రకారం పొట్టేలును, గుమ్మడికాయ నరకడం వంటి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం దుర్గా మాతను ఊరేగింపుగా పురవీధుల్లో తిప్పుతూ మహిషాసుర మార్దినిని దహనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నందివాడ గ్రామం లో పండగపూట విషాదం

**-నూతన బట్టలు ధరించి బావిలో దూకిన తండ్రి కొడుకులు**



కామారెడ్డి జిల్లా తెలంగాణ పత్రిక ప్రతినిధి అక్టోబర్ 12. కామారెడ్డి జిల్లా తాడువాయి మండలం నందివాడ గ్రామంలో పండగ పూట విషాదం చోటుచేసుకుంది. దసరా పండగ వేళ తీవ్ర విషాధం చోటు చేసుకుంది. ఈ సంఘటన శనివారం ఆలస్యంగా వెలుగు చూసింది. మృతుడు శ్రీనివాస్ రెడ్డి ( 47), అతని కుమారులైన విగ్నేష్ (7), అనురిద్ (5), లను బావిలో వేసి తాను ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నందివాడ గ్రామానికి చెందిన చిట్టి అపర్ణకు మహారాష్ట్ర నాందేడ్ జిల్లా, ధర్మాబాద్ మండలం, నయాగం గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డితో 10 సంవత్సరాల క్రితం పెళ్లి కాగా అత్తగారిల్లు అయిన నందివాడకే ఇల్లరికం వచ్చాడు. ఈ 10 సంవత్సరాల కాలంలో వారికి విగ్నేష్ (7), అనురిద్ (5), పిల్లలు కలిగారు. దసరా పండగ సంధర్భంగా తండ్రి చిట్టపు శ్రీనివాస్ రెడ్డితో కలిసి కోత్త బట్టలు వేసుకుని ఇద్దరు పిల్లలు విగ్నేష్, అనిరుద్ లు జంబి కోసం బయటకు వేళ్లారు. రాత్రి వరకు రాకపోవడంతో అనుమానంతో గాలించగా ఇద్దరు పిల్లలు వ్యవసాయ బావిలో విగత జీవులుగా కనిపించారు. చిట్టపు శ్రీనివాస్ రెడ్డి తన పిల్లలను చంపి బావిలో తోసేసి అదే బావిలో తండ్రి శ్రీనివాసరెడ్డి ఆత్మహత్య చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఇద్దరు చిన్నారుల మృతదేహాలు లభ్యం కావడంతో ఆ మృతదేహాలను మొదటగా బయటకు తీశారు. శ్రీనివాస్ రెడ్డి చేతి గడియారం, తన ద్విచక్ర వాహనం బావి వద్ద ఉండడంతో అతని కోసం గజ ఈతగాళ్ళ, పోలీసులు బావిలో గాలింపు చర్యలు చేపట్టారు. కుటుంబ కలహాలతోనే పిల్లలతో సహా ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానికలు తెలిపారు. సంఘటన స్థలానికి ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజల సురేందర్ చేరుకున్నారు. కుటుంబ సభ్యులను, పోలీసులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు తాడ్వాయి పోలీసులు కేసులు నమోదు చేసుకుని మృతదేహాలను కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

# విజయాదశమి వేడుకల్లో పాల్గొన్న మాజీ కేసోరామ్ సిమెంట్ కాంట్రాక్టు యూనియన్ అధ్యక్షులు, డిసీసీ ప్రధాన కార్యదర్శి సుర సమ్మయ్య



పాలకుర్తి, అక్టోబర్ -13(తెలంగాణ పత్రిక ):-కన్నాల గ్రామ పంచాయతీ పరిధి జీడీ నగర్ లో మాజీ కేసోరామ్ సిమెంట్ యూనియన్ అధ్యక్షులు, డిసీసీ ప్రధాన కార్యదర్శి సుర సమ్మయ్య ఆధ్వర్యంలో దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు.జమ్మి చెట్టును ఏర్పాటు చేసి పూజలు నిర్వహించి, బంగారం (జమ్మి ఆకు ) ఇచ్చి ఆలయ్ బాలయ్ తీసుకున్నారు.ఈ సందర్భంగా సుర సమ్మయ్య మాట్లాడుతూ ఈ విజదశమి రోజునుండి ప్రజలకు అన్ని విజయలే జరగాలని కోరారు.ఆనంతరం మహిసనురా దిష్టి బొమ్మ ఏర్పాటు చేసి దహనం చేసారు. ఈ కార్యక్రమంలో సంపంగి కుమార్, సుర సంతోష్, సంపంగి తిరుపతి, కొమిరే సురేష్, కొమిరే లక్ష్మాన్,ఓల్లెపు కనుకయ్య. దారంగుల అంజి, సుర కుమార్, సుర అశోక్, సంపంగి శ్రీను. సంపంగి సాంబరాజు, మల్లేష్,ప్రజలు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# దుర్గామాత శోభాయాత్ర- జననీరాజనం..

**- భక్తీశ్ శ్రద్ధలతో గంగమ్మ వడికి లోక పావని.**



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి అక్టోబర్ 13: మండల కేంద్రం ఇనుగుర్తి లో శరన్నవరాత్రుల పురస్కరించుకొని తొమ్మిది రోజులు భక్తులచే విశేష ప్రత్యేక పూజలు అందుకున్న జగజ్జనని దుర్గామాత శోభాయాత్ర ఆదివారం జననీరాజనం పలికారు.శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయసమీపంలో ఎస్ ఎం హుస్సేన్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన అమ్మవారు వీధి వీధిన విహరించిన విహరించగా భక్తులు మంగళహారతులు పూజా ద్రవ్యాలు సమర్పించుకొని, దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించుకుని జగజ్జనని పాత్రులయ్యారు. నిర్వాహకులతో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో అమ్మవారి శోభాయాత్రలో తరిస్తూ కీర్తనలు భజనలు చేస్తూ లయబద్ధంగా నృత్యాలు చేశారు. అనంతరం గంగమ్మ గుడిలోకి భక్తుల కోలాహలం మధ్య పంపించారు.కార్యక్రమంలో ఎస్ఎం హుస్సేన్, వద్దిరాజు పెద్ద వెంకన్న,చిన్న వెంకన్న, వసంతరావు,గంజి యాకూబ్ రెడ్డి, పొరపాటు రాజేందర్ నరసయ్య భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన శంషాబాద్ నాయకులు



తెలంగాణ దిన పత్రిక, శంషాబాద్ ప్రతినిధి,అక్టోబర్ 13. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ సభ్యులు ప్రకాష్ గౌడ్ ను శంషాబాద్ కాంగ్రెస్ నాయకులు కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్యే ను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కే చంద్ర రెడ్డి ,నిరాటి రాజు,దండు ఇస్తరి, కే నరసింహ, జుర్కి రమేష్ పటేల్,పి సుధాకర్ పి కృష,కే మహేష్,బిక్షపతి, శ్రీనివాస్, మల్లికార్జున్,పి రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే జోగిపేటలో నిర్వహిస్తున్న ఆలయబలై కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలి

**- మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మహబూబ్ పటేల్**



రాయికోడ్,. తెలంగాణ పత్రిక అక్టోబర్ 13మండల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మహబూబ్ పటేల్ మాట్లాడుతూ అలైబలై కార్యక్రమం జోగిపేటలో అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుంది కావున మండల నుంచి వివిధ వివిధ గ్రామాల ప్రజలు సర్ మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో హాజరై ఈ యొక్క కార్యక్రమానికి అలయబలై కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు ఈ సభకు ప్రతి ఒక్కరు హాజరై అలైబాలైలో పాల్గొనాలని మాజీ డైరెక్టర్ మార్కెట్ కమిటీ మెహబూబ్ పటేల్ తెలిపారు

# నిత్య అన్నదాన సత్రంలో దొంగతనం



కోడిమ్యాల ప్రతినిధి అక్టోబర్ 12 తెలంగాణ దిన పత్రిక.జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో నిత్య అన్నదాన సత్రంలో దొంగతనం అన్నదాన సత్రం ఇన్చార్జి రాములు చేశాడని గుర్తించిన ఆలయఅధికారులు భక్తుల నుండి అందిన ఫిర్యాదు మేరకు సిసి కెమెరాలు ద్వారా పరిశీలన సంబంధిత అధికారికి మెమో జారీ చేసిన ఆలయ ఏఈఓ ఆంజనేయులు.

# ప్రజలకు భద్రత భావం కలిగించాలి

**- సిద్దిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13 (తెలంగాణ పత్రిక): ప్రజల రక్షణ , ప్రజలకు సెన్సాఫ్ సెక్యూరిటీ భద్రతాభావం కలిగించడం గురించి ఆరవ రోజు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించినట్లు సిద్దిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ తెలిపారు.అసాంఘిక కార్యక్రమాలకు తావియ్యకూడదని, బెల్ట్ షాపులు నడపకూడదని, గంజాయి ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉండరాదని కెసిఆర్ నగర్ డబుల్ బెడ్రూమ్స్ కాలనీలో ఎవరికి ఏ సమస్య ఉన్నా నేరుగా పోలీస్ స్టేషన్కు రావచ్చని తెలిపారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణం లో జీవించడానికి పోలీసుల సహాయ సహకారాలు ఎప్పుడూ తోడుంటాయని అన్నారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కెసిఆర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా సిద్దిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ మాట్లాడుతూలి కెసిఆర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో ప్రతి ఇంటింటికి వెళ్లి తనిఖీలు నిర్వహించి వివరాలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ఎవరు ఉంటున్నారు.. ఎక్కడ నుండి వచ్చారు.. ఎన్ని రోజుల నుంచి ఉంటున్నారు.. వారు బతకడానికి చేస్తున్న పనులు ఏమిటి.. ఎక్కడ పనిచేస్తున్నారు.. ఎక్కడికి వెళుతున్నారు.. ఉదయం వెళ్లి సాయంత్రం వస్తున్నారా అని తదితర వివరాలు కనుక్కోవడం జరుగుతుందని చెప్పారు. డబుల్ బెడ్ రూమ్ కాలనీలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల రక్షణ గురించి ప్రజలకు భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి మరియు ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని, పట్టణాలలో, కాలనీలో గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు. అందులో భాగంగా ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రతి బ్లాక్ లో వారి యొక్క సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని చెప్పారు. కాలనీలో ఏవైనా సమస్యలు ఉంటే 100 కాల్ చేయాలని సూచించారు. పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందిస్తారని ప్రజలు మహిళలు ఎలాంటి భయాలకు ఆందోళనకు గురికాకుండా నిర్భయంగా ఉండాలని సూచించారు. కాలనీలో ఎవరైనా అనుమానాస్పదంగా కనబడిన ఏవైనా సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల ధన. మాన ప్రాణ రక్షణకు పోలీసులు ఎప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయొద్దని తెలిపారు.

# సొంత లాభం కొంతమనుకొని పొరుగువారికి తోడుపడవోయి అనే గురజాడ సూక్తులు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక అక్టోబర్ 13:రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని ఒకవైపు పేదరికం తో పోరాడుతూ జీవన పోరాటం చేస్తూ బ్రతుకు దే రువుకై తండ్రి చేస్తున్న సంచల పనికి సిరిసిల్ల బ్రతుకుతెరువుకై వలస వచ్చిన చేనేత కార్మికుడు. తండ్రి సంచల నడుపుతూ మార్కండేయులు చదివించి నా కొడుకును బాగు చేయాలనే పట్టుదలతో శ్రమ నీ ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుందని. శ్రమ నమ్ముకుని కష్టేఫలి.... ముందుకు సాగుతున్న చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు వేముల మార్కండేయులు మూడు దశాబ్దాలపైగా సామాజిక సేవారంగంలో స్వచ్ఛంద కార్యక్రమాల్లో చురుకైన పాత్ర నిర్వహిస్తున్నందుకు ఈ మధ్యనే అవార్డులు రివార్డులు వచ్చిన తన ఖాతాలో గౌరవ డాక్టరేట్ 2024 వరించడం. సామాన్య ప్రజల నుండి అనేక ప్రశంసలు అభినందనలు వస్తున్నాయి. పేద ప్రజలకు దగ్గరవుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను వారికి సద్వినియోగం అయ్యేటట్టు నిరంతరం కృషి చేస్తున్న మార్కండేయ అభినందనీయులు. పిల్లల విద్యార్థుల స్కాలర్షిప్ల ప్రచారమైన అతడే... పిల్లలను హాస్టల్లో చేర్పించడం కూడా అతడే.... కార్మికులకు పథకాలు ఉంటే వివరాలు పూర్తి వివరాలు అందజేయడంలో అతడే. నేతన్న ఆత్మహత్య చేసుకుంటే భార్య ఆ పిల్లలు తమ కుటుంబ సభ్యులు రాకముందుకే సమాచారం రాగానే వెంటనే చేరుకొని పోలీస్ శాఖ జిల్లా కలెక్టర్ గారికి నేతన్న వివరాలను ఆర్థిక స్థితిగతులను సామాజిక పరిస్థితులను పూర్తి వివరాలు అందజేయడంలో ముందంజలో ఉన్నారు. వారికి ఏమైనా ప్రభుత్వ పథకాలలో అమలులో ఉన్నారా తెలుసుకోవడం. పేద ప్రజల కోసం అన్నదాత సుఖీభవ ప్రోగ్రాం ఇక్కడ ఏర్పాటుచేసిన ప్రోగ్రామే... బీద కుటుంబాలకు చెందిన కుటుంబ పెట్టాలేక యజమాని చనిపోయినప్పుడు పరామర్శించే బదులు వట్టి మాటలు కట్టిపెట్టి గట్టిమేలు తలపెట్టబోయే గురజాడ చెప్పినట్టు... అన్నదాత సుఖీభవ ప్రోగ్రాం కింద ఒక 50 కిలోల బియ్యం అందచేసి. పూల పత్రం ఆర్థిక రూపేన బీద కుటుంబాలకు అండగా నిలుస్తూ పేద ప్రజలకు ఆశాజీవిగా మారుతున్నారు. అతడే ఒక సైన్యం. సేవాభావం గల యువతను పద్మశాలి జాతీయ సేవాదళంగా ఏర్పాటు చేసి నేతన్న కుటుంబానికి పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ మనోధైర్యం కలిగిస్తున్నారు. అన్నదాత సుఖీభవ ద్వారా చనిపోయిన కుటుంబాలకు 50 కిలోల బియ్యం అందజేయడం. అనే కార్యక్రమం చాలా ప్రాంతాలకు విస్తరించడం జరిగింది ఇది స్ఫూర్తిగా నిలిచాది. స్వచ్ఛంద సేవా సంస్థలు యువజన సంఘాలు ట్రస్టులో మానవతావాదులు పెద్ద ఎత్తున ఒక ఉద్యమ స్థాయిలో ముందుకు వస్తున్నారు. ఇది చాలా సంతోషదగ్గ విషయం ఆరోగ్యకరమైన పరిణామం. దాదాపు ఒక వెయ్యి కుటుంబాలకు మేము ఒక్కొక్క కుటుంబానికి ఒక 50 కిలోల బియ్యం అందజేసి ఆపద సమయంలో అండగా నిలిచినాము. పెళ్లిలో శుభకార్యాలు జరుగుతున్నప్పుడు పెళ్లిలలో తినడానికి ప్లేట్లు కూడా దొరకడం లేదు. కానీ నీతో నా చనిపోయినప్పుడు ఒక నలుగురు కూడా రావడంలేదని మార్కండేయులు కదిలించింది. మానసికంగా బాధ కలిగించింది. మానవ సంబంధాలన్నీ మనీ సంబంధాలు అయ్యి ఆర్థిక సంబంధాలు అవుతున్నాయని మానసికంగా కలత చెంది. మనిషి మనిషిగా మనసు మనసులో చూడాలని. కొండంత అండగా నిలవాలని ఆపదలో అండగా నిలవాలని ప్రతి ఒక్కరు నిలవాలని. లక్షల జనాభా ఉన్న పద్మశాలీలలో ఎందుకు స్పందించడం లేదని. కలత చెంది సోలాపూర్ లో తన బావగారైన రమేష్ దగ్గర వైకుంఠ రథం చూడడం జరిగింది. పేదల పక్షాన నిలిచిన వేముల మార్కండేయులు కు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును కూడా ఎంపిక చేయాలని... కేంద్ర ప్రభుత్వం గుర్తించాలని కరీంనగర్ జిల్లా ఎంపీ బండి సంజయ్ కుమార్ కు స్వచ్ఛంద సంస్థలు సామాజిక సంస్థలు సోషల్ మీడియా యువజన సంఘాలు ట్రస్టు సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. పేద ప్రజలకు పెద్దదిక్కుగా నిలుస్తున్న వేముల మార్కండేయులుకు కేంద్ర ప్రభుత్వాలు తమ సేవలను గుర్తించాలని దాదాపు 30 సంవత్సరాల నుండి చేస్తున్నటువంటి వేముల మార్కండేయులు తమ సేవలను గుర్తించాలని అనేక సంస్థలు కోరుతున్నారు. ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ యూనివర్సిటీ, తమిళనాడు వారు డాక్టరేట్ ఇవ్వడం పట్ల సామాన్య ప్రజలు ప్రజలు సామాజిక సంస్థలు ఎన్ని సంఘాలు స్వచ్ఛంద సంస్థలు వారు తమ అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఇంకా సమాజం కోసం మునుముందు అనేక కార్యక్రమాలు చేయాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. గ్రామాల అభివృద్ధి కోసం యువజన సంఘాలు అంబేద్కర్ సంఘాలు మహిళా సంఘాలు కృషి చేయాలని కోరారు. పద్మశ్రీ అవార్డు కోసం దరఖాస్తు ఈ మధ్యన చేసినారు. పేదల కోసం నిరంతరం కృషి చేస్తున్న సామాజిక చైతన్య యువ కెరటం వేముల మార్కండేయులు కృషి అభినందనీయం.

# ప్రమాద వశాత్తూ బర్రె మృతి



కొడిమ్యాల ప్రతినిధి అక్టోబర్ 12 తెలంగాణ దినపత్రిక.జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని హిమ్మత్ రావు పేట గ్రామంలో ఆరే రాజిరెడ్డి తండ్రి నరసయ్య వారి బర్రె దాదాపు 80 90 వేల రూపాయలు విలువ గల బర్రె కరెంటు బావి దగ్గర గడ్డిమేస్తుండగా కాలుకు కరెంటు వాయిరు చుట్టుకొని మోటార్ నడుస్తుండగా ప్రమాద వశాత్తూ విద్యుత్ షాక్ గురై చనిపోవడం జరిగింది ఈ బర్రె వల్ల తన ఉపాధి జీవితం గడుపుకొనుచున్నాడు దయచేసి ఆరే రాజిరెడ్డి తండ్రి నరసయ్య తన బర్రె చనిపోవడం వలన జీవన ఉపాధి కోల్పోయారని జీవితం గడవడం కష్టం అని తనని ప్రభుత్వం ఆదుకోవాలని. బాధితులు కోరుతున్నారు.

# శివాలయంలో దసరా శమీ పూజ వేడుకలు



హుజూర్ నగర్ రూరల్/ మేళ్ళ చెరువు./ అక్టోబర్ 13( తెలంగాణ పత్రిక ప్రతినిధి):సూర్యాపేట జిల్లా మేళ్ళ చెరువు మండల కేంద్రంలో వేం చేసి ఉన్న శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి వారి దేవస్థానం లో దసరా శమీ పూజ ఆదివారం నిర్వహించారు. ప్రాఃత కాలములో స్వామి వారికి సుప్రభాత సేవలతో మహా న్యాస అభిషేకములు, అమ్మ వారికి కుంకుమార్చనతో విశేష పూజలు నిర్వహించి, దేవాలయ ప్రాంగణంలో శమీ పూజ నిర్వహించారు. అనంతరం రథం మీద వేంప జేసి గ్రామ సేవలో ప్రజలకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డి, దేవాలయ ఉద్యోగులు, రెనివేషన్ కమిటీ ఛైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, కమిటీ సభ్యులు , ఆలయ అర్చకులు కొండపాక విష్ణు వర్ధన్ శర్మ, ధనుంజయ శర్మ, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State.
Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# సొంత లాభం కొంతమనుకొని పొరుగువారికి తోడుపడవోయి అనే గురజాడ సూక్తులు

– అక్షరం సత్యం చేస్తున్న.... యువ కెరటం వేముల మార్కండేయులు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక అక్టోబర్ 13:రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని ఒకవైపు పేదరికం తో పోరాడుతూ జీవన పోరాటం చేస్తూ బ్రతుకు దే రువుకై తండ్రి చేస్తున్న సంచల పనికి సిరిసిల్ల బ్రతుకుతెరువుకై వలస వచ్చిన చేనేత కార్మికుడు. తండ్రి సంచల నడుపుతూ మార్కండేయులు చదివించి నా కొడుకును బాగు చేయాలనే పట్టుదలతో శ్రమ నీ ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుందని. శ్రమ నమ్ముకుని కష్టేఫలి.... ముందుకు సాగుతున్న చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు వేముల మార్కండేయులు మూడు దశాబ్దాలపైగా సామాజిక సేవారంగంలో స్వచ్ఛంద కార్యక్రమాల్లో చురుకైన పాత్ర నిర్వహిస్తున్నందుకు ఈ మధ్యనే అవార్డులు రివార్డులు వచ్చిన తన ఖాతాలో గౌరవ డాక్టరేట్ 2024 వరించడం. సామాన్య ప్రజల నుండి అనేక ప్రశంసలు అభినందనలు వస్తున్నాయి. పేద ప్రజలకు దగ్గరవుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను వారికి సద్వినియోగం అయ్యేటట్టు నిరంతరం కృషి చేస్తున్న మార్కండేయ అభినందనీయులు. పిల్లల విద్యార్థుల స్కాలర్షిప్ల ప్రచారమైన అతడే... పిల్లలను హాస్టల్లో చేర్పించడం కూడా అతడే.... కార్మికులకు పథకాలు ఉంటే వివరాలు పూర్తి వివరాలు అందజేయడంలో అతడే. నేతన్న ఆత్మహత్య చేసుకుంటే భార్య ఆ పిల్లలు తమ కుటుంబ సభ్యులు రాకముందుకే సమాచారం రాగానే వెంటనే చేరుకొని పోలీస్ శాఖ జిల్లా కలెక్టర్ గారికి నేతన్న వివరాలను ఆర్థిక స్థితిగతులను సామాజిక పరిస్థితులను పూర్తి వివరాలు అందజేయడంలో ముందంజలో ఉన్నారు. వారికి ఏమైనా ప్రభుత్వ పథకాలలో అమలులో ఉన్నారా తెలుసుకోవడం. పేద ప్రజల కోసం అన్నదాత సుఖీభవ ప్రోగ్రాం ఇక్కడ ఏర్పాటుచేసిన ప్రోగ్రామే... బీద కుటుంబాలకు చెందిన కుటుంబ పెట్టాలేక యజమాని చనిపోయినప్పుడు పరామర్శించే బదులు వట్టి మాటలు కట్టిపెట్టి గట్టిమేలు తలపెట్టబోయే గురజాడ చెప్పినట్టు... అన్నదాత సుఖీభవ ప్రోగ్రాం కింద ఒక 50 కిలోల బియ్యం అందచేసి. పూల పత్రం ఆర్థిక రూపేన బీద కుటుంబాలకు అండగా నిలుస్తూ పేద ప్రజలకు ఆశాజీవిగా మారుతున్నారు. అతడే ఒక సైన్యం. సేవాభావం గల యువతను పద్మశాలి జాతీయ సేవాదళంగా ఏర్పాటు చేసి నేతన్న కుటుంబానికి పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ మనోధైర్యం కలిగిస్తున్నారు. అన్నదాత సుఖీభవ ద్వారా చనిపోయిన కుటుంబాలకు 50 కిలోల బియ్యం అందజేయడం. అనే కార్యక్రమం చాలా ప్రాంతాలకు విస్తరించడం జరిగింది ఇది స్ఫూర్తిగా నిలిచాది. స్వచ్ఛంద సేవా సంస్థలు యువజన సంఘాలు ట్రస్టులో మానవతావాదులు పెద్ద ఎత్తున ఒక ఉద్యమ స్థాయిలో ముందుకు వస్తున్నారు. ఇది చాలా సంతోషదగ్గ విషయం ఆరోగ్యకరమైన పరిణామం. దాదాపు ఒక వెయ్యి కుటుంబాలకు మేము ఒక్కొక్క కుటుంబానికి ఒక 50 కిలోల బియ్యం అందజేసి ఆపద సమయంలో అండగా నిలిచినాము. పెళ్లిలో శు భకార్యాలు జరుగుతున్నప్పుడు పెళ్లిలలో తినడానికి ప్లేట్లు కూడా దొరకడం లేదు. కానీ నీతో నా చనిపోయినప్పుడు ఒక నలుగురు కూడా రావడంలేదని మార్కండేయులు కదిలించింది. మానసికంగా బాధ కలిగించింది. మానవ సంబంధాలన్నీ మనీ సంబంధాలు అయ్యి ఆర్థిక సంబంధాలు అవుతున్నాయని మానసికంగా కలత చెంది. మనిషి మనిషిగా మనసు మనసులో చూడాలని. కొండంత అండగా నిలవాలని ఆపదలో అండగా నిలవాలని ప్రతి ఒక్కరు నిలవాలని. లక్షల జనాభా ఉన్న పద్మశాలీలలో ఎందుకు స్పందించడం లేదని. కలత చెంది సోలాపూర్ లో తన బావగారైన రమేష్ దగ్గర వైకుంఠ రథం చూడడం జరిగింది. కైలాసరతంలో లాంటివి అక్కడ వాడుతున్నట్టు చూడడం జరిగింది. మనిషి దాన సంస్కారాలలో అంత్యక్రియలు చేసే సమయంలో తీసుకెళ్లడానికి. అక్కడ చూసిన సంఘటన విషయాన్ని సుందరయ్య నగర్ లో జరిగిన ఈనాడు చర్చా వేదికలో బలమైన గొంతు వినిపించడం ద్వారా ఈనాడు చర్చా వేదిక ఈనాడు పత్రికలలో వచ్చిన వార్తకు అప్పటి ఎమ్మెల్యే కేటీఆర్ సిడిఎస్ నిధుల ద్వారా వైకుంఠ రథాలను కైలాసరతాలను సమకూర్చడం సమకూర్పించడం జరిగింది. నేతన్నలకు పేద కుటుంబాలకు ఇలాంటి రతాలు ఎంతో తోడ్పడుతున్నవి. కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలను పవర్లూమ్ పరిశ్రమలోని కార్మికులకు భవన నిర్మాణ కార్మికులకు అసంఘటిత కార్మికులకు చెందవలసిన ఇన్సూరెన్స్ స్కీములు స్కాలర్షిప్లు మెడికల్ స్లేములు అంతే విధంగా కృషి చేస్తున్నారు. ఈ శ్రమ కార్డులను విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఈ శ్రమ కార్డులు ద్వారా లేబర్ కార్డులు కూడా చేయించడం జరుగుతుంది. భవన నిర్మాణ కార్మికులను కూడా చైతన్య పరచడం జరుగుతుంది. లేబర్ అడ్డ ద్వారా సిరిసిల్లలో చాలా చైతన్యపరిచే కరపత్రాల ద్వారా కూడా విశ్వ ప్రచారం చేయడం జరిగింది. దాదాపు 50 వేల కరపత్రాలతో సిరిసిల్ల బస్సులలో కుల సంఘాలు గ్రామాలలో గ్రామ గ్రామాన ప్రజా చైతన్య కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ శ్రమ కార్డుల ద్వారా కార్మికులకు ఎంతో మేలు జరుగుతుంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ కార్డులు కూడా అయ్యే అవకాశం ఉంది. తపాల శాఖ అమలు చేస్తున్న తపాల బీమాపై కూడా దాదాపు 20 వేల కరపత్రల ద్వారా స్కీం యొక్క ఉద్దేశాలు లక్ష్యాలు ఆశయాలు లాభాలు పేదల యొక్క అభివృద్ధి జీవన నైపుణ్యాలను పేదలకు పరిచయం చేస్తూ ప్రభుత్వ ఫలాలు నిరుపేదలకు అందాలని అంకితభావంతో కృషి చేస్తున్నారు. భారతదేశ అభివృద్ధిలో కేంద్ర బిందువు ప్రజలే. ప్రజల అభివృద్ధి ప్రతి అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం పెంచడానికి నిరంతరం కృషి చేస్తున్నారు. ఇంటిముందు ప్రభుత్వం కంటి ముందు పాలనల్లాగా మీసేవ కేంద్రాలు సిఎస్సి సెంటర్లు పనిచేస్తున్నాయి. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న మనం ఇంకా సాంకేతిక ఫలాలు నిరుపేదలకు అందడం లేదని. నిరుపేదలకు పేద వర్గానికి అందాలని మీసేవ సెంటర్లకు సిఎస్సి సెంటర్లకు సామాన్యమైన ప్రజలకు అర్థం చేస్తూ అవగాహన కలిగిస్తూ వారికి మీ సేవ కేంద్రాలలో రిజిస్ట్రేషన్ అయ్యే విధంగా కృషి చేస్తున్నారు. పవర్లూమ్ పరిశ్రమలో చాలామంది వలస జీవులు తమ ఒంటరి జీవితాలను గడుపుతున్నారు. కుటుంబ సమస్యలతో పని కోసం వచ్చిన కార్మికులు వారిని గమనిస్తే పండగలకు కూడా వెళ్లడం లేదు కొందరు. తమ ఇంటికి. ఓటు వేయడానికి కూడా వెళ్లడం లేదు కొందరు కార్మికులు. అక్కడ ఓటు లేదు ఇక్కడ ఓటు లేదు. కొందరికి పెన్షన్లు కూడా లేకపోవడం చాలా బాధ కలిగిస్తుంది ఇంకా ప్రభుత్వ పథకాలు ఇంకా అందరం లేదా ఇంకా అనేక మార్పులు వచ్చినా కూడా ఎందుకు అందడం లేదు అని అనిపిస్తుంది అప్పుడప్పుడు... నిరుపేదమైన కార్మికులు బ్యాంకు ఖాతాలు కూడా లేవు. భీమా లాంటివి చేర్పిస్తామంటే కొందరికి నామిని కూడా ఉండడం లేదు. కార్మికుల జీవన పోరాటంలో ఒంటరి జీవితమే అవుతుంది. కొందరిని అనాధాశ్రమాలలో. వృద్ధాశ్రమాలలో చేర్పించడం జరుగుతుంది. ప్రియమణిత్యవసర సరుకులు అందజేసి కొంత మనోధైర్యం కలిగించే జరుగుతుంది స్వచ్ఛంద సేవా సంస్థలు యువజన సంఘాల ద్వారా ట్రస్టుల ద్వారా కార్మికులకు అండగా నిలవడం జరుగుతుంది. దాదాపు 200 మందికి ఈ మధ్యన అందజేయడం జరిగింది. టీ నేతన్న యాప్ ద్వారా జోలి శాఖ గుర్తింపు కార్డు హెల్త్ కార్డు కూడా అందజేయడం జరిగింది. రైతుల నేతన్నల ఆత్మహత్యల ద్వారా కుటుంబాలు అనాధలవుతుంటే మనసు కరిగి రైతుల నేతన్నల మనోధైర్య కేంద్రం ద్వారా అనేక ఉపాధి అవకాశాలను ప్రచారం చేస్తూ.. బాధలో ఉన్నటువంటి వారి బాధలను వీలు వారికి స్వాంత్వన కలిగించడం సరైన సలహా మార్గాలను చూపెడుతూ ఒక దీప స్థంబముగా వేముల మార్కండేయులు నిలిచినారు. అవార్డులు రివార్డు డాక్టరేట్లు వచ్చిన ఈ మధ్యనే పద్మశ్రీ కూడా నామినేటెడ్ దరఖాస్తు చేసుకోవడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్కీం లభిస్తూ ప్రచారం చేస్తూ పేదలకు దగ్గరవుతున్నారు సామాన్యులకు దగ్గరవుతున్నారు. ఇది చాలా అభినందన అనే విషయం ప్రశంసనీ యం. ఈ మధ్యన 10 రూపాయల క్రైంస్ అనేది ఒక సామాజిక సమస్యగా మారింది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నుండి కూడా ఆదేశాలు వచ్చి ఉన్నాయి. ప్రజలు వ్యాపారస్తులు పది రూపాయలకైను తప్పకుండా చలామణిలో ఉండాలని తిరస్కరించిన వారికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష కూడా అమలు చేసే చట్టం ఉంది. చాలామంది దగ్గర కరెన్సీ అనేది బ్లాక్ కావడం జరిగింది. ఒక్క వ్యాపార దగ్గర దాదాపు 30 వేల కాయిన్స్ ఉన్నాయంటే ఆశ్చర్య కరమైన విషయం. సామాన్యుల ప్రచారం చెల్లది చెల్లదని చెల్లకుండా పోయినది. ప్రస్తుతం మూడు నెలల నుంచి తీసుకోవాలని చైతన్య కార్యక్రమాలు కూడా చేయడం జరుగుతుంది. నోట్లు చినిగిపోతున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 10 రూపాయల కాయిన్ ?20 ఎక్కాయిను చిల్లర ఖర్చుల కొరకు ప్రజలకు అందుబాటులో తేవడం జరిగింది. మార్కెట్లో తీసుకోకపోవడం వలన సామాన్లు చాలా తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు చిల్లర ఖర్చుల కొరకు. ప్రతి ఒక్కరు తప్పకుండా తీసుకోవాలని సత్యంగా సంస్థలు సువర్ణ సంఘాలు సోషల్ మీడియా ద్వారా సామాన్యుల యొక్క అభిప్రాయాలు తీసుకొని పది రూపాయల కాయిన్ పై చైతన్య కార్యక్రమాలు ఈ మధ్యన ఉద్యమ స్థాయిలో చేయడం జరుగుతుంది దీనిపై కొంత మార్పు కూడా వస్తుంది. జోనల్ మేనేజర్కు సంబంధించిన ఎస్బిఐ శాఖ వారు కూడా స్పందించడం జరిగింది ప్రతి ఒక్కరు తీసుకోవాలని వ్యాపారస్తులకు తగు సూచనలు సర్కులర్ కూడా జరగడం జరిగింది. 10 రూపాయల కాయిన్ చెల్లడం లేదు నే పోబియా ప్రజల లో బాగా నాటక పోయింది సామాన్య ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. కనక మేము ప్రజా చైతన్య యుద్ధ యాత్రను ప్రారంభించారు. బ్యాంక్ అధికారుల సహకారం ప్రజల సహకారం తీసుకొని ప్రజా చైతన్య యాత్ర చేయడం జరుగుతుంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో . పట్టణ గ్రామాలలో ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుంది. వికలాంగులకు సర్టిఫికెట్లు ఇప్పించడం. ఉమ్మడి జిల్లాలలో కరీంనగర్లో ప్రజావాణి అనేటిది మొదటిగా మొదలైంది.. సిరిసిల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులతో కూడిన సమస్యగా మారినది దూర ప్రాంతం అవుతుంది కనుక సిరిసిల్ల ఆర్డిఓ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించాలని జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అప్పుడు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ తరపున అప్పటి కలెక్టర్ స్పందించి డివిజన్ స్థాయిలో కూడా ప్రజావాణి నిర్వహించడం వల్ల ప్రజలకు సౌకర్యం అర్థమయ్యే సామాన్ నిలువు తమ బాధలను తమ కష్టాలను విన్నవించుకునే అవకాశం కలిగినది. ప్రజావాణిలో భాగస్వామ్యం అయ్యే అవకాశం ప్రతి సోమవారం సామాన్యులకు కూడా కలిగినది. తమ బాధలను వినిపించే అవకాశం నేతన్నకు దక్కినది. నేతన్న డెలివరీ కి అధికంగా అప్పు అవుతుంది దాదాపు 30 40 వేల ఖర్చు అవుతుందని మానసికంగా బాధపడిన నేత నెల్ల కోసం ప్రభుత్వ దావఖాన లో డెలివరీలు చేయాలని అప్పటి కలెక్టర్కు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా వినతి పత్రము స్మిత సబర్వాల్ కలెక్టర్ మేడంకు ఎంపీడీవో కార్యాలయంలో సిరిసిల్లలో తమ విజ్ఞప్తినను అందజేయడం జరిగింది. స్మిత కలెక్టర్ చాలా సీరియస్ ఇష్యూ అని అప్పటి ఆర్డీవో బిక్షనాయకు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఇచ్చినటువంటి దరఖాస్తులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరిగింది. అప్పటినుండి ప్రభుత్వ తావాఖానలో డెలివరీల సంఖ్య పెరగడం. ప్రభుత్వ దావకానాలు డెలివరీల డాక్టర్లు పట్టించుకోవడం జరిగింది. లక్షలాది రూపాయలు తీసుకుంటున్న డాక్టర్లు తమ ఉద్యోగ రికార్డులలో ఒక్క డెలివరీలు కూడా చేసినట్టు నమోదు కాకపోవడం చాలా విచారదగ్గ విషయం . అని తేలింది. స్మితా సబర్వాల్ గారు ప్రైవేట్ హాస్పిటల్లో నిర్ణీత పట్టిక ఫీజుల పట్టిక అమలు చేయాలని కోరడం కూడా జరిగింది. ప్రభుత్వ దావకానాలు పేదలకు డెలివరీలు అవుతున్నాయి అంటే స్మిత సబర్వాల్ కృషి ఫలితమే అనిపిస్తుంది. కరీంనగర్ జిల్లా నుండి వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయని చెప్పక తప్పదు. సిరిసిల్లలో నేతన్న కుటుంబానికి చెందిన ఒక నేత కార్మికుడు డెలివరీ ఖర్చులకు భయపడి ఆత్మహత్య చేసుకోవడం విచారదగ్గ విషయం. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాల అవుతున్న ఇంకా పేద ప్రజలలో వారి ఆర్థిక భరోసా భద్రత కల్పించడంలో ప్రభుత్వం వైఫల్యాలు చెందుతున్నాయి అనిపిస్తుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ప్రభుత్వ పథకాలు సంక్షేమ ఫలాలు నిరుపేదలకు అందాలని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు వేముల మార్కండేయులు మరో స్వాతంత్ర ఉద్యమం పోరాటం చేస్తున్నారు పేదల పక్షాన నిలిచి అండగా నిలుస్తూ. ఒకవైపు ప్రభుత్వం చేస్తున్న ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్నారు. ధనవంతులు ఉన్నతమైన ఆలోచనలు ఉన్నవారు స్వచ్ఛంద సేవా సంస్థలు ట్రస్టులు యువన సంఘాలు నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరుచున్నారు. పేదల కోసం హలో స్టూడెంట్ చలో హాస్టల్ అనే కార్యక్రమం చాలామంది హాస్టల్ లో పిల్లలు చేరుతూ ఉన్నతల చదువుల వైపు ప్రయాణం చేస్తున్నారు. కుట్టు మిషన్ల ద్వారా దాతల ద్వారా సేకరించి అమ్మాయిలు ఉన్నవారికి కుటుంబం కుట్టుమిషన్లు కూడా అందజేయడం జరిగింది. నైపుణ్య శిక్షణ తరగతులు. పవర్లూమ్ పరిశ్రమలో ఎలక్ట్రానిక్ జకార్డు యువ పరిశ్రమ ప్రగతివేదిక అనే వాట్సాప్ ద్వారా కూడా చైతన్య పరచడం జరుగుతుంది... నైపుణ్య శిక్షణ తరగతులు వాట్సాప్ గ్రూప్ ద్వారా నైపుణ్య శిక్షణ కేంద్రం ద్వారా డిజైన్లు వేసేవారు జాపర్లను అందరినీ ఐక్యం చేసి ఒక గ్రూపు ద్వారా చైతన్యం చేయడం జరుగుతుంది. వై పని కార్మికులను కండలు చుట్టే వాళ్లను వార్పర్లను డిజైన్ లేచే వాళ్లను జాఫర్ లను వారి వారి సంఘాల ద్వారా మీటింగ్లు సమావేశాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలపై అవగాహన కలిగించడం జరిగింది. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ రైతుల నూతనల మనోధైర్య కేంద్రం హెల్ప్ లైన్ ద్వారా తగు సూచనలు సలహాలు ఇస్తూ నేతనులకు మనోధర్యం కలిగించడంలో విజయం సాధించారు. ఒక మనిషిని తిడితే కొడితే పోలీస్ స్టేషన్కు వెళ్లే వారు కోర్టు కు వెళ్లుతారు. ఒక మనిషి తనకు తాను నేతన్న నా బలవన్ మరణం మరణం చెందడం నన్ను చాలా బాధ కలిగించినది. వీరి కోసం ఏమైనా చేయాలి. ఉచిత సామూహిక వివాహాల వైపు అడుగులు వేయడం సిరిసిల్లలో సక్సెస్ అయినాము. శుభలగ్నం అనే సంస్థ ద్వారా చాలామంది పేదవాళ్ల ఇంటి ముందు కూడా ఆడపిల్లలకు పెళ్లి చేసి కూడా ఇవ్వడం జరిగింది. శుభలగ్నం అనే సంస్థ ద్వారా పెళ్లికి సంబంధించిన వ్యక్తులందరినీ కూడగట్టి ఒక సంఘంగా ఏర్పాటు చేసుకొని శుభలగ్నం వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా దాదాపు 34 పెళ్లిళు కూడా చేయడం జరిగింది. దీనికి సామల శ్రీనివాస్ నాయకత్వం వహించారు. వీరు చాలా అభినందనీయులు కృతజ్ఞతలు. పెళ్లికి సంబంధించిన పంతులు బ్యాండ్ కొట్టేవాళ్ళు వంట సామాగ్రిచే వాళ్ళు పుస్తే మట్టలు ఇచ్చే వాళ్ళు ఇంటిని సున్నాలు వేసేవారు భోజనాలు పెట్టేవారు బియ్యం ఇచ్చేవారు అందర్నీ కూడా తాతల ద్వారా సేకరించి శుభలగ్నం అనే వెల్ఫేర్ ద్వారా టెంట్ హౌస్ కు సంబంధించిన వ్యక్తులందరిని కూడా ఈ సంఘంలో తీసుకొని శుభలగ్నం పేరిట చాలామంది నిరుపేదలైన అమ్మాయిలకు పెళ్లిళ్లు చేయడం చాలా సంతృప్తి సంతోషకరమైన విషయం గా నాకు అనిపిస్తుంది. పెండ్లికి బ్యాండ్ కొట్టే వాళ్లను కూడా మా సంఘంలో చేర్పించుకొని చాలా కృషి చేయడం జరిగింది ఎంతో కష్టపడి ఆడపిల్ల అమ్మాయికి ఒక పెద్ద దిక్కుగా మేము నిలవడం జరిగింది. అమ్మాయిలకు అన్నగా తండ్రిగా ఒక పెద్దన్నగా సేవ చేయడం చాలా నా జీవితంలో ఒక మరచిపోలేని సంఘటనగా మీరు మిగిలినది. మానవ జీవితంలో పెళ్లి చేసి చూడు ఇల్లు కట్టి చూడు అనే సంఘటనలు.. పద్మశాలి సామాజిక వర్గంలోని నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇండ్లు కట్టించడం... పెళ్లిళ్లు కూడా చేయడం కూడా నేతనుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేయడం జరిగింది. చాలామంది కిరాయికి ఉన్న వాళ్ళు నీతో అన్నలు తమ కుటుంబ యజమాని చనిపోయినప్పుడు కుటుంబ యజమాని ఆ ఇంటి యజమాని ఇంటి ముందు వేయించు శవాన్ని కూడా వేయించుకోక ఆ శవాన్ని ఇంటికి వస్తే అరిష్టంగా భావించి ఇంటి యజమానుల పోరుకు నూతనలలో ఇల్లు నిర్మించుకోవాలనే పట్టుదల కూడా పెరిగినది. అలా మందిని సిడిఎస్ భవనాలు కార్మికు యొక్క సంఘాలలో... చిలక నారాయణ కట్టించిన ఇంటిలో ఉంచి నేతన్నలకు సహాయకునిగా పనిచేసిన.. ఇవన్నీ సమస్యలు వస్త్ర పరిశ్రమలో కార్మికుల యొక్క జీవితాలను దగ్గర నుండి చూడడం వల్ల కార్మికుల సమస్యలు కొంతవరకు పరిష్కరించాలని పట్టుదల నా లో పెరిగింది. ఎమ్మార్వోలను ఆర్డిఓ లను కూడా కిరాయికి ఉన్న పద్మశాలి కుటుంబాలకు ఇంటి నిర్మాణాలు చేపట్టాలని పట్టాలి ఇవ్వాలని ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డబుల్ బెడ్ రూములు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుంది. ఇవన్నీ పవర్లూమ్ పరిశ్రమలోని సమస్యలను చూస్తే పద్మశాలి అభివృద్ధి విద్యపై ఆధారపడి ఉందని ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించాలని. విద్యావంతులు కావాలని ప్రతి ఒక్కరిని విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. వివిధ సంస్థల ద్వారా విద్యార్థులకు స్కాలర్షిప్లు.. విద్యాభివృద్ధికి డోనర్ల ద్వారా వారి ఆర్థిక అభివృద్ధిని కలిగించడం. కార్మికులకు పని లేదు అంటే పనిలో పెట్టించడం . కౌన్సిలింగ్ ద్వారా వారికి జీవన నైపుణ్యాలను నేర్పించడం. సభలు సమావేశాల ద్వారా కార్మికుల భాగస్వామ్యంతో ప్రభుత్వం చేసే కార్యక్రమాల పట్ల పూర్తి అవగాహన కలిగించడం. ప్రతి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల యొక్క స్కీములను కరపత్రాలను వాట్సాప్ ద్వారా గ్రూపుల ద్వారా విస్తృత ప్రచారం చేయడం వారికి లబ్ది చరిగేటట్టు పద్మశాలిలకు లబ్ధించేటట్టు కూడా నిరంతరం కృషి చేయడం. ప్రభుత్వంలో సామాన్యులను కేంద్ర





బిందువుగా. భారత ప్రభుత్వంలో ప్రజలే కేంద్ర బిందువుగా పని చేయాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు గడపగడపకు అందే విధంగా నిరంతరం కృషి చేయడం జరుగుతుంది. కార్మికులను పొదుపు వైపు ప్రయాణింప చేయడానికి తీవ్రంగా కృషి చేయడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న బతుకమ్మ చీరలు కార్మికులలో ఉత్పత్తి పెంచడానికి కృషి చేయడం జరిగింది. కార్మికులు కాదలు చేయకుండా పని పట్ల మక్కువ పెంచే విధంగా కార్మికులను అంకితభావంతో పనిచేయడానికి బట్ట నాణ్యత రావడానికి కార్మికుల్లో చైతన్య కార్యక్రమాలు ప్రతిజ్ఞ వంటి కార్యక్రమాలు కూడా చేయడం జరిగింది. రాత్రి ఫైలు దీనిపై లో కార్మికులు సక్రమంగా పనిచేయడానికి కార్మికులు పని యొక్క గౌరవాన్ని పెంచడం జరిగింది. ప్రతిజ్ఞ చేయించడం జరిగింది కార్మికులలో చైతన్యం కలగడానికి. రాత్రి ఫైలు నడపడానికి కార్మికులను జాగ్రత్తపరిచినాము. కాటన్ కార్మికులలో క్షయ వ్యాధిని దూరం చేయడానికి బెల్లము పంచడం జరిగింది. కార్మికులకు హెల్త్ క్యాంపులో నేత్రవైద్య శిబిరాలను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వ దావఖానలో దాదాపు 50 మందిని నేత్ర వైద్య శిబిరం ద్వారా నిరుపేదలైన పేదలకు కంటి వైద్య చికిత్స చేయించడం జరిగింది ఆపరేషన్లు చేయించడం జరిగింది. కార్మికులకు సాంచల నడిపేటప్పుడు పోవు కనబడకపోవడం సాంచల్ నడపడం తీవ్ర ఇబ్బందులకు గురైనటువంటి కార్మికులకు నేత్ర వైద్య చికిత్స ఆపరేషన్లు చేయించడం జరిగింది. వృద్ధ కార్మికులకు మనోధైర్యం కలిగిస్తున్నాము. సిరిసిల్లలో ఐదు రూపాయల భోజనం పెట్టాలని కార్మికుల సంక్షేమం కోసం మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా విజ్ఞాపన పత్రం అందజేయడం జరిగింది. కార్మికుల సంక్షేమం నిరంతరం పనిచేయడం జరుగుతుంది. శ్రమజీవుల హక్కుల కోసం నిరంతరం ప్రజా చైతన్య కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రచార యుద్ధనౌక వేముల మార్కండేయులు కృషి ఫలితంగా అనేక సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇతను సేవలు గుర్తించాలని సామాన్యమైన ప్రజలు తమ విజ్ఞప్తులు అందజేస్తున్నారు. పొదుపు సంఘాలలో లేని వారిని మహిళలను ఈ మధ్యన మహిళా సంఘాలలో చేర్పించడం జరిగింది. స్లమ్ ఏరియాలో బాల కార్మికుల నిర్మూలన కోసం చైతన్య కార్యక్రమం. పోస్టల్ శాఖ అమలు చేస్తున్న పథకాలపై అవగాహన సదస్సులు. జీవిత బీమా అమలు చేస్తున్న విద్యార్థుల స్కాలర్షిప్ లపై విస్తృత ప్రచారం. ఉద్యోగ అవకాశాలపై వివిధ కంపెనీలను తమ ప్రచారం వాట్సఅప్ ద్వారా చైతన్య పరుస్తూ అనేక సమాచారం అందజేయడం జరుగుతుంది. విద్యార్థి యువత సమాజానికి ఒక దిశా నిర్దేశం చేసేవారు మీరు సంక్షేమం కోసం ఒక వారధిగా వేముల మార్కండేయులు నిలిచినారు. పేదల పక్షాన నిలిచిన వేముల మార్కండేయులు కు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును కూడా ఎంపిక చేయాలని... కేంద్ర ప్రభుత్వం గుర్తించాలని కరీంనగర్ జిల్లా ఎంపీ బండి సంజయ్ కుమార్ కు స్వచ్ఛంద సంస్థలు సామాజిక సంస్థలు సోషల్ మీడియా యువజన సంఘాలు ట్రస్టు సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. పేద ప్రజలకు పెద్దదిక్కుగా నిలుస్తున్న వేముల మార్కండేయులుకు కేంద్ర ప్రభుత్వాలు తమ సేవలను గుర్తించాలని దాదాపు 30 సంవత్సరాల నుండి చేస్తున్నటువంటి వేముల మార్కండేయులు తమ సేవలను గుర్తించాలని అనేక సంస్థలు కోరుతున్నారు. ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ యూనివర్సిటీ, తమిళనాడు వారు డాక్టరేట్ ఇవ్వడం పట్ల సామాన్య ప్రజలు ప్రజలు సామాజిక సంస్థలు ఎన్ని సంఘాలు స్వచ్ఛంద సంస్థలు వారు తమ అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఇంకా సమాజం కోసం మునుముందు అనేక కార్యక్రమాలు చేయాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నా1రు. గ్రామాల అభివృద్ధి కోసం యువజన సంఘాలు అంబేద్కర్ సంఘాలు మహిళా సంఘాలు కృషి చేయాలని కోరారు. పద్మశ్రీ అవార్డు కోసం దరఖాస్తు ఈ మధ్యన చేసినారు. పేదల కోసం నిరంతరం కృషి చేస్తున్న సామాజిక చైతన్య యువ కెరటం వేముల మార్కండేయులు కృషి అభినందనీయం.

## ఎనిమిది మందిపై కేసు నమోదు చేసిన ఎస్ఐ సుధీర్ రావు

రాయికల్ అక్టోబర్ 13 (తెలంగాణ ప్రతిక) రాయికల్ మండల రామాజీపేట గ్రామంలో తేదీ 12 10 2024 రోజున సాయంత్రం వేములవాడ నరేష్ జమ్మి చెట్టుకు కాపలాగా ఉండి జమ్మి పూజ అయ్యేంతవరకు జిమ్మీ ఆకు తెంపకూడదని అనగా వేల్పుల నవీన్ ,బద్దెనపల్లి సంజీవ్ ,పాలెపు గణేష్ ,జంగం ఉదయ్ ,బెక్కెం సుమంత్, పడిగల సన్నీ, కండ్లపల్లి వివేక్, అచ్చ వర్షిత్ ,అను వ్యక్తులు వేములవాడ నరేష్ ను ఇష్టం వచ్చినట్లు బూతులు తిట్టి కర్రలతో రాళ్లతో ఇష్టం వచ్చినట్లు కొట్టగా తనకు నోటి నుండి ముక్కు నుండి రక్తశ్రావం అయినదని మరియు తలకు ప్రక్కటెముకలకు బలమైన గాయాలు కాగా వేములవాడ నరేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ సుధీర్ రావు తెలిపారు.

## జగిత్యాలలో ఉడిపి హోటల్‌పై కేసు: మహిళా నిరసనతో చర్యలు

జగిత్యాల పట్టణంలో ఒక ప్రముఖ హోటల్‌లో జరిగిన సంఘటన జిల్లా అంతట ప్రస్తుతం సంచలనం సృష్టిస్తోంది. గణేష్ భవన్ ఉడిపి హోటల్‌లో ఓ మహిళ ఇడ్లీ ఆర్డర్ చేసి తినే ప్రయత్నంలో దానిలో జెర్రీ కనిపించడం నిర్లక్ష్యానికి నిదర్శనమని, ఇది ఆరోగ్యానికి ప్రమాదకరమని ఆమె హోటల్ ఎదుట ఆందోళనకు దిగింది. ఈ సంఘటన స్థానిక ప్రజలను కలవరపెట్టడంతో పాటు హోటల్ నిర్వాహకుల నిర్లక్ష్యంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అక్టోబర్ 13న ఉదయం దాదాపు పది గంటలకు ఒక మహిళ తన కుటుంబంతో కలిసి గణేష్ భవన్ ఉడిపి హోటల్‌కు వచ్చి ఇడ్లీ ఆర్డర్ చేసింది. ఆమె తన చిన్నపిల్లలకు ఆహారం అందించే ప్రయత్నంలో ఇడ్లీలో జెర్రీ కనిపించింది. ఈ ఘటనతో షాక్‌కు గురైన ఆమె హోటల్ యాజమాన్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, నిర్లక్ష్యం వలన తమ కుటుంబం ఆరోగ్యానికి ముప్పు వాటిల్లిందని ఆరోపించింది. “చిన్నపిల్లలు ఉన్నారు. వారు తింటే పరిస్థితి ఏమిటి?” అంటూ ఆమె హోటల్ యజమానికి ప్రశ్నలు సంధించింది.వివాదానికి కారణంమహిళా నిరసన చేయడం తో హోటల్ యజమాని సీతారాములు ఆమెకు సమాధానం ఇవ్వాలని ప్రయత్నించాడు. మొదట, జెర్రీ కాదని, అది కేవలం నల్ల దారం వల్ల తలెత్తిన సమస్య అని చెప్పిన యజమాని, తన మాటలకు కట్టుబడి ఉండలేక, ఇడ్లీని తన నోట్లో వేసుకుని చూడటానికి ప్రయత్నించాడు. అయితే, తాను కూడా జెర్రీ అని నిర్ధారించుకున్న తరువాత, హోటల్ యజమాని ఆ ఇడ్లీని ఉమ్మివేశాడు. ఈ చర్యతో అక్కడి ప్రజలు, కస్టమర్లు కూడా భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు నిరసనకారులు మరియు పోలీస్ చర్యఈ సంఘటన నేపథ్యంలో బాధితురాలు హోటల్ ముందు నేరుగా నిరసన చేపట్టింది. స్థానికులు కూడా ఈ విషయంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, హోటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళా రోడ్డుపై బైఠాయించి, హోటల్ యాజమాన్యం నిర్లక్ష్యానికి చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు అక్కడి నుంచి వెళ్లబోమని సవాలు చేసింది.ఈ సందర్భంగా హోటల్ యాజమాన్యం ఇడ్లీలను బల్దియా ట్రాక్టర్ ద్వారా తీసుకెళ్లేందుకు ప్రయత్నించగా, బాధితురాలు మరియు ఇతర ప్రజలు అడ్డుకున్నారు. ఇడ్లీలను రోడ్డు మీదే పారవేసి, ఆరోగ్యంపై ఇలాంటి ప్రమాదాలు రాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హోటల్ నిర్వహణలో క్లీన్ లైనెస్ మరియు క్వాలిటీ నియంత్రణ పూర్తిగా లేకపోవడంతో, ప్రజలు ఆగ్రహానికి గురయ్యారు.చట్టపరమైన చర్యలుఈ సంఘటనపై పట్టణంలోని ప్రజలు, ప్రత్యేకంగా ఆరోగ్యవర్గాలు, హోటల్ యాజమాన్యంపై కఠినమైన చర్యలు



తీసుకోవాలని కోరుతున్నారు. దీనిపై వెంటనే స్థానిక మున్సిపల్ అధికారులు మరియు ఆహార సురక్షితత్వ విభాగం స్పందించి, హోటల్‌ను పరిశీలించి, ఆహార నాణ్యత ప్రమాణాలు పాటించడంలో విఫలమయ్యారని నిర్ధారించారు.మహిళ చేసిన ఫిర్యాదుతో, పోలీసులు హోటల్ యాజమాన్యంపై కేసు నమోదు చేశారు. స్థానిక ఆహార మరియు ఆరోగ్య అధికారుల సహకారంతో, హోటల్‌ను తాత్కాలికంగా మూసివేయాలని నిర్ణయం తీసుకున్నారు.సమాజంలో స్పందనఈ సంఘటన పట్టణంలో విశేష చర్చనీయాంశంగా మారింది. ప్రజలు తమ ఆరోగ్యం పై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు సమాజంలో కలవరం రేకెత్తిస్తున్నాయి. ప్రజలు ఆరోగ్యానికి ఇబ్బందులు కలిగించే హోటళ్ళపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు. మున్ముందు చర్యలుహోటల్స్, రెస్టారెంట్లలో ఆహార నాణ్యతను నిర్ధారించడానికి కఠినమైన నియమాలు ఉండాలని, వాటిని పాటించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు.